G R E A T E R H Y D E R A B A D
సాక్షి 24|7 హైదరాబాద్
బుధవారం 30-8-2017



థర్డ్ జెండర్...
ర్యాంప్ థండర్
- సెంటర్‌స్ప్రెడ్‌లో

చోరీ ‘బండి’... ఇదిగోనండి!

- బాధితులకు మేలు చేసేందుకు ట్రాఫిక్ పోలీసుల యత్నాలు
- స్టోలెన్ వెహికిల్ డేటాబేస్ పీడీఏ మెషిన్లలోకి
- ఎఫ్ఐఆర్ కాకపోయినా నేరుగా ఫిర్యాదుకు అవకాశం
- విక్రయం తర్వాత రిజిస్ట్రేషన్ మారకపోయినా చాన్స్
- ప్రత్యేక డేటాబేస్ నిర్వహిస్తున్న ట్రాఫిక్ ఐటీ సెల్ అధికారులు



సిటీలో వాహన చోరీ బాధితుల ఉదంతాలు కోకొల్లలు. వీరు బైకు లేదా కారును కోల్పోవడమే కాకుండా ఇప్పుడు సరికొత్త సమస్యను ఎదుర్కొంటున్నారు. చోరీ చేసిన దొంగ సదరు వాహనాన్ని యథేచ్ఛగా ఉపయోగిస్తూ ట్రాఫిక్ ఉల్లంఘనలకు పాల్పడుతుండడంతో..సంబంధిత ఈ–చలానాలు వాహన యజమానికి చేరుతున్నాయి. ఈ సమస్యలకు చెక్ చెప్పేందుకు నగర ట్రాఫిక్ పోలీసులు నడుం బిగించారు. దీనికోసం సాంకేతిక పరిజ్ఞానం వినియోగిస్తున్నారు. కేవలం కేసు నమోదైన చోరీ వాహనాలే కాకుండా కేసు నమోదు కాని వాటినీ పట్టుకోవడానికి తమ వంతు కృషి చేస్తున్నారు. బైక్ చోరీపై కేసు నమోదు కాని బాధితులు తమ వాహనానికి సంబంధించిన సమాచారం అందించాలని అధికారులు కోరుతున్నారు. అలాగే వాహనం విక్రయించిన తర్వాత రిజిస్ట్రేషన్ మారకపోయినా సహాయం చేస్తున్నారు. వాహనాల తనిఖీల సమయంలో పీడీఏ మెషిన్‌లో వివరాలు నమోదు చేసేటప్పుడు..అది చోరీ వాహనమైతే ఇట్టే దొరికేలా తగిన ఏర్పాట్లు చేస్తున్నారు.

- సాక్షి, సిటీబ్యూరో - వివరాలు 6లో▸



Freshers josh

క్యాట్‌వాక్‌లు..కలర్‌ఫుల్ డ్రెస్సులు... సెల్ఫీలు.. సోలో డ్యాన్సులతో హ్యామ్స్‌టెక్ ఫ్యాషన్ టెక్నాలజీ కళాశాల విద్యార్థులు సందడి చేశారు. సోమాజిగూడలోని పార్క్ హోటల్ ఇందుకు వేదికైంది.

- సెంటర్‌స్ప్రెడ్‌లో▸

సైబర్ నేరగాళ్ల మాయాజాలం

- అక్షరం మార్చి అడ్డంగా దోపిడీ
- ఈ మెయిల్ ద్వారా ఎర
- ఇద్దరు సిటీ డాక్టర్లకు రూ.10 లక్షల టోకరా

- వివరాలు 9లో▸

రేడియేషన్ పరేషాన్

- నిమ్స్‌లో వారంలో మూడు రోజులు పనిచేయని యంత్రం
- కేన్సర్ రోగులకు నరకయాతన
- నిమ్స్ డైరెక్టర్‌కు మొరపెట్టుకున్న రోగులు



నిమ్స్‌లో రేడియేషన్ యంత్రం సరిగా పనిచేయక కేన్సర్ రోగులు నరకయాతన అనుభవిస్తున్నారు. వారంలో మూడు రోజులు యంత్రం పనిచేయడం లేదని...సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన తాము తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని పలువురు రోగులు మంగళవారం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. నిమ్స్ డైరెక్టర్‌ను కలిసి వినతి పత్రం సమర్పించారు. - పంజగుట్ట

- వివరాలు 6లో▸

సీడీపీ, ఎంపీ ల్యాడ్స్ పనులపై కలెక్టర్ ఆరా

సాక్షి, సిటీబ్యూరో: సీడీపీ, ఎంపీ ల్యాడ్స్ పనులపై కలెక్టర్ యోగితా రాణా ఆరా తీశారు. అభివృద్ధి పనుల నత్తనడక, యూసీల సమర్పణలో నిర్లక్ష్యంపై అసహనం వ్యక్తం చేశారు. మూడేళ్లలో నిధుల కేటాయింపు, పనుల ప్రతిపాదనలు, చేపట్టిన పనులు, చెల్లింపులు, యూసీలపై సమగ్ర నివేదిక సమర్పించాలని జిల్లా ప్రణాళిక అధికారి బలరాంను ఆదేశించారు. కలెక్టర్ మంగళవారం తన చాంబర్‌లో సీడీపీ, ఎంపీ ల్యాడ్స్ నిధులపై సమీక్షించారు. జిల్లాలో 2014–15 నుంచి ఇప్పటి వరకు నియోజకవర్గ అభివృద్ధి, ఎంపీ ల్యాడ్స్ పథకాల కింద ఎన్ని పనులకు ప్రతిపాదనలు వచ్చాయి? ఏ ఏ పనులకు ప్రాధ్యానతనిచ్చారు? వాటిలో ఎన్ని చేపట్టి పూర్తి చేశా రు? పూర్తయిన పనులకు సం బంధించి బిల్లుల చెల్లింపులు? యూసీలపై అడిగి తెలుసుకున్నారు. పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, యూటిలైజేషన్ సర్టిఫికెట్ల చర్యలకు ఉపక్రమించాలని సూచించారు.

నిమజ్జన వేళ.. నిర్మాణమేలా?

- నత్తనడకన కొలనుల నిర్మాణం
- సాగుతున్న పనులు
- మొత్తం 25.. పూర్తయినవి 10

గణేష్ నిమజ్జన ఏర్పాట్లు నత్తనడకన సాగుతున్నాయి. వినాయక నిమజ్జనం మొదలైనా కొలనుల నిర్మాణం కొనసాగుతోంది. చాలా చోట్ల నిమజ్జన కొలనులు(బేబీ పాండ్స్) పనులు ఇంకా పూర్తి కాలేదు. హుస్సేన్‌సాగర్‌లో కాలుష్య కారకాలు ప్రమాదకర స్థాయికి చేరుకున్న నేపథ్యంలో ఆయా సర్కిళ్లలో మొత్తం 25 కొలనులు నిర్మించాలని గతేడాది నిర్ణయించగా.. ఇప్పటి వరకు 10 మాత్రమే పూర్తయ్యాయి. – సాక్షి, సిటీబ్యూరో


నిర్మాణంలో ఉన్న దుర్గం చెరువులోని కొలను


గుర్నాథం చెరువులో ఇంకా కొలను పనులు చేపట్టని దృశ్యం

25 కొలనులకు 10 పూర్తికాగా, మిగతా 15 కొలనులను ఈ నిమజ్జనానికి అందుబాటులోకి తీసుకొస్తామని మేయర్ బొంతు రామ్మోహన్ ఇటీవల వెల్లడించారు. కానీ ఇప్పటి వరకు ఒక్కటి కూడా పూర్తి చేయకపోవడం గమనార్హం. బెంగళూర్ తరహాలో చెరువులోని కొంతభాగాన్ని కొలనుగా అభివృద్ధి చేసి, వినాయక విగ్రహాల నిమజ్జనానికి అనుగుణంగా ఏర్పాట్లు చేయాలని ప్రతిపాదించారు. ఎప్పటికప్పుడు వీటిలో నీరు నింపి, నిమజ్జనానికి ఇబ్బందులు లేకుండా చూడాలని నిర్ణయించారు.

అలాగే బతుకమ్మలను కూడా వీటిలో వదిలేందుకు వీలుగా మెట్లు ఏర్పాటు చేస్తున్నారు. అయితే వీటి నిర్మాణం జీహెచ్ఎంసీ ఎంతో ఆర్భాటంగా ప్రారంభించినప్పటికీ, ఆచరణలో మాత్రం పెద్దగా పురోగతి కనిపించడం లేదు. మరోవైపు 8 చెరువుల్లో ఈ తరహా కొలనులు ఏర్పాటు చేసే పని తుది దశకు వచ్చిందని, అన్ని సదుపాయాలు పూర్తి కావచ్చాయని జీహెచ్ఎంసీ సూపరింటెండెంట్ ఇంజినీర్ శేఖర్ రెడ్డి తెలిపారు. ఈ కొలనుల పరిసరాలను గట్టిపరిచేందుకు కావాల్సిన మట్టికి తీవ్రమైన కొరత ఉన్న దృష్ట్యా జాప్యం నెలకొందన్నారు.

జీహెచ్ఎంసీ నూతనంగా నిర్మిస్తున్న కొలనుల వివరాలు..

కొలను	ప్రాంతం
పెద్దచెరువు	నెక్నాంపూర్
లింగం చెరువు	సూరారం
ముండ్లకత్వ	మూసాపేట్
పత్తికుంట	రాజేంద్రనగర్
బోయిన్‌చెరువు	హస్మత్‌పేట్
నాగోల్ చెరువు	నాగోల్
కొత్తచెరువు	అల్వాల్
నల్లచెరువు	ఉప్పల్
పటాన్‌చెరువు	పటాన్‌చెరు
రాయిసముద్రం	రామచంద్రాపురం
కాయిదమ్మకుంట	హాఫీజ్‌పేట్
గుర్నాథం చెరువు	మియాపూర్
గోపీచెరువు	లింగంపల్లి
దుర్గం చెరువు	రాయదుర్గం
హుస్సేన్‌సాగర్ లేక్	అంబేద్కర్‌నగర్

వీటిలో పత్తికుంట, పెద్ద చెరువు, నాగోల్ చెరువు, పటాన్‌చెరువు, కాయిదమ్మకుంట, గోపీ చెరువు, దుర్గం చెరువులలో నిమజ్జన కొలనులు త్వరలో అందుబాటులోకి రానున్నట్లు అధికారులు తెలిపారు.

డిస్ట్రిబ్యూటర్లతో సరఫరా సరికాదు

విజయ మిల్క్ వెండర్స్

పంజగుట్ట: డిస్ట్రిబ్యూటర్లతోనే పాలు సరఫరా చేయాలని తీసుకున్న నిర్ణయాన్ని విజయ డెయిరీ వెంటనే ఉపసంహరించుకోవాలని ట్విన్ సిటీస్ మిల్క్ వెండర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు వి.హనుమంత్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు పశుసంవర్ధక శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్, విజయ డెయిరీ ఎండీకి మంగళవారం వినతిపత్రాలు అందజేశారు. ఆయన మాట్లాడుతూ.. జంట నగరాల్లో విజయ మిల్క్ వెండర్స్ సుమారు 4వేల మంది ఉన్నారని, 60 ఏళ్లుగా వారే ప్రజలకు పాలు సరఫరా చేస్తున్నారన్నారు. ప్రైవేట్ సంస్థలతో పోలిస్తే తక్కువ కమీషన్‌కే సేవలందిస్తున్నామన్నారు. అయితే విజయ డెయిరీ ఇప్పుడు వెండర్స్ లేకుండానే డిస్ట్రిబ్యూటర్ల ద్వారా పాలు సరఫరా చేయాలని నిర్ణయం తీసుకుందన్నారు. దీంతో వెండర్స్ ఉపాధి కోల్పోతారని, అంతేకాకుండా సకాలంలో పాలు అందని పక్షంలో సంస్థ ఉనికి కోల్పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. డిస్ట్రిబ్యూటర్లకు రూ.3.90 కమీషన్ ఇస్తూ.. ట్రాన్స్‌పోర్టు చార్జీలు కూడా డెయిరీనే భరిస్తోంద న్నారు. కానీ తమకు కేవలం రూ.3 చెల్లిస్తే.. మిగతా 90 పైసలు సంస్థకే మిగులుతాయన్నారు. ప్రభుత్వం ఆలోచించి నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు శ్రీనివాసరావు, సుధాకర్, సామ్యూల్ తదితరులు పాల్గొన్నారు.


మంత్రికి వినతిపత్రం అందజేస్తున్న ప్రతినిధులు

అందరికీ విదేశీ విద్యావకాశాలు

అమీర్‌పేట: భారత్ లో అన్ని వర్గాల వారికి విదేశీ వైద్య విద్యావకాశాలు అందుబాటులో ఉన్నాయని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని కజకిస్తాన్ ప్రభుత్వ సెమీ స్టేట్ యూనివర్సిటీ ప్రతినిధి లారిస్సా కోవలెవా సూచించారు. అమీర్‌పేట్ గ్రీన్‌పార్క్ మ్యారీగోల్డ్ హోటల్‌లో కజకిస్తాన్‌లోని వైద్య విద్యావకాశాలపై మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. కేవలం ఇంటర్‌తో అర్హత పరీక్ష ఉత్తీర్ణులై సెమీ స్టేట్ యూనివర్సిటీలో ప్రవేశం పొందే వీలుందన్నారు. యూనివర్సిటీ ప్రతినిధి షుమ్స్కీ నికోలేతో కలిసి వైద్య విద్యావకాశాల సమాచారంతో రూపొందించిన బ్రోచర్‌ను ఆవిష్కరించారు. సదస్సు సందర్భంగా సుమారు 40 మంది విద్యార్థులకు పరీక్షలు నిర్వహించి యూనివర్సిటీలో ప్రవేశాలు కల్పించారు. యూనివర్సిటీ భారతీయ ప్రతినిధి సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు.



బ్రోచర్ ఆవిష్కరిస్తున్న ప్రతినిధులు

హైసియా ఎస్ఎంఈ సమ్మిట్ ప్రారంభం


సదస్సులో జయేష్‌రంజన్

మాదాపూర్: ప్రభుత్వం ఎస్ఎంఈ (స్మాల్ అండ్ మీడియాం ఎంటర్‌ప్రైజెస్)లకు ప్రత్యేక సదుపాయాలు కల్పిస్తోందని ఐటీ కార్యదర్శి జయేష్‌రంజన్ అన్నారు. మాదాపూర్‌లోని హెచ్ఐసీసీలో హైసియా ఎస్ఎంఈ సమ్మిట్–2017ను ఆయన మంగళవారం ప్రారంభించారు. జయేష్‌రంజన్ మాట్లాడుతూ.. ఎస్ఎంఈల అభివృద్ధి, ఆర్థిక వనరులు సమకూర్చుకోవడం, ప్రభుత్వ రుణాలు తదితర విషయాలపై అవగాహన కల్పించారు. హైసియా అధ్యక్షులు రంగపోతుల, ఏపీ ఏసీ అధ్యక్షులు రవి ఎస్ రావు, మునీఫ్ మహ్మద్, సత్యరామనాథన్ పాల్గొన్నారు.

అటవీ శాఖ ఉద్యోగాల కోసం

మైనార్టీలకు ఉచిత కోచింగ్

సాక్షి సిటీబ్యూరో: అటవీ శాఖలో ఫారెస్ట్ బీట్ ఆఫీసర్, సెక్షన్ ఆఫీసర్, రెంజ్ ఆఫీసర్ ఉద్యోగాలకు నోటిఫికేషన్ విడుదలైన నేపథ్యంలో అర్హులైన మైనార్టీలకు ఉచితంగా కోచింగ్ ఇవ్వాలని నిర్ణయించామని తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ స్టడీ సర్కిల్ డైరెక్టర్ ఎస్ఏ షకూర్ తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... అటవీ శాఖ పై మూడు కేటగిరీల్లో దాదాపు 2 వేల ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసిందన్నారు. తెలంగాణ మైనార్టీ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో హైదరాబాద్, నల్లగొండ, కరీంనగర్, వరంగల్, సంగారెడ్డి, నిజామాబాద్, ఖమ్మం, ఆదిలాబాద్, మహబూబ్‌నగర్ జిల్లాల్లో ఉచితంగా కోచింగ్ ప్రారంభిస్తున్నామన్నారు. మైనార్టీ వర్గానికి చెందిన ముస్లింలు, క్రైస్తవులు, సిక్కులు, బుద్ధులు, జైన్లు, పారసీలు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఏదైనా డిగ్రీ , ఇంటర్ మీడియట్ ఉత్తీర్ణులై 30 ఏళ్లలోపు వయసు గల వారు వెబ్‌సైట్ www.msc.telangana.gov.in ద్వారా ఆన్‌లైన్‌లో సెప్టెంబర్ 12 లోపు దరఖాస్తు చే సుకోవాలన్నారు. సెప్టెంబర్ 15 నుంచితరగతులు ప్రారంభమౌతాయన్నారు. మరిన్ని వివరాలకు ఫోన్ నెం. 040–23236113లో సంప్రదించవచ్చు.

తక్కువ సైడ్ ఎఫెక్ట్స్‌తో హెచ్‌ఐవీ మందు

సాక్షి, సిటీబ్యూరో: హెచ్‌ఐవీ బాధిత రోగులకు చికిత్సలో భాగంగా ఇచ్చే మందుల వల్ల వచ్చే సైడ్ ఎఫెక్ట్స్ కనీస స్థాయికి తగ్గించే యాంటీ రిట్రోవైరల్ డ్రగ్ అందుబాటులోకి వచ్చిందని నగరానికి చెందిన 'అశ్విని డయాబెటిక్, హెచ్‌ఐవీ క్లినిక్స్' ఓ ప్రకటనలో తెలిపింది. హెచ్‌ఐవీ మందుల కారణంగా పీడకలలు, రాత్రి వేళల్లో కళ్లు తిరగడం తదితర దుష్ప్రభావాలు సాధారణమని, అయితే పలువురు రోగులు చికిత్సకు విముఖత చూపించేందుకు ఇది కారణమవుతోందని క్లినిక్స్‌కు చెందిన ఫిజీషియన్ డాక్టర్ మేకా సత్యనారాయణ అభిప్రాయపడ్డారు. ఈ నేపథ్యంలో తాజాగా తక్కువ సైడ్ ఎఫెక్ట్స్‌తో అందుబాటులోకి వచ్చిన యాంటీవైరల్ డ్రగ్‌పై వైద్యులతో పాటు స్వచ్ఛంద సంస్థలు విస్తృత అవగాహన కలిగిస్తే చికిత్సపై రోగుల సుముఖత వ్యక్తం చేసే అవకాశం ఉంటుందన్నారు.

బేగంబజార్‌లో అధునాతన చేపల మార్కెట్

- సెప్టెంబర్ 2వ వారంలో భవన నిర్మాణ పనులు
- మంత్రి తలసాని వెల్లడి



చేపల మార్కెట్ ఏర్పాటుపై అధికారులకు సూచనలు ఇస్తున్న మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్

అబిడ్స్: బేగంబజార్‌లో రూ.5.25 కోట్లతో అధునాతన చేపల మార్కెట్‌ను నిర్మించనున్నట్లు రాష్ట్ర మత్స్య, పశుసంవర్ధక శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ వెల్లడించారు. మార్కెట్ నమూనాలు, ఇతర నిర్మాణ వివరాలపై జీహెచ్‌ఎంసీ ప్రాజెక్ట్ విభాగం అధికారులు మంగళవారం సచివాలయంలో మంత్రి తలసానితో చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... 3539 చ.మీటర్ల వైశాల్యంలో అత్యాధునిక వసతులతో నాలుగు అంతస్తుల భవనం నిర్మిస్తామన్నారు. సెల్లార్‌లో పార్కింగ్, గ్రౌండ్‌ఫ్లోర్‌లో హోల్‌సేల్ మార్కెట్, కోల్డ్ స్టోరేజ్, మొదటి అంతస్తులో రిటైల్ మార్కెట్, కటింగ్ విభాగం, రెండో అంతస్తులో డ్రైఫిష్, క్యాంటీన్ సముదాయాలను నిర్మిస్తామన్నారు. శిథిలావస్థలో ఉన్న బేగంబజార్ చేపల మార్కెట్ భవనాన్ని తొలగించి నూతన భవనాన్ని నిర్మించాలని పలువురు ప్రజాప్రతినిధుల నుంచి వచ్చిన విజ్ఞప్తుల మేరకు గతంలోనే తాను ఈ మార్కెట్‌ను సందర్శించానని మంత్రి పేర్కొన్నారు. స్థానిక వ్యాపారులు సూచనల మేరకు జీహెచ్‌ఎంసీ అధికారులు మార్కెట్ నమూనాలను రూపొందించారన్నారు. సెప్టెంబర్ 2వ వారంలో నూతన చేపల మార్కెట్ నిర్మాణం పనులు ప్రారంభిస్తామని మంత్రి చెప్పారు. సమావేశంలో ప్రాజెక్ట్ ఎస్ఈ దత్తు పండరీనాథ్, ఈఈ నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలి

- ఖాదీ, గ్రామీణ పరిశ్రమల కమిషన్ చైర్మన్ వినయ్‌కుమార్ సక్సేనా



వస్తువులను పరిశీలిస్తున్న వినయ్ కుమార్ సక్సేనా

వెంగళరావునగర్: నానాటికీ పెరిగిపోతున్న సాంకేతిక విప్లవాన్ని దృష్టిలో పెట్టుకొని నిరుద్యోగులు సాధారణ డిగ్రీలతో పాటుగా కంప్యూటర్ రంగంపై అవగాహన పెంచుకుని ముందుకు సాగాలని ఖాదీ గ్రామీణ పరిశ్రమల కమిషన్ చైర్మన్ వినయ్‌కుమార్ సక్సేనా అన్నారు. యూసుఫ్‌గూడలోని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఫర్ మైక్రో స్మాల్ అండ్ మీడియం ఎంటర్ ప్రైజెస్ (నిమ్స్‌మే)లో ఖాదీ పరిశ్రమ ఆధ్వర్యంలో నిరుద్యోగులకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా మంగళవారం జరిగిన కార్యక్రమానికి విజయ్‌కుమార్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. నిరుద్యోగులు అధునాతన సాంకేతికను అందిపుచ్చుకోవాలని సూచించారు. సమాజంలో మారుతున్న మార్పులకు అనుగుణంగా మనలోని నైపుణ్యాలకు శిక్షణ ద్వారా మెరుగులు దిద్దుకుంటూ రాణించాలని చెప్పారు. తొలుత నిమ్స్‌మే ప్రాంగణంలో ఏర్పాటు చేసిన చేనేత, పట్టు, ఉన్ని వస్త్రాల, వస్తు ప్రదర్శనను ఆయన తిలకించారు. కార్యక్రమంలో ఖాదీ పరిశ్రమ సౌత్ జోన్ సభ్యులు చంద్రమౌళి, ఉషా సురేష్, నిమ్స్‌మే డైరెక్టర్ జనరల్ ఎం.చంద్రశేఖర్‌రెడ్డి, కేఎస్ రావు, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



VEHICLE FOR SALE

■ 4 TATA ACE, 2 Dost and 3 407 Available for Sale. For Details Contact. Gujjari Gardens, Quthbullapur. 9334116963. [H-693628]



■ CA-IPCC-2nd గ్రూప్ (ఇదే ఎటెమ్ట్‌లో తప్పక పాసయ్యే విధంగా) ట్యూషన్ ప్రోగ్రామ్! కాన్ఫిడెన్స్‌తో సంప్ర॥ AK's ఆనంద బాగ్ మల్కాజ్‌గిరి, Hyd-47 ఫోన్: 9703558265 [HA-48542]

SPOKEN ENGLISH

■ 30 Days Free Spoken English Course by Faculty Factory Balaram Consultancy Services facultypoint@gmail.com. 9885526890. [HA-2333]

TUITIONS

■ Maths 99 Academy Home Tuitions 1-X/ Inter/ IIT/ Eamcet/ B.Tech/ Degree/ Diploma/ GRE/ GMAT/ Arithmetic: 8297797077 [H-693623]



■ అభివృద్ధి చెందుతున్న చోట పెట్టుబడి పెట్టండి అధిక రాబడి పొందండి. HYD- వరంగల్ హైవేలో ఆలేరు వద్ద ప్రగతి రిసార్ట్స్ వారి DTCP వెంచరులో ప్లాట్లు కలవు. Ph: 93917 72345 [G-617319]

BUILDING CONSTRUCTION

■ **HMDA/ GHMC/ DTCP... Building Plans** & Designs, Layout Permissions, online Submissions/ Approvals, LRS Shortfalls. 9030745554. [H-693240]

FLAT FOR SALE

■ SFT 2,800/లకే ఇంటర్నేషనల్ Airport (VJA) IT Park వద్ద కీసరపల్లిలో RO వాటర్, సోలార్ వాటర్, వాటర్ సాఫ్టనర్స్, జిమ్, పార్కింగ్ టైల్స్‌తో 2 & 3 BHK అపార్ట్‌మెంట్లు గృహప్రవేశానికి సిద్ధంగా కలవు. ✆ 94401 20033, 73372 43565 [B-1106]

HOUSE FOR SALE

■ **Indp. Duplex** హౌస్ **HMDA Lay**out 25L to 50L. 5 KM from ఆదిబట్ల, IT కంపెనీస్, Nr. ORR, లోన్స్ B.భీమ్ రెడ్డి. 9700974808, 8885060742 [HA-8270]

■ గండిమైసమ్మ దగ్గర గాగిల్లాపూర్‌లో గేటెడ్ కమ్యూనిటీ నందు ఇండ్లను ఆనుకొని అన్ని డెవలప్‌మెంట్స్‌తో 150 చ॥గ॥ల ప్లాట్స్ & 2 BHK INDP. 70% బ్యాంక్ లోన్స్. ఫోన్: 9494100200. [HA-1804]

LAND FOR SALE

■ **Road Facing Fencing 2 Acr, 5 Acr** land for sale in Yacharam Nandhivanaparthi, Nizampet, Pragathi Nagar Flat for Sale. 8686353486 [H-618941]

PLOT FOR SALE

■ **విజయవాడ NH-5 దగ్గర K.L. Unive**rsity ఎదురుగా CRDA approved Plots చ॥గ॥కు 8000/- మాత్రమే Limited Plots available. Ph: 9703552277 [H-693795]

■ నమ్మండి అందరిలా మేం కాదు 100 బెడ్స్ హాస్పిటల్ రిస్సార్ట్ 5 టెంపుల్స్ 40 to 120 రోడ్స్ కరెంట్ వాటర్‌తో రెడిగా ఉన్న మా టౌన్‌షిప్‌లో గ॥ 2600 మా॥. 9121793882/ 9951397563 [H-693982]

■ ఇల్లు కట్టుకోవడానికి 150 గ॥ 1.49 వేలకే. షాద్‌నగర్, సంగారెడ్డి, వికారాబాద్ 7వేలకే బుకింగ్ & మిగితా 7000x20 నెలల వాయిదాలు. 9553877779 [HA-5833]

■ నూతన రాజధాని అమరావతిలో తక్షణం ఇండ్లు నిర్మించుకొనుటకు తక్కువ ధరలో తాడికొండ గ్రామంలో CRDA Approved Plots కలవు. LP No. 09/GNT/2016. ఫోన్: 9652525050 [H-693841]

■ ఇల్లు కట్టు కోవడానికి 100 గం॥ 95 వేలకే బుకింగ్ 9 వేలకే & 9000x10 నె॥ Nr. ఎయిర్ పోర్ట్ @ షాద్‌నగర్, నీయర్ సువర్ణ భూమి. ఫోన్: 9553877779 [HA-5832]

■ షాద్‌నగర్ టౌన్‌లో 100 గ॥ 1,50,000/- EMI (నెలకు 5 వేలు మాత్రమే) ఫ్రీ రిజి॥, సైట్ విజిట్ ఫ్రీ, సంప్ర: Maathru Bhoomi Housing Pvt Ltd, # 73/A, 2nd ఫ్లోర్, మాస్టార్ బ్లిస్ అపార్ట్‌మెంట్, శివబాగ్ కాలనీ, అమీర్‌పేట్, Ph: 8185936389, 040-40246023. [HA-6893]

■ 150 గ॥ 15 వేలకే, రిజి॥ & మిగత 6500x16 నె॥ వాయిదాలు, Nr. ఎయిర్‌పోర్ట్ @ షాద్‌నగర్, Nr. సువర్ణ భూమి. 9505289998 [HA-5831]

■ **Adibatla HMDA** అప్రూవ్డ్ **All** డెవలప్డ్ ప్లాట్లు Near TCS, CTS, TATA ఏరోస్పేస్, BDL, Exit no-12, వండర్‌లా. 9618882020. [HA-1550]

■ రాజేంద్రనగర్‌కు శంషాబాద్‌కు దగ్గరలో రంగారెడ్డి జిల్లానందు లోకల్ బస్సుల 100 గ॥ 1,50,000/- మాత్రమే EMI, ఫ్రీ రిజి॥ & సైట్ విజిట్ ఫ్రీ, @ Maathru Bhoomi Housing Pvt Ltd, # 73/A, 2nd ఫ్లోర్, మాస్టార్‌బ్లిస్ అపార్ట్‌మెంట్, శివబాగ్ కాలనీ, అమీర్‌పేట్. Ph: 9849973149, 23739969. [HA-6892]

■ మౌలాలి, ఇండస్ట్రియల్ ప్లాట్ 1023 Sq.Yds నార్త్/ వెస్ట్ కార్నర్ ప్లాట్ అమ్మకానికి కలదు. సంప్ర: 9849619544. [H-693685]

■ అతి వేగంగా అభివృద్ధి చెందుతున్న యాదగిరి గుట్టలో సకల సౌకర్యాలుగల హైవే ఫేసింగ్ లేఅవుట్స్ లో ప్లాట్లు EMI అవకాశం (మార్కెటింగ్ ఏజెంట్లు కావలెను. జీతం+ కమీషన్). 9949230370. [H-693978]

■ గండి మైసమ్మ 'X' రోడ్ వద్ద, ORR లోపల న్యూ HMDA అప్రూవ్డ్ వెంచర్‌లో ఇంటి స్థలాలు with LP No: 0046/HMDA/ 2017. చ॥గ॥ రూ. 13,700/- లకే. బ్యాంక్ లోన్స్ & స్పాట్ రిజి॥. 9951381533. [H-691358]

■ విజయవాడ బెంజి సర్కిల్‌కి కేవలం 6 కి.మీ. దూరంలో అవనిగడ్డ బైపాస్‌రోడ్, ఇన్నర్ రింగ్‌రోడ్ దగ్గర ప్లాట్లు. చ॥గ॥ రూ. 4900/-, 8200/- మీ సొంతం. ✆ 93906 65999 [B-365]

■ షాద్‌నగర్ మీదుగా నిర్మించబడుతున్న రీజనల్ రింగ్ రోడ్డుకు దగ్గరగా 10 సం॥ ఉచిత సంరక్షణ సకల సౌకర్యాలతో ప్రభుత్వ అనుమతులున్న 4 లక్షల విలువైన గేటెడ్ కమ్యూనిటీ ప్లాట్లు కలవు. ఫోన్: 9063896536 [HA-030]

■ **N/E Corner Plot 1783 Sq.Yds.** with 3 Sided 40 Ft. Road for Sale at Gandi Maisamma Before ORR Suites for Apts. Cont. 9866568999. [H-691465]



BUSINESS SERVICE



BUSINESS OFFER

■ మీ ఇంట్లో ఉండి క్యాండిల్స్ తయారు చేస్తూ రోజుకి అధిక ఆదాయం పొందండి. మీరు తయారు చేసిన క్యాండిల్స్ మేమే తీసుకుంటాం శిక్షణ ఫీజు 500/-. ఫోన్: 9618775639. [H-693986]

■ బ్యాంకులు/ సంస్థల నుండి తాకట్టు పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి. ఫోన్: 9550961658. [H-693239]

■ సువర్ణావకాశం తాకట్టులో ఉన్న మీ బంగారం మా డబ్బుతో విడిపించి అధిక ధర చెల్లించబడును. సంప్రదించండి: DSNR: 9550075465. [H-691417]

■ బ్యాంకులు/ సంస్థల నుండి తాకట్టు పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి. ఫోన్: 9885888335. [H-693242]

■ (Govt. Regd) నెలకు అధిక సంపాదన. అగర్‌బత్తి పరిశ్రమను నెలకొల్పండి. ముడిసరుకు మేమే ఇస్తాం, తయారైనది మేమే కొంటాం, అగ్రిమెంట్ కలదు. ఆర్థికంగా ఉన్నవారు Factory No. 7680885134 [H-693874]

■ మీ బంగారం బ్యాంకులో, ప్రైవేటు సంస్థల లో తాకట్టులో ఉన్నవి, విడిపించి కొనబడును. మరియు మీ బంగారం కొనబడు ను. సంప్ర॥ ✆ 9642796420, 9642796421 [O-595429]

■ ఆయిల్‌టిన్ కేప్స్ తయారు చేయు మిషన్లు అమ్మకం. అధిక ఆదాయం పొందండి. ముడి సరుకు ఇచ్చి తయారైనవి కొంటాం. అగ్రిమెంట్ కలదు. సంప్ర॥ RJ ఎం॥ ప్రై॥ 95818 75105 [R-213]

■ క్యాండిల్ తయారు చేయుటకు శిక్షణ ఉచితంగా ఇవ్వబడును. రామెటిరియాల్ లభించు ను. మీరు చేసిన క్యాండిల్స్ మేమే కోంటాము. ఫోన్: 9100645254, 9160841909 [H-691462]

■ ప్రపంచవ్యాప్తంగా విస్తరించిన ప్రముఖ కంపెనీలో పనిచేస్తూ ఆర్థిక స్వేచ్ఛ పొందుతూ & విదేశీ ప్రయాణం ఉచితం (Age: 25+) వివరాలకై 9390327842, 7013775609 [H-693970]

■ **Exports** కోసం క్యాండిల్స్ కావలెను మీ ఇంట్లో ఉండి క్యాండిల్స్ చేస్తూ మీరు చేసిన క్యాండిల్స్ మేమే కోంటాం, శిక్షణ పీజు: 500/- ఫోన్: 8008043415/7075998425 [H-693346]

■ ఆయిల్‌టిన్ కేప్స్ తయారు చేయు మిషన్లు అమ్మకం. అధిక ఆదాయం పొందండి. ముడిసరుకు ఇచ్చి తయారైనవి కొంటాం. అగ్రిమెంటు కలదు. సంప్ర॥ RJ ఎం॥ప్రై॥ 95818 49878. [R-324]

■ **Self Employment Training for** UnEmployees & House Wives can Earn 10K to 20K per Month Balram Consultancy Services. 8977799840. [HA-2335]

■ **Unique life time Opportunity** "Save ur Health Increase ur Lifes Pam" with wonder full Health Care product. Ph: 7993868172, 7993605976 [HA-48441]

HEALTH CARE



MEDICAL

■ **Wanted Exp. B.Pharmacy, D. Pharmacy,** Pharmacist & Pharma Assistants (M/F) for, fast Growing Retail Pharmacy Chain & Wanted Delivery boy Vacancy at KPHB & Hitech City. Ph: 8142003928. [H-616927]

HOME NEEDS



PEST CONTROL

■ **OM KSR Pest Control** చెదలు ప్లైఉడ్/ డోర్స్, కబోర్డ్స్, ఫర్నిచర్ నుండి పౌడర్ రాలుట 10సం॥ గ్యా॥ లిజర్డ్, బొద్దింకలు, కిచెన్, స్ప్రే జెల్ Rs. 499/-.ఫోన్:9550446581, 9666566081. [H-691081]

PERSONAL CARE



CHANGE OF NAME

■ **I, Uppala Kavitha D/o. Uppala** Ramulu R/o. F.No. 202, Nandanavanam Apts Old Alwal, Secundrabad, T.S.- 500010 Changed my name as NEMURI KAVYA, W/O. N. KUMAR GOUD [H-693988]

■ **I, Nemuri Kumar, S/o. N. Sathaiah Goud,** R/o. F.No. 202, Nandanavanam Apartments, Saibaba Nagar, Old Alwal, Sec-bad- 500010 Changed my name as "NEMURI KUMAR GOUD, S/O. N. SATHAIAH GOUD" [H-693987]

■ **I, Fouzia Shaukath, W/o. Mohammed** Shaukath Ali, R/o. H.No: 8-3-833/64, Flat No: 64, Kamalapuri Colony, Phase-1, Hyd-73. Do hereby Declare that I am Citizen of India, Shall henceforth be known as Fouzia Khanam [H-691614]

■ **I, Mamani Banerjee, W/o. Manas** Manna, R/o. Chq, Artillery Centre, Golconda,Hyd-031 my name changed as MAMANI MANNA for all purpose [HA-1033]

■ **I, Chiranjeevulu Nartu, S/o. Krishna** Murthy, H.8-3-228/1280/56, Jawahar Nagar, Yousufguda, Hyd-045 my name changed as NARTU CHIRANJEEVI for all purpose [HA-1031]

OLD AGE HOME

■ కాశీలో వృద్ధాశ్రమం నెలకు 7000/- భో॥ వ॥ గంగా నది వడ్డున విశ్వనాథునికి దగ్గర కొద్ది మందికి మాత్రమే గీతాప్రచార సమితి. ఫోన్: 8897988391 [H-691037]

REPAIRS



■ **Service/ Repaires A.C., Fridge,** Washing Machine, Geyser, T.V., Computer, Moven, Sofa, Plumber, Gas Stove, Zamsco, (Hyd/ Sec) Door Step. Ph: 9246275582. [H-691568]

TOURS & TRAVELS



■ కాశీలో 9 రోజుల నిద్ర 7000/- మాత్రమే భో॥ వ॥ శ్రీలంక శాంభవీదేవి శక్తి పీఠం, రామాయణ యాత్ర హైదరాబాద్ to హైదరాబాద్ ఫ్లైట్ 7 రోజులు, 37,000/- భక్త సురేష్. 8897988391 [H-691038]



■ తెలుగురాష్ట్రాల్లో సరికొత్త న్యూస్‌చానల్ వీఎస్9లో పనిచేయుటకు ఆసక్తిగల యాంకర్లు, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. సంప్రదించండి సెల్ నెం. 9100474849 [HA-1814]

■ ప్రముఖ బ్యాంక్ DSA ఏజెన్సీలకై M/F స్టాఫ్ KPHB, ఉప్పల్, DSNR, ECIL, అ॥పేట్, సి॥ బాద్, హై॥సిటీ, బ॥హిల్స్, Q:10th-PG, జీ: 18,000/-. Exp. P/F టైం. 9000985573, 7893738342. [H-693245]

■ MNC బ్యాంక్స్ DSA & BPO లలో M/F స్టాఫ్ కావలెను. Q:10th to PG, జీ॥16K to 20K+ Inc. అన్ని ఏరియాలకు కావలెను. ఫోన్: 9000734626, 9951312464. [H-693244]

■ అర్జెంట్‌గా ప్రముఖ కార్పొరేట్ ఆఫీస్‌లో పనిచే॥ Exp/Freshers, M/F టెలికాలర్స్ & టీంలీడర్స్ కావలెను. పికప్ బాయ్స్, కా॥. 2 వీలర్ Must, Qly: 10th-P.G. జీతం: 7K-15K, S.R.నగర్. 9014426926/8125601262 [H-691082]

■ 5 & 3 స్టార్ హోటల్స్, ఫిలిం షూటింగ్ ఫంక్షన్స్, క్లబ్స్‌లో క్యాటరింగ్ బాయ్స్, డైలీ పే॥ 300-600 & కం॥ లో హెల్పర్స్, హౌస్‌కీపింగ్, టె॥కా॥. జీ: 6- 15,000/-. రూం+ భోజనం ఫ్రీ. 9515158066, 9603149512. [H-691566]

■ ఫీజు లేదు. షాపింగ్ మాల్స్, మల్టీప్లెక్స్‌లో సేల్స్ బాయ్స్ & ప్రముఖ Ltd. కం॥లో హెల్పర్స్, సూ॥వైజర్స్, ప్యాకింగ్ బాయ్స్, సెక్యూరిటీ గార్డ్స్, హౌస్‌కీపింగ్ కా॥. జీ: 9- 20వేలు, ఫ్రీ రూం, మీల్స్, ESI, P.F. ఫోన్: 7995921759. [HA-7172]

■ అమీర్‌పేట్‌లోగల మా ప్రముఖ కంపెనీ యందు ఉద్యోగ అవకాశాలు కలవు. 60 మంది యువకులు కావలెను. (Qly: 10th-డిగ్రీ) పాస్/ ఫెయిల్, జీ: 15,000 + ఇన్సెంటివ్స్. Age:18-30 సం॥. ఫోన్:7893393129. [H-693838]

■ 5 & 3 స్టార్ హోటల్స్‌లో క్యాటరింగ్ బాయ్స్/ గర్ల్స్ కావలెను. గర్ల్స్ 600-1200/- బాయ్స్ 400- 800/-, P/F టైం, రూం+ మీల్స్ స్పాట్ పేమెంట్స్. 7995280048, 9666847563 [H-693981]

■ స్పాట్ జాయినింగ్ All Pvt బ్యాంక్ ఏజెన్సీలలో 400 ఖాళీ పోస్టులకు M/F స్టాఫ్ కావలెను. జీతం: 19,000/-, Q: 10 to PG. అన్ని ఏరియాలకు. Ph: 9010129425, 8897051375. [H-693937]

■ స్పాట్ జాయినింగ్ జీతం: 18,000/- ప్రైవేట్ బ్యాంక్ ఏజెన్సీలకై 500 ఖాళీ పోస్టులకు M/F స్టాఫ్ కావలెను. Q:10th-P.G., All ఏరియాస్. ఫోన్: 8374091793, 9553374370. [H-693938]

■ ఓల్డ్ అల్వాల్‌లో టిష్యర్ట్స్ కుట్టుటకు టైలర్స్ కావలెను. ఇండస్ట్రీయల్‌లో పనిచేసినవారై ఉండాలి. ఫోన్: 9000901651/ 9676751851 [H-693625]

■ మదీనాగూడ, పంజాగుట్ట, సికింద్రాబాద్, హయత్‌నగర్, సంతోష్‌నగర్, ఏరియాలలో సెక్యూరిటీ సిబ్బంది కావలెను. మంచి జీతం+ వసతి కలదు. 9246241031, 7673900200. [H-607879]

■ ప్రముఖ కంపెనీ సికింద్రాబాద్‌నందు పనిచేయుటకు టెలీకాలర్స్ Females కావలెను. సాలరీ +Incentives. Ph: 7799524946. [HA-1010]

■ 24 గం॥ ఇంటి వద్దె ఉంటూ పిల్లల, రోగుల, వృద్ధుల సేవ చే॥ ఆయాలు, నర్సులు, అటెండర్స్ కా॥ & ఇంటి, వంటపనికి M/F హాస్టల్స్‌లో వంటపనికి భార్య భర్తలు కా॥ 9542930622 [H-693499]

■ మీరు నిరుద్యోగులా! ఐతే రండి మీ ఖాళీ సమయంలో మీకు నచ్చినట్టు పనిచేస్తూ డబ్బులు సంపాదించుకోవచ్చు. నిరుద్యోగులు, రిటైర్డ్, హౌస్ వైఫ్స్, స్టూడెంట్స్ నెలకి జీ॥ 15-20K. 7095518176 [H-691034]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయ్..

కలెక్టరేట్: ప్రజా సమస్యలను పట్టించుకోని ప్రభుత్వానికి ప్రజలే తగిన బుద్ధి చెబుతారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యులు రావుల చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. ప్రజా సమస్యలపై ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ మంగళవారం తెలుగుదేశం పార్టీ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు ఎం.ఎన్. శ్రీనివాస్‌రావు ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం బూటకపు హామీలు ఇస్తూ కాలం వెల్లదీస్తున్నదన్నారు. డబుల్ బెడ్ రూమ్‌ల పేరుతో బస్తీల్లో పేదలను ఇళ్ల ఖాళీ చేయించి ఆరు నెలలు గడుస్తున్నా ఇళ్ల నిర్మాణానికి కాంట్రాక్టర్లు ముందుకు రావడంలేదని బుకాయిస్తుందన్నారు. షాదీముబారక్, కళ్యాణలక్ష్మి లబ్ధిదారులకు ఆర్థికసాయం అందలేదన్నారు. ఫీజు రీయంబర్స్‌మెంట్ పథకాన్ని నిరీర్యం చేసి విద్యార్థుల భవిష్యత్‌తో ఆడుకుంటున్నారన్నారు. ప్రభుత్వ ఆస్పత్రులు వైద్యులు, నిధులు, సిబ్బంది లేక నరకకూపాలుగా మారాయని ఆరోపించారు. ఎం.ఎన్. శ్రీనివాస్‌రావు మాట్లాడుతూ... స్కైవేలు, ఫ్లైఓవర్‌ల పేరిట శంకుస్థాపనలు చేసి మూడేళ్లు గడుస్తున్నా ఇంతవరకు పనులు ప్రారంభం కాలేదన్నారు. హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ అవినీతి అడ్డాగా మారిందన్నారు. నయీం కేసు, డ్రగ్స్ కేసు, మియాపూర్ భూముల కుంభకోణంలో ముఖ్యమంత్రి కుటుంబ సభ్యులకు భాగస్వామ్యం ఉందని ఆరోపించారు. ప్రజా సమస్యలను పరిష్కరించాలని, లేనిపక్షంలో టీడీపీ ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ధర్నా నిర్వహిస్తున్న టీడీపీ నాయకులను పోలీసులు అరెస్ట్ చేసి అబిడ్స్ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. కార్యక్రమంలో నేతలు సారంగపాణి, భజరంగ్‌శర్మ, కూన వెంకటేష్‌గౌడ్, వనం రమేష్, బి.ఎన్. రెడ్డి, టీడీపీ షకీలారెడ్డి, ప్రమీల, ఎన్. పద్మ, బద్రినాథ్‌యాదవ్, బాలరాజ్‌గౌడ్, ప్రదీప్‌చౌదరి, సాయిబాబా, జ్ఞానేశ్వర్, బి.వై. శ్రీకాంత్, అమ్జద్ అలీఖాన్ పాల్గొన్నారు.



ధర్నా నిర్వహిస్తున్న టీడీపీ నాయకులు

‘గాంధీ’ ఆస్పత్రిలో స్పీకర్ తనిఖీలు

గాంధీ ఆస్పత్రి : రాష్ట్ర శాసనసభ స్పీకర్ మధుసూధనాచారి మంగళవారం సికింద్రాబాద్ గాంధీ ఆస్పత్రిని సందర్శించి, రోగులకు అందిస్తున్న వైద్యసేవలపై ఆరా తీశారు. స్వైన్‌ఫ్లూతో గాంధీ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న పరకాలకు చెందిన జర్నలిస్టు భార్య లలితను పరామర్శించేందుకు ఆయన ఆస్పత్రికి వచ్చారు. బాధితురాలికి స్వైన్‌ఫ్లూ నయం అయినప్పటికీ వైద్యపరీక్షల్లో ఆమెకు గుండె సంబంధవ్యాధి ఉందని తేలిందని వైద్యులు పేర్కొన్నారురు. అనంతరం సూపరింటెండెంట్ శ్రవణ్‌కుమార్‌తో వైద్యసేవలపై చర్చించారు. స్వైన్‌ఫ్లూ రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించాలని సూచించారు. నూతనంగా ఏర్పాటు చేసిన 65 పడకల ఐసీయూను అందుబాటులోకి తెచ్చేందుకు సిబ్బంది కొరత ఉన్నట్లు చెప్పడంతో సీఎం, వైద్యశాఖ మంత్రితో మాట్లాడి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

ఘన నివాళి



ఎబిఎన్ రావు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఈఎన్‌టీ సూపరింటెండెంట్ డాక్టర్ శంకర్ తదితరులు

సుల్తాన్‌బజార్: కోఠి ఈఎన్‌టీ ఆసుపత్రి వ్యవస్థాపక సూపరింటెండెంట్ అక్కినేనిపల్లి బద్రినారాయణరావు(94) ఆనారోగ్యంతో మృతి చెందడం పట్ల కోఠి ఈఎన్‌టీ వైద్యులు సంతాపం వ్యక్తం చేశారు. మంగళవారం ఆసుపత్రిలో బద్రినారాయణ రావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన సేవలు ఎనలేనివని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శంకర్, వైద్యులు డాక్టర్ శంకర్, డాక్టర్ శోభన్‌బాబు, డాక్టర్ మనీష్, తూంకుంట రాజు కొనియాడారు.

గిడుగు రామ్మూర్తి సేవలు ఎనలేనివి



కార్యక్రమంలో పాల్గొన్న సాహితీవేత్తలు

ఖైరతాబాద్: వ్యవహారిక భాష అమలుకు గిడుగు వెంకట రామ్మూర్తి పంతులు చేసిన కృషి ఎనలేనిదని ప్రముఖ సాహితీవేత్త వేదగిరి రాంబాబు అన్నారు. మంగళవారం రంజని తెలుగు సాహితీ సమితి ఆధ్వర్యంలో ఏజీఆఫీసు రంగస్థలంలో తెలుగు భాషా పితామహులు గిడుగు వెంకట రామ్మూర్తి పంతులు జయంతి సందర్భంగా వ్యావహారిక భాషాదినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యావహారిక భాషకోసం రామ్మూర్తి పంతులు పోరాడారన్నారు. ప్రముఖ రచయిత్రి భవానిదేవి మాట్లాడుతూ గ్రాంధిక భాష అందమైనదే కాని వ్యావహారిక భాష జీవం ఉన్న భాష అన్నారు. సాహితీవేత్త మానస చెన్నప్ప మాట్లాడుతూ సంస్కృతికి ప్రాణం భాష అని, ప్రస్తుతం అధికారంలో ఉన్న ప్రభుత్వం తెలుగును నిర్లక్ష్యం చేయడం బాధాకరమన్నారు. రంజని అధ్యక్షులు పద్మలతా జయరాం అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఏజీ ఆఫీసు ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్ సుధీకర్‌కుమార్, రంజని సభ్యులు మట్టిగుంట వెంకటరమణ, రాధాకృష్ణ, నంద్యాల మురళీకృష్ణ, కుంపటి ఆదిశేషు తదితరులు పాల్గొన్నారు.

వీడని వాన

సాక్షి, సిటీబ్యూరో: అల్పపీడనం, ఉపరితల ఆవర్తనం ప్రభావంతో మంగళవారం కూడా నగరంలో పలు ప్రాంతాల్లో మోస్తరు నుంచి భారీ వర్షం కురిసింది. సాయంత్రం వేళ కురిసిన వర్షానికి పలు ప్రధాన రహదారులపై మోకాళ్లలోతున వరదనీరు పోటెత్తడంతో ట్రాఫిక్ ఎక్కడికక్కడే స్తంభించింది. ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, విద్యాసంస్థల నుంచి బయటికి వెళ్లిన ఉద్యోగులు, విద్యార్థులు, మహిళలు, ప్రయాణికులు, వాహనచోదకులు గంటలతరబడి ట్రాఫిక్ పద్మవ్యూహంలో చిక్కుకొని ఆలస్యంగా ఇంటికి చేరుకున్నారు. మౌలాలి, కాప్రా, మాదాపూర్, అంబర్‌పేట్, రాజేంద్రనగర్, తిరుమలగిరి, మల్కాజ్‌గిరి, ఆసిఫ్‌నగర్, దిల్‌సుఖ్‌నగర్, నాంపల్లి, మోండామార్కెట్, బేగంపేట్, శ్రీనగర్‌కాలనీ, ఖైరతాబాద్, బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, రామచంద్రాపురం, కుత్బుల్లాపూర్, నారాయణగూడ, లిబర్టీ తదితర ప్రాంతాల్లో రాత్రి 7 గంటల వరకు సెంటీమీటరు మేర వర్షపాతం నమోదైనట్లు బేగంపేట్‌లోని వాతావరణ శాఖ తెలిపింది. అల్పపీడన ప్రభావంతో మరో రెండురోజులపాటు నగరంలో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నట్లు ప్రకటించింది.

నిమ్స్‌లో 'రేడియేషన్' పరేషాన్

పంజగుట్ట: ప్రతిష్ఠాత్మక నిమ్స్ ఆస్పత్రిలో రేడియేషన్ యంత్రాలు సరిగా పని చేయక కేన్సర్ రోగులు పనిచేయక అవస్థలు పడుతున్నారు. అంకాలజీ విభాగం ఎదుట గంటలతరబడి పడిగాపులు కాస్తున్నారు. మంగళవారం తీవ్ర ఆగ్రహానికి గురైన పలువురు రోగులు రేడియేషన్ అంకాలజీ విభాగం వద్ద ఆందోళనకు దిగారు. నిమ్స్ డైరెక్టర్‌ను కలిసి వినతిపత్రం ఇచ్చారు. కొత్తగుడెంకు చెందిన బి.మంచా ఖమ్మం ఆర్టీసీలో సూపరెండెంట్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. నాలుకకు పుండు కావడంతో సర్జరీ చేశారు. రేడియేషన్ చేయించుకోవాలని వైద్యుల సలహామేరకు జూన్ 18వ తేదీ నుండి నిమ్స్‌లో రేడియేషన్ చేయించుకుంటున్నారు. కొత్తగూడెం నుండి నిమ్స్‌కు వస్తే ఇక్కడ వారంలో రెండు రోజులు యంత్రం ఫెయిల్ అయిందని చెబుతున్నారని ఆగ్రహంవ్యక్తం చేశారు. రేడియేషన్ రెగ్యులర్‌గా చేయించుకోవాలని, మధ్యలో ఆపితే వ్యాధి ముదిరే ప్రమాదం ఉందని వారు ఆందోళన చెందుతున్నారు. వ్యాధి తగ్గించుకునేందుకు నిమ్స్‌కు వస్తే అది మరింత పెరిగేలా ఉందని బాధితులు అంటున్నారు. కాగా రోగులు ఆందోళనకు దిగినప్పటికీ రేడియేషన్ అంకాలజీ విభాగాధిపతి కనీసం బయటకు కూడా రాలేదని పలువురు రోగులు ఆరోపించారు. కాగా దీనిపై స్పందించిన నిమ్స్ డైరెక్టర్ మనోహర్ మాట్లాడుతూ యంత్రం పాతదని, అందుకే సమస్య వస్తోందని, త్వరలో కొత్త యంత్రం కొనుగోలు చేసి రోగులకు ఇబ్బంది కలగకుండా చూస్తామన్నారు.

చోరీ 'బండి'... ఇదిగోనండి!

సాక్షి, సిటీబ్యూరో:

- ఉత్తర మండలానికి చెందిన ఓ వ్యక్తి ద్విచక్ర వాహనం మూడు నెలల క్రితం చోరీకి గురైంది. దీనిపై బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసుస్టేషన్‌లో కేసు నమోదైంది. ఆ చోరుడు ఈ వాహనంపై సిటీలో సంచరిస్తూ ఉల్లంఘనలకు పాల్పడటంతో ఈ-చలాన్లు బాధితుడికి వస్తున్నాయి.
- పాతబస్తీకి చెందిన ఓ వ్యక్తి బైక్ నాలుగు నెలల క్రితం చోరీకి గురైంది. బాధితుడు ఫిర్యాదు చేసినా పోలీసులు కేసు నమోదు చేయలేదు. ఇతడి వాహనాన్నీ చోరుడు సిటీలో సంచరించడానికి వినియోగిస్తూ ఉల్లంఘనలకు పాల్పడుతుండటంతో ఈ-చలాన్లు బాధితుడికే వస్తున్నాయి.
- తూర్పు మండలానికి చెందిన ఓ వాహనచోదకుడు రెండేళ్ళ క్రితం తన వాహనం విక్రయించారు. ఖరీదు చేసిన వ్యక్తి రిజిస్ట్రేషన్‌ను తన పేరిట మార్చుకోలేదు. ఇప్పుడు అతడు ఎక్కడున్నాడో అమ్మిన వ్యక్తికి తెలీదు. దీంతో ఈ-చలాన్లు ఇతడికే వస్తున్నాయి.

సిటీలో ఇలాంటి ఉదంతాలు తరచు చూస్తూనే ఉంటాం. వీటికి చెక్ చెప్పడం కోసం నగర ట్రాఫిక్ పోలీసులు నడుం బిగించారు. దీనికోసం సాంకేతిక పరిజ్ఞానం వినియోగిస్తున్నారు. కేవలం కేసు నమోదైన చోరీ వాహనాలే కాకుండా కేసు నమోదు కాని వాటినీ పట్టుకోవడానికి తమ వంతు కృషి చేస్తున్నారు. బైక్ చోరీపై కేసు నమోదు కాని బాధితులు తమ వాహనానికి సంబంధించిన సమాచారం తమకు అందించాలని అధికారులు కోరుతున్నారు. అలాగే వాహనం విక్రయించిన తర్వాత రిజిస్ట్రేషన్ మారకపోయినా సహాయం చేస్తున్నారు. మహా నగరం 636 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంతో సువిశాలంగా విస్తరించి ఉంది. మరోపక్క వాహనాల సంఖ్య 50 లక్షలు దాటింది. ఈ పరిస్థితుల నేపథ్యంలో రహదారులపై సంచరిస్తున్న వాటిలో ఏది చోరీ వాహనమో గుర్తించడం మామూలుగా ఎవరికీ సాధ్యం కాదు. ఈ కారణంగానే నగరంలో ఓ ప్రాంతంలో చోరీకి గురైన వాహనాలు యథేచ్ఛగా మరో ప్రాంతంలో సంచరిస్తున్నాయని పోలీసులూ అంగీకరిస్తున్నారు. వీటిపై నిఘా ఉంచడం తరకు మించిన భారంగా భావిస్తున్నారు. ఇదే అనేక సందర్భాల్లో చోరులకు కలిసి వస్తోంది. ఇలాంటి నేరగాళ్ళకు చెక్ చెప్పడానికే ట్రాఫిక్ పోలీసులు వ్యూహం సిద్ధం చేశారు.



ఆ రెండు డేటాలు అనుసంధానించి...

నగరంలోని 60 పోలీసుస్టేషన్ల పరిధిలో నమోదైన వాహనచోరీ కేసుల వివరాలు నగర నేర పరిశోధన విభాగానికి (సీసీఎస్) అందుతాయి. వీటిని ఆన్‌లైన్ చేసి తమ సర్వర్‌లో భద్రపరుస్తారు. పాయింట్ డ్యూటీల్లో ఉన్న ట్రాఫిక్ విభాగం అధికారులు పెండింగ్ ఈ-చలాన్‌లు కలిగి ఉన్న వాహనాలను గుర్తించి, వాటిని వసూలు చేయడం కోసం చేతిలో ఇమిడిపోయే పీడీఏ మిషన్లు, ట్యాబ్స్ వినియోగిస్తున్నారు. ఈ-చలాన్ సెంటర్‌లో ఉన్న సర్వర్‌కు ఇవి అనుసంధానించి ఉంటాయి. అందులో ఉన్న వివరాల ఆధారంగా పెండింగ్ ఈ-చలాన్‌లు కలిగిన వాహనాలను గుర్తిస్తాయి. ఈ రకంగా వేర్వేరుగా ఉన్న చోరీ వాహనాల డేటా బేస్‌ను ట్రాఫిక్ అధికారుల సర్వర్‌తో అనుసంధానించారు.

ఈ రెంటినీ కలిపేస్తే...

దీంతో పాయింట్ డ్యూటీలో ఉన్న ట్రాఫిక్ పోలీసులు ఓ వాహనాన్ని ఆపినప్పుడు తమ చేతిలోని పీడీఏ మిషన్‌లో దాని నెంబర్ ఎంటర్ చేస్తే... సదరు వాహనంపై ఉన్న పెండింగ్ ఈ-చలాన్‌లను చూపడంతో పాటు అది ఏ పోలీసుస్టేషన్‌లో అయినా చోరీకి గురైందా, పాత యజమాని పేరుతోనే కొనసాగుతోందా అనేది సర్వర్ తక్షణం గుర్తిస్తుంది. అదే విషయాన్ని పాప్‌అప్ ద్వారా అక్కడి అధికారులకు తెలియజేస్తుంది. దీంతో చోరీ వాహనాలు, చోరులు చిక్కే అవకాశాలు మెరుగయ్యాయి. ఈ పద్ధతిలో ఇప్పటికే కొన్ని చోరీ వాహనాలను గుర్తించిన ట్రాఫిక్ పోలీసులు వాటిని శాంతిభద్రతల విభాగం అధికారులకు అప్పగించారు. అయితే వీటిని నడిపిన చోదకులు మాత్రం తెలియక ఖరీదు చేసిన వారని తేలింది.

కేసు నమోదు కాకపోయినా...

చోరీ వాహనానికి సంబంధించిన సమాచారం స్టోలెన్ వెహికిల్ డేటాబేస్‌లోకి చేరాలంటే దానిపై కేసు నమోదు కావాల్సి ఉంటుంది. ఇటీవల కాలంలో ప్రతి ఫిర్యాదు కేసుగా మారుతున్నా.. గతంలో ఆ పరిస్థితులు లేవు. ఈ నేపథ్యంలోనే కొన్నేళ్ళ క్రితం వాహనాన్ని కోల్పోయిన వ్యక్తికి ఇప్పటికీ 'ఈ-చలాన్లు' వస్తున్నాయి. ఇలాంటి బాధితుల కోసమూ ట్రాఫిక్ అధికారులు ఓ సౌలభ్యం కల్పిస్తున్నారు. ఇలాంటి వారు చోరీకి గురైన తమ వాహనాలకు సంబంధించిన సమాచారాన్ని బషీర్‌బాగ్ కమిషనరేట్‌లోని ట్రాఫిక్ ఈ-చలాన్ సెంటర్‌లో అందించాలని కోరుతున్నారు.

మాజీ ఓనర్లు ఆన్‌లైన్‌నూ ఆశ్రయించవచ్చు



వాహనం విక్రయించిన తర్వాత ఖరీదు చేసిన వ్యక్తి దాని రిజిస్ట్రేషన్ తన పేరు, చిరునామాతో మార్చుకోవాలి. అలా కాకుండా సంచరిస్తున్న వాహనాలు పది లక్షలు ఉన్నట్లు అంచనా. వీరి వివరాలు అమ్మిన యజమానాలకు తెలియట్లేదు. ఇలాంటి మాజీ యజమానులు ఈ-చలాన్ స్టేటస్ తెలుసుకోవడానికి ఏర్పాటు చేసిన (www.echallan.org) పేజ్‌లో ఉన్న లింకు ద్వారా రిజిస్టర్ చేసుకోవచ్చు. అలాకాని పక్షంలో నేరుగా వచ్చి కమిషనరేట్‌లోని ఈ-చలాన్ సెంటర్‌లో లిఖితపూర్వకంగా అందించవచ్చు. ఇప్పటి వరకు ఆన్‌లైన్‌లో 30 వేల మంది, నేరుగా ఏడు వేల మంది ఆశ్రయించారు. పీడీఏ మిషన్ల ద్వారా వీటినీ గుర్తించే ప్రయత్నం చేస్తున్నాం.

–ఏవీ రంగనాథ్, ట్రాఫిక్ డీసీపీ

పూర్తి వివరాలు అందించాలి



వాహనం చోరీకి గురై, పోలీసు కేసు నమోదు కాని బాధితులు పోలీసులను సంప్రదించవచ్చు. వాహనానికి సంబంధించిన పూర్తి వివరాలు, ఆధారాలతో ఓ లేఖను ఇవ్వాల్సి ఉంటుంది. ఇందులో బాధితుడి పేరు, చిరునామా, సెల్‌ఫోన్ నెంబర్, ఈ-మెయిల్ ఐడీ పొందుపరచాలి. ట్రాఫిక్ పోలీసుల తనిఖీల్లో ఎక్కడైనా సదరు వాహనం పట్టుబడితే స్వాధీనం చేసుకుని బాధితుడికి సమాచారం ఇస్తాం.

–ఎం.నర్సింగ్‌రావు, ఈ-చలాన్ ఇన్‌స్పెక్టర్

అభివృద్ధి పనులు వేగిరం చేయండి

- పాతబస్తీపై 14 ప్రతిపాదనలు
- జీహెచ్ఎంసీ కమిషనర్‌తో మజ్లిస్ ఎమ్మెల్యేల భేటీ



సాక్షి, సిటీబ్యూరో: పాతబస్తీలో రహదారుల విస్తరణ, అభివృద్ధి పనులపై మజ్లిస్ ఎమ్మెల్యేల బృందం జీహెచ్ఎంసీ కమిషనర్ జనార్దన్‌రెడ్డితో భేటీ అయింది. మంగళవారం చాంద్రాయణగుట్ట శాసన సభ్యులు అక్బరుద్దీన్ ఓవైసీ నేతృత్వంలో ఎమ్మెల్సీ అమీనుల్ జాఫ్రీ, ఎమ్మెల్యేలు జాఫర్ హుస్సేన్, బలాలాలు కమిషనర్‌ను కలిశారు. ఈ సందర్భంగా అభివృద్ధి పనులపై చర్చించి వేగవంతం చేయాలని కోరారు. పలు అంశాలను ప్రతిపాదించగా...వీటిపై క్షుణ్ణంగా అధ్యయనం చేసి నివేదిక సమర్పించాలని సంబంధిత ఇంజినీరింగ్ అధికారులను ఈ సందర్భంగా కమిషనర్ డా.జనార్దన్‌రెడ్డి ఆదేశించారు. ప్రతిపాదిత పనుల్లో ఇప్పటికే కొన్నింటి డిపిఆర్‌లు సిద్ధమయ్యాయని, మిగిలిన పనుల విషయంలో క్షేత్ర స్థాయిలో పరిశీలించనున్నట్టు కమిషనర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో చీఫ్ ఇంజనీర్లు జియాఉద్దీన్, శ్రీధర్, జోనల్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

ప్రతిపాదనల్లో కొన్ని...

- కందికల్‌గేట్ నుండి బార్కాస్ వరకు చాంద్రాయణగుట్ట బ్రిడ్జి మరో 200మీటర్ల మేర పొడిగింపు.
- మిథాని వద్ద అండర్‌పాస్ నిర్మాణం
- బార్కాస్ వద్ద శిథిలావస్థలో ఉన్న మార్కెట్‌ను తొలగించి కొత్తగా షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం.
- ఖాళీగా ఉన్న స్థలాన్ని క్రీడా మైదానంగా అభివృద్ధి చేయడం
- బండ్లగూడ రోడ్డు విస్తరించడం.
- ఈదీ బజార్ – రక్షాపురం రోడ్డు విస్తరణ
- ఓవైసీ హాస్పిటల్ నుండి ఆరాంఘర్ వరకు బిటిరోడ్ నిర్మాణం.

దేశాభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

నీతి ఆయోగ్ సభ్యులు డాక్టర్ వీకే సారస్వత్

రాయదుర్గం : దేశం అన్ని రంగాల్లో ప్రగతి సాధించేలా ప్రభుత్వం పలు కార్యక్రమాలు చేపట్టిందని నీతి ఆయోగ్ సభ్యులు డాక్టర్ వీకే సారస్వత్ పేర్కొన్నారు. గచ్చిబౌలిలోని ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ (ఐఎస్‌బీ)లో డీన్స్ స్పీకర్ సిరీస్‌లో భాగంగా 'ఇన్‌క్లూజివ్ గ్రోత్ – ఏ మైత్ ఆర్ రియాలిటీ' అనే అంశంపై మంగళవారం ప్రత్యేక ఉపన్యాస కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో డాక్టర్ సారస్వత్ మాట్లాడుతూ స్టార్టప్ ఇండియా, డిజిటల్ ఇండియా, స్కిల్ ఇండియా, అందరికీ ఇళ్లు, జన్‌ధన్ యోజన, స్మార్ట్ సిటీస్ వంటి అంశాలపై కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. ఎఫ్‌డీఐ విధానాలను సరళీకృతం చేయడంతో గత రెండేళ్లలో 26 వేల 500 కోట్ల డాలర్ల విలువ గల ఎఫ్‌డీఐలు దేశంలోకి వచ్చాయని పేర్కొన్నారు. 160 బిలియన్ డాలర్ల విలువ గల ఇన్‌ఫ్రా ప్రాజెక్టుల్లో కదలిక తెచ్చేందుకు తీసుకున్న చర్యల ఫలితంగా దేశంలో పెట్టుబడులు పుంజుకున్నాయన్నారు. ఒక్క రోడ్ల అభివృద్ధి విభాగంలోనే గత మూడేళ్లగా లక్ష కోట్ల డాలర్ల పెట్టుబడులు వచ్చాయన్నారు. గత రెండేళ్ల కాలంలో స్టార్టప్‌లను ప్రోత్సహించేందుకు కేంద్రం 200 కోట్ల రూపాయలు కేటాయించిందని పేర్కొన్నారు. సంప్రదాయ ధోరణులు వదిలి వినూత్న ఆలోచనలకు పదును పెట్టాలని, అభివృద్ధిలో యువతరమే కీలక పాత్ర పోషించాలన్నారు. అంతకు ముందు ఐఎస్‌బీ డీన్ ప్రొఫెసర్ రాజేంద్ర శ్రీవాస్తవ మాట్లాడుతూ దేశంలోనే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా ఐఎస్‌బీ ఎంతో పురోగతి సాధించిందన్నారు.



డాక్టర్ వీకే సారస్వత్‌కు జ్ఞాపిక అందజేస్తున్న ఐఎస్‌బీ డీన్ రాజేంద్ర శ్రీవాస్తవ

సాక్షి మేడ్చల్
హైదరాబాద్
బుధవారం | ఆగస్టు | 30 | 2017



గిరిజనసభను విజయవంతం చేయండి

మేడ్చల్ : ఈనెల 31న మేడ్చల్‌లో నిర్వహిస్తున్న గిరిజన సభలో గిరిజ నులు అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని లంబాడ సంక్షేమ సమితి రాష్ట్ర అధ్యక్షుడు ధన్‌రాజ్‌నాయక్ కోరారు. పట్టణంలోని శ్రీనివాస కళ్యాణ మండపం లో నిర్వహించే సభకు ప్రధాన నాయకు లందరూ హాజరవు తున్నారని ఆయన తెలిపారు.

సాక్షి మీ సేవలో...

మీ ప్రాంతంలో సమస్యలున్నాయా? అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించడం లేదా? స్థానికంగా జరిగే చిన్న, చిన్న అంశాలు, వివిధ కార్యక్రమాలు ప్రచురణకు నోచుకోవడం లేదా? అయితే మా దృష్టికి తీసుకురండి.

sakshireader1@gmail.com

మేడ్చల్: 98491 37477; మేడ్చల్ రూరల్: 99125 61272
కీసర: 98480 45565; ఘట్‌కేసర్: 92462 08881
ఘట్‌కేసర్ టౌన్: 93900 05133; శామీర్‌పేట్: 98486 20417
జవహర్‌నగర్: 97053 47206

నేడు మంత్రి మహేందర్‌రెడ్డి రాక

సాక్షి,మేడ్చల్ జిల్లా : రైతు సమన్వయ కమిటీల ఏర్పాటు ,బతుకమ్మ చీరల పంపిణీ తదితర విషయాలు చర్చించేందుకు మేడ్చల్ కలెక్టరేట్‌లో బుధవారం నిర్వహించ తలపెట్టిన సమావేశంలో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరుకానున్నారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఉదయం 10 గంటలకు ప్రారంభమయ్యే ఈ సమావేశంలో జిల్లాకు చెందిన ఎంపీ, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, స్థానిక సంస్థల ప్రతినిధులు కలెక్టర్ ఎంవీరెడి, సంబంధిత జిల్లా అధికారులు హాజరవుతారు. జిల్లాలో 20 వేల మంది రైతులు ఉండగా, ప్రభుత్వ ఆదేశాల మేరకు సెప్టెంబర్ 9 లోగా జిల్లా రైతు సమన్వయ కమిటితోపాటు,మండల, గ్రామ రైతు సమన్వయ కమిటీల ఏర్పాటు తదితర అంశాలపై తీసుకోవాల్సిన చర్యలు, విధి విధానాలను చర్చించి తగిన నిర్ణయం తీసుకోనున్నారు. అదేవిధంగా జిల్లాలో రానున్న సద్దుల బతుకమ్మ పండుగను పురస్కరించుకొని సెప్టెంబర్ 18,19,20 తేదీల్లో తెల్ల రేషన్ కార్డు లున్న మహిళలకు పంపిణీ చేయనున్న బతుకమ్మ చీరల పంపిణీపై చర్చిస్తారు. జిల్లాలో ఆరు లక్షల బతుకమ్మ చీరలు పంపిణీ చేయాలని భావిస్తుండగా, ఇందులో గ్రామీణ ప్రాంతంలో 1.50 లక్షలు, అర్బన్ ప్రాంతాల్లో 4.50 లక్షల చీరలు పంపిణీ చేసేందుకు జిల్లా అధికార యంత్రాంగం తీసుకుంటున్న చర్యలపై ప్రజాప్రతినిధులు చర్చించనున్నారు.

జిల్లా సాధన సమితి నాయకుల అరెస్ట్



పోలీస్‌స్టేషన్‌లో జిల్లా సాధన సమితి నాయకులు

మేడ్చల్ : జిల్లా కార్యాలయాలను మేడ్చల్‌లోనే ఏర్పాటు చేయాలని ఈనెల 31న చేపట్టే పాదయాత్రకు మద్దతుగా మంగళవారం మేడ్చల్‌లో తలపెట్టిన మానవహారాన్ని పోలీసులు భగ్నం చేశారు. విద్యార్థులు బస్సుల కోసం నిర్వహించిన ధర్నాకు జిల్లా సాధన సమితి నాయకులు వెళ్లగా వారిని అరెస్ట్ చేశారు. దీంతో పలువురు నాయకులు ర్యాలీ నిర్వహించారు. జిల్లా కార్యాలయాల ఏర్పాటుకు చేస్తున్న ఉద్యమాన్ని అణగదొక్కడానికి టీఆర్‌ఎస్ నాయకులు కుట్రపన్ని తమను అరెస్ట్ లు చేయించారని జిల్లా సాధన సమితి అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి ఆరోపించారు. ఈనెల 31న సీఎం కార్యాలయం వరకు పాదయాత్ర నిర్వహించితీరుతామని ఆయన స్పష్టం చేశారు. జిల్లా సాధన సమితి నాయకులు సుధాకర్‌రెడ్డి, భా స్కర్, శ్రీహరిచారి, తదితరులను అరెస్ట్ చేయగా బీసీ విద్యార్థి సంఘం నాయకుడు అరుణ్‌యాదవ్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు.

నిమజ్జన ఏర్పాట్ల పరిశీలన



మేడ్చల్ పెద్ద చెరువు వద్ద నిమజ్జన ఏర్పాట్లను పరిశీలిస్తున్న అధికారులు

మేడ్చల్ : గణేష్ నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంతంగా నిర్వహించడానికి చెరువుల వద్ద అన్ని ఏర్పాట్లు చేసినట్లు తహసిల్దార్ విష్ణువర్ధన్‌రెడ్డి తెలి పారు. మేడ్చల్ పట్టణంలో నిమజ్జనం కోసం ఎంపిక చేసిన పెద్ద చెరువు, సుతారిగూడ చెరువుల వద్ద ఆయన మంగళవారం నగరపంచాయతీ కమి షనర్ రాంరెడ్డి, సీఐ వెంకట్‌రెడ్డిలతో కలిసి ఏర్పాట్లు పర్యవేక్షించారు. చెరు వుల వద్ద నిమజ్జనం కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు.

అధికారుల వెంట జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భాస్కర్‌యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ సత్యానారయణ తదితరులు ఉన్నారు.

వైభవంగా సాయిబాబా దేవాలయ వార్షికోత్సవం



పూజల్లో పాల్గొన్న భక్తులు

కీసర : దమ్మాయిగూడలోని సాయినగర్ కాలనీలోగల సాయిబాబా దేవాలయ వార్షికోత్సవ పూజలను వేదపండితులు మంగళవారం వైభవంగా నిర్వహించారు. సర్పంచ్ పాండాల అనురాధాయాదగిరిగౌడ్ సాయినాథుడి సేవలో తరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలు భక్తి భావంతో భగవంతుడి సేవలో పాల్గొనాలన్నారు. కార్యక్రమంలో కాలనీవాసులు, తదితరలు పాల్గొన్నారు.

మరిన్ని జోన్ వార్తలు 13,14 పేజీల్లో

సరోగసి గర్భిణులకు వైద్య పరీక్షలు

బంజారాహిల్స్: కిరణ్ సంతాన సాఫల్య కేంద్రంలో అద్దె గర్భం మోస్తున్న గర్భిణీలకు మంగళవారం ప్రభుత్వ వైద్యాధికారులు వైద్య పరీక్షలు నిర్వహించారు. కోర్టు సూచనల మేరకు ప్రతి మంగళవారం ప్రభుత్వ వైద్యులు ఆస్పత్రికి వెళ్లి గర్భిణీలకు పరీక్షలు నిర్వహించాల్సి ఉంటుంది. ఇందులో భాగంగా సీనియర్ పబ్లిక్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ నిర్మలా కరుణ, గైనకాలజిస్ట్ డాక్టర్ రాజేశ్వరి, జనరల్ ఫిజీషియన్ డాక్టర్ మురళి, బంజారాహిల్స్ ప్రభుత్వ అర్బన్ హెల్త్ సెంటర్ వైద్యురాలు షీమా రహ్మాన్, సిబ్బంది 24 మంది సరోగసీ మహిళలకు వైద్యపరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి టీకా ఇచ్చారు. ఈ ఆస్పత్రిలో 49 మంది సరోగసి ద్వారా గర్భం దాల్చగా అక్రమాలు చోటు చేసుకున్నాయంటూ ఆరోపణలు రావడంతో ఇటీవల ప్రభుత్వ వైద్యాధికారులు ఆస్పత్రిపై దాడులు చేసి రికార్డులు సీజ్ చేయడమేగాక కొత్తగా సరోగసి నిర్వహించకుండా ఆదేశాలు జారీ చేశారు. వారిలో 25 మంది ఖైరతాబాద్‌లోని లోటస్ హాస్పిటల్‌లో ప్రసవించారు. ప్రస్తుతం ఉన్న 24 మంది ప్రసవం పూర్తయిన తర్వాత కొత్తగా ఎవరినీ చేర్చుకోరాదని కోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు అధికారులు రికార్డులు సీజ్ చేసి ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు.

బైక్‌ను ఢీకొన్న టిప్పర్
మహిళ దుర్మరణం



దుండిగల్: బైక్‌ను టిప్పర్ ఢీకొనడంతో ఓ మహిళ మృతి చెందిన సంఘటన దుండిగల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. కూకట్‌పల్లి ఎల్లమ్మబండ ప్రాంతానికి చెందిన ముక్తర్, సాజిదాబేగం (40) దంపతులు మంగళవారం బైక్‌పై ఇస్నాపూర్ వెళుతుండగా, మల్లంపేట గ్రామ సమీపంలో ఎదురుగా వచ్చిన టిప్పర్ బైక్‌ను ఢీకొట్టింది. సాజిదా బేగంపై నుంచి టిప్పర్ చక్రాలు వెళ్లడంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందింది. ముక్తర్‌కు తీవ్ర గాయాలయ్యాయి. టిప్పర్ డ్రైవర్ పరారయ్యాడు. మృతురాలి కుమారుడు సమీర్ ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

పాతనీరు పోతేనే..



- పౌరసరఫరాల శాఖలో ప్రక్షాళన
- దీర్ఘకాలంగా కదలని కింది స్థాయి సిబ్బంది
- పనితీరు కొలమానంగా బదిలీలు

సాక్షి,సిటీ బ్యూరో: గ్రేటర్ హైదరాబాద్ ప్రజాపంపిణీ వ్యవస్థలో చేపట్టిన సంస్కరణల్లో భాగంగా పాలనా యంత్రాంగాన్ని పూర్తి స్థాయిలో ప్రక్షాళన చేసేందుకు పౌరసరఫరాల శాఖ కమిషనరేట్ వర్గాలు కసరత్తు ప్రారంభించినట్లు తెలుస్తోంది. ఇప్పటికే సరుకుల పంపిణీలో ఈ–పాస్, రేషన్ పోర్టబిలిటీ అమలు, జవాబుదారీ తనం కోసం మొబైల్ అనుసంధానం చేపట్టిన పౌరసరఫరాల శాఖ పాలనాయంత్రాంగాన్ని సైతం గాడిలో పెట్టేందుకు చర్యలు చేపట్టింది. జిల్లాల పునర్విభజన నేపథ్యంలో నగరంలోని పౌరసరఫరాల శాఖ సర్కిళ్లలో దీర్ఘకాలంగా తిష్ట వేసిన సహాయక పౌర సరఫరాల అధికారులు (ఎఎస్వో)లు పదోన్నతుల ద్వారా ఇతర ప్రాంతాలకు బదిలీపై వెళ్లగా కొత్తవారు బాధ్యతలు చేపట్టారు. అయితే జిల్లా, సర్కిల్ ఆఫీసుల్లో కింది స్థాయి అధికారులు, సిబ్బందిలో కొందరు లాంగ్ స్టాడింగ్ ఉన్నట్లు గుర్తించిన కమిషనరేట్ వర్గాలు వారికి స్థానం చలనం కలిగించేందుకు కసరత్తు చేపట్టినట్లు సమాచారం.

కొరవడిన పర్యవేక్షణ

గ్రేటర్ పౌరసరఫరాల విభాగంలో ఒక చీఫ్ రేషనింగ్ , రెండు డీఎస్వో ఆఫీసులతో పాటు పన్నెండు సర్కిళ్లు ఉన్నాయి. వాటి పరిధిలో 1545 ప్రభుత్వ చౌకధరల దుకాణాలు ద్వారా సుమారు 11.30 లక్షల ఆహార భద్రత కార్డుదారులకు సరుకుల పంపిణీ జరుగుతోంది. శాఖలో సంస్కరణలు అమలు చేస్తున్నా క్షేత్ర స్థాయి అధికారుల పర్యవేక్షణ లోపం, సిబ్బంది చేతివాటం కారణంగా అక్రమాలకు అడ్డుకట్టపడటం లేదు. ప్రధానంగా సర్కిళ్లలో దీర్ఘకాలికంగా తిష్టవేసిన సిబ్బంది ఆడిందే ఆట పాడింది పాటగా కొనసాగుతోంది. ఫలితంగా ఈ–పాస్ అమలు లో సైతం డీలర్లు అక్రమాలకు పాల్పడుతున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. రేషన్‌షాపులను నిరంతరం పర్యవేక్షించాల్సిన ఇన్స్‌పెక్టర్లు మామూళ్లకు అలవాటు పడి చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారని విమర్శలు ఉన్నాయి.

పనితీరుపై నిఘా

పౌరసరఫరాల జిల్లా, సర్కిల్ ఆఫీసుల్లో పనిచేస్తున్న సిబ్బంది పనితీరుపై నిఘా ఏర్పాటు చేసినట్లు సమాచారం. లాంగ్ స్టాడింగ్, పనితీరు ప్రామాణికంగా తీసుకొని బదిలీ వేటు వేసేందుకు కసరత్తు చేపట్టినట్లు తెలుస్తోంది. సాక్షాత్తు హైదరాబాద్ సీఆర్వో భవన సముదాయంలోని సర్కిల్స్ ఆఫీస్ పర్యవేక్షణాధికారిపై అవినీతి ఆరోపణలు రావడంతో ఖంగుతిన్న ఉన్నతాధికారులు విచారణ చేపట్టి అతడిపై వేటు వేసిన విషయం విదితమే. మరో ముగ్గురు సిబ్బందిపై కూడా ఆరోపణలు రావడంతో వారిపై సైతం చర్యలకు ఉపక్రమిస్తున్నట్లు తెలుస్తోంది. రంగారెడ్డి, మేడ్చల్ జిల్లా కార్యాలయాల్లో సైతం కొందరు సిబ్బంది డీలర్లతో నేరుగా సంప్రదింపులు జరుపుతున్నట్లు కమిషనరేట్ వర్గాలు గుర్తించినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో కింది స్థాయి యంత్రాంగాన్ని పూర్తి స్థాయిలో ప్రక్షాళన చేసేందుకు రంగం సిద్దమవుతున్నట్లు సమాచారం.

కన్నతల్లిని వదిలించుకున్నారు..



- 4 రోజులుగా ఫుట్‌పాత్‌పైనే వృద్ధురాలు
- చేరదీసిన వివేక్ ఫౌండేషన్ ప్రతినిధులు
- వసతిగృహానికి తరలింపు

సికింద్రాబాద్: పేగు తెంచుకుని పుట్టిన బిడ్డలే కన్నతల్లిని వదిలించుకున్నారు. కంటికి రెప్పలా చూసుకోవాల్సిన ముగ్గురు కుమారులు 80 ఏళ్ల వృద్ధురాలైన ఆ తల్లిని నగరానికి తెచ్చి ఫుట్‌పాత్‌పై వదిలేసి వెళ్లడంతో నాలుగు రోజులుగా ఆమె సికింద్రాబాద్ ఒలిఫెంటా వంతెన సమీపంలోని చిలకలగూడ చౌరస్తా ఫుట్‌పాత్‌పై అవస్థలు పడుతోంది. మంగళవారం దీనిని గమనించిన వివేక్ ఫౌండేషన్ ప్రతినిధులు ఆమె ఆకలితీర్చి వివరాలు సేకరించారు. తన పేరు సుశీలమ్మగా పేర్కొన్న ఆమె, తనకు ముగ్గురు పిల్లలు ఉన్నారని, నాలుగురోజుల క్రితం తన బిడ్డలే పాలకొల్లు నుంచి తనను ఇక్కడకు తీసుకువచ్చి వదిలేసి వెళ్లిన ట్లు తెలిపింది. దీంతో వివేక్ ఫౌండేషన్ ప్రతినిధులు శ్రీనివాస్, సుమలత చిలకలగూడ పోలీసులకు సమాచారం అందించి, ఆమెను చింగిచెర్లలోని కరుణ రతన్ వృద్ధాశ్రమానికి తరలించారు.

గుర్తుతెలియని వాహనం ఢీ కొని వృద్ధురాలి దుర్మరణం

చిక్కడపల్లి: గుర్తు తెలియని వాహనం ఢీ కొని వృద్దురాలు మృతి చెందిన సంఘటన చిక్కడపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్‌స్పెక్టర్ మంత్రి సుదర్శన్ కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. స్థానిక వెంకటేశ్వరస్వామి ఆలయం వద్ద నివసించే రుతమ్మ(65) సోమవారం రాత్రి రోడ్డు దాటుతుండగా ఆర్టీసీ క్రాస్ రోడ్డు నుంచి వేగంగా వచ్చిన గుర్తు తెలియని వాహనం ఢీనడంతో తీవ్రంగా గాయపడింది. స్థానికులు ఆమెను ఆస్పత్రికి తీసుకెళ్లగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతురాలి మనువడు మురళి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

విద్యార్థిని ఆత్మహత్య

ఘట్‌కేసర్: ఉరేసుకుని ఓ విద్యార్థిని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మండల పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. రాజీవ్ గృహకల్పకాలనీకి చెందిన యాకుబ్ అలీ కూతురు అనీస్ సుల్తానా(19) సోమవారం రాత్రి ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. దీనిని గమనించిన కుటుంబ సభ్యులు ఆమెను స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

బాలనేరస్తుడి అరెస్టు

13 తులాల బంగారు ఆభరణాలు స్వాధీనం

చిలకలగూడ : చోరీలకు పాల్పడుతున్న బాలనేరస్తుడిని అదుపులోకి తీసుకున్న పోలీసులు అతడి నుంచి బంగారు ఆభరణాలు, నగదు స్వాధీనం చేసుకున్న ఘటన చిలకలగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. కాకినాడ ఏసువారివీధికి చెందిన దుర్గాప్రసాద్ అలియాస్ పండు (17) కుటుంబ సభ్యులతో కలిసి నగరానికి వలస వచ్చి వారాసిగూడలో ఉంటున్నాడు. జల్సాలకు అలవాటు పడిన అతను సులభంగా డబ్బులు సంపాదించేందుకుగాను చోరీలకు పాల్పడుతున్నాడు. ఈనెల 11న మధురానగర్‌కాలనీలోని మిరియాల లోకేష్‌కుమార్ ఇంట్లో దొంగతనానికి పాల్పడ్డాడు. చిలకలగూడ ఠాణా పరిధిలో మరో ఇంట్లో బంగారు ఆభరణాలు ఎత్తుకెళ్లాడు. చోరీ సొత్తును తన బంధువు శ్రీనివాసరావు అలియాస్ బుజ్జికి అమ్మి వచ్చిన డబ్బుతో జల్సాలు చేయసాగాడు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు ఈనెల 28న వారాసిగూడలో అనుమానాస్పదంగా సంచరిస్తున్న దుర్గాప్రసాద్‌ను అదుపులోకి తీసుకుని విచారించగా నేరాలు అంగీకరించాడు. గాంధీనగర్ ఠాణా పరిధిలో జోరీ కేసులో జ్యువైనల్ హోంలో శిక్ష అనుభవించినా అతని ప్రవర్తనలో మార్పురాలేదని పోలీసులు తెలిపారు. అతడి నుంచి 13 తులాల బంగారం, రూ.40వేల నగదు స్వాధీనం చేసుకున్నారు. చోరీ సొత్తును కొనుగోలు చేసిన శ్రీనివాసరావు మంగళవారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.

మహిళా ఇన్‌స్పెక్టర్‌కు ఫోన్ వేధింపులు

సాక్షి, సిటీబ్యూరో: నగర కమిషనరేట్ పరిధిలో పని చేస్తున్న ఓ మహిళా ఇన్‌స్పెక్టర్‌కు వేధింపులు తప్పలేదు. దీనిపై ఆమె సీసీఎస్ ఆధీనంలోని సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో మంగళవారం కేసు నమోదైంది. గతంలో నిఘా విభాగంలో పని చేసిన జి.లక్ష్మీ మాధవి ప్రస్తుతం దక్షిణ మండల మహిళా ఠాణా ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వర్తిస్తున్నారు. ఇంటర్‌నెట్ నుంచి ఆమె ఫోన్ నెంబర్ తెలుసుకున్న ఓ వ్యక్తి వేళకాని వేళల్లో ఫోన్ చేసి అభ్యంతరకరంగా మాట్లాడుతున్నాడు. దీనిపై లక్ష్మీ మాధ వి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న సైబర్ క్రైమ్ పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ప్రాథమిక ఆధారాలను బట్టి నిందితుడు మధ్యప్రదేశ్‌కు చెందిన వ్యక్తిగా గుర్తించారు. అతడిని పట్టుకునేందుకు ప్రయత్నాలు ప్రారంభించారు.

బోగస్ బ్యాంకు గ్యారంటీ కేసులో సూత్రధారి అరెస్టు

కోల్‌కతలో పట్టుకున్న సీసీఎస్ అధికారులు

సాక్షి, సిటీబ్యూరో: నగరానికి చెందిన ఓ సంస్థకు అవసరమైన బ్యాంకు గ్యారెంటీ సమకూరుస్తామని, బోగస్ లేఖ అందించి రూ.1.01 కోట్ల మోసానికి పాల్పడిన అంతరాష్ట్ర ముఠాకు చెందిన ప్రధాన సూత్రధారిని సీసీఎస్ పోలీసులు అరెస్టు చేశారు. ఈ గ్యాంగ్ 2012 నుంచి పరారీలో ఉందని డీసీపీ అవినాష్ మహంతి మంగళవారం తెలిపారు. అమీర్‌పేటలోని గ్రీన్‌ల్యాండ్స్‌కు చెందిన క్యోరీ ఒరెమెన్ కంపెనీ ఇండోనేషియా నుంచి స్టీమ్ కోల్‌ను దిగుమతి చేసుకుని వివిధ థర్మల్ పవర్ ప్లాంట్లతో పాటు పేపర్ మిల్స్‌కు సరఫరా చేసేది. 2010లో ఏపీ జెన్‌కో స్టీమ్ కోల్ సరఫరాదారుల నుంచి టెండర్లు ఆహ్వానించింది. నిబంధనల ప్రకారం టెండరు దాఖలు చేసే సంస్థ రూ.6,66,60,000 బ్యాంకు గ్యారెంటీ ఇవ్వాల్సి ఉంది. ఈ టెండర్‌లో పాల్గొనేందుకు ఆసక్తి చూపిన క్యోరీ ఒరెమెన్ కంపెనీ బ్యాంకు గ్యారెంటీ ఇచ్చే వారి కోసం అన్వేషించింది. ఈ నేపథ్యంలో వీరికి ముంబైకి చెందిన దీపక్ కుడేసియాతో పరిచయమైంది. తాను తన భాగస్వాములు గోవింద్ సల్గొంకర్, సుమీత్ అగర్వాల్ అనేక వ్యాపారాలు చేస్తున్నామంటూ నమ్మించిన దీపక్ అవసరమైన బ్యాంకు గ్యారెంటీ ఇస్తామని రూ.1.01 కోట్లకు ఒప్పందం కుదుర్చుకున్నాడు. దీంతో క్యోరీ ఒరెమెన్ కంపెనీ సంస్థ నాలుగు దఫాలుగా ఆ మొత్తాన్ని దీపక్ చెప్పిన బ్యాంకు ఖాతాల్లోకి జమ చేసింది. నగదు తీసుకున్న తర్వాత సైతం బ్యాంకు గ్యారెంటీ సమర్పించకపోవడంతో క్యోరీ ఒరెమెన్ కంపెనీ సంస్థ దీపక్‌పై ఒత్తిడి పెంచింది. దీంతో నిందితులు పశ్చిమ బెంగాల్ గస్లాలోని ఇండియన్ బ్యాంక్ బ్రాంచ్ జారీ చేసినట్లు గ్యారెంటీ లెటర్‌ను అందించారు. దీనిని సుమిత్ అగర్వాల్ తయారు చేశాడు. దీనిపై అనుమానం వచ్చిన నగర సంస్థ తన సిబ్బందిని అక్కడికి పంపి విచారించగా 'దీపక్ అండ్ కో' ఇచ్చిన గ్యారెంటీ లేఖ బోగస్‌దిగా తేలింది. దీంతో క్యోరీ ఒరెమెన్ కంపెనీ కంపెనీ 2012లో న్యాయస్థానాన్ని ఆశ్రయించింది. కోర్టు ఆదేశాల మేరకు కేసు నమోదు చేసుకున్న పంజగుట్ట పోలీసులు సీసీఎస్‌కు బదిలీ చేశారు. అప్పటి నుంచి ముగ్గురు నిందితులూ పరారీలో ఉన్నారు. కేసు దర్యాప్తు చేస్తున్న ఇన్‌స్పెక్టర్ కేఎం కిరణ్‌కుమార్ నేతృత్వంలోని బృందం గత వారం గోవింద్‌ను అరెస్టు చేసింది. అతడి వాంగ్మూలం ఆధారంగా సుమిత్ అగర్వాల్ కోల్‌కతాలో ఉన్నట్లు గుర్తించి అడిని అదుపులోకి తీసుకుంది. స్థానిక కోర్టులో హాజరుపరిచి పీటీ వారెంట్‌పై మంగళవారం సిటీకి తీసుకువచ్చి రిమాండ్‌కు తరలించారు.

'అక్షరం' మార్చి దోపిడీ!



- ఇంటర్‌నెట్‌లో పొంచి ఉన్న కొత్త తరహా మోసం
- ఈ-మెయిల్స్ ద్వారా సైబర్ నేరగాళ్ల ఎర
- ఇద్దరు డాక్టర్లకు రూ.10 లక్షల టోకరా

సాక్షి, హైదరాబాద్: లాటరీలు, బహుమతులు పేరుతో బుట్టలో వేయడం మొన్నటి స్టైల్... ప్రముఖ కంపెనీల్లో ఉద్యోగాలు, సెల్‌టవర్ల ఏర్పాటు పేరుతో ఎర వేయడం నిన్నటి పంథా... హ్యాకింగ్, స్ఫూఫింగ్ 'అక్షరాలు' మార్చి ఈ-మెయిల్స్ సృష్టించి అందినకాడికి దోచేయడం నేటి శైలి. ఈ-మెయిల్స్, ఎస్‌ఎంఎస్‌లే పెట్టుబడిగా ఆన్‌లైన్‌లో అందినకాడికి దండుకునే సైబర్ నేరగాళ్ల ఇటీవల 'అక్షరాలు మార్చి' దోచేస్తున్నారు. ఓ వ్యక్తి ఈ-మెయిల్ ఖాతాలను హ్యాక్ చేసి, అందులోని అంశాల ఆధారంగా ఆ వ్యక్తితో సంప్రదింపులు జరిపి, వారి వివరాలు గుర్తించడం ద్వారా అదును చూసి అవసరం ఉందంటూ వారి పరిచయస్తుల నుంచి రూ.లక్షల్లో స్వాహా చేస్తున్నారు. వీరి బారి నపడి రూ.10 లక్షలు నష్టపోయిన ఇద్దరు బాధితులు ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకున్న హైదరాబాద్ సెంట్రల్ క్రైమ్ స్టేషన్ (సీసీఎస్) ఆధీనంలోని సైబర్ క్రైమ్ ఠాణా అధికారులు దర్యాప్తు చేపట్టారు.

అకౌంట్ టేకోవర్ తరహాలో...

ఈ తరహాలోనే గతంలో అకౌంట్ టేకోవర్‌గా పిలిచే నేరాలు జరిగాయి. ఆ కేసుల్లో బాధితులు కేవలం వ్యాపార, ఆర్థిక సంస్థలకు చెందిన వారై ఉండేవారు. అయితే ఇటీవల వ్యక్తిగత ఈ-మెయిల్స్‌ను టార్గెట్‌గా చేసుకుని ఈ నేరగాళ్లు రెచ్చిపోతున్నారు. ఇందుకుగాను సైబర్ నేరగాళ్లు గ్రూపులుగా ఏర్పడి వీలైనన్ని ఈ-మెయిల్ ఐడీలను హ్యాక్ చేస్తున్నారు. అందులో ఉండే సంప్రదింపులతో పాటు వారి భాష శైలి, లావాదేవీలు, వీరి నుంచి ఈ-మెయిల్ అందుకున్న వారు స్పందించే విధానం తదితరాలను కొంతకాలం పాటు క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. ఆ తర్వాత అసలు అంకానికి తెర లేపుతున్నారు. ఈ నేరాలకు పాల్పడుతున్నది నైజీరియన్లుగా పోలీసులు అనుమానిస్తున్నారు.

హ్యాకింగ్ తరవాత స్ఫూఫింగ్...

హ్యాక్ చేసిన ఈ-మెయిల్‌ను అధ్యయనం చేయడం ద్వారా వారి వ్యవహారశైలిపై ఓ అవగాహనకు వచ్చిన తర్వాత స్ఫూఫింగ్‌కు దిగుతున్నారు. నిర్ణీత రుసుం తీసుకుని స్ఫూఫింగ్ సాఫ్ట్‌వేర్, సదుపాయాన్ని అందించే వెబ్‌సైట్లు ఇంటర్‌నెట్‌లో అనేకం ఉన్నాయి. వీటి సర్వర్లు విదేశాల్లో ఉండటం నేరగాళ్లకు కలిసి వస్తోంది. ఈ సైట్‌లోకి ఎంటరైన తరవాత సదరు వ్యక్తి ఈ-మెయిల్ ఐడీతో పాటు ఆ మెయిల్ అందుకోవాల్సిన వ్యక్తిది, రిసీవ్ చేసుకునేప్పుడు అతడి ఇన్‌బాక్స్‌లో ఏది కనిపించాలో దానిని పొందుపరుస్తారు. కొన్ని సందర్భాల్లో ఈ ఈ-మెయిల్‌లోని కొన్ని అక్షరాలు మార్చడం ద్వారా దాని ఐడీని పోలిన దానిని సృష్టిస్తున్నారు. దీని సాయంతో తాము ఇబ్బందుల్లో ఉన్నామని, అత్యవసరంగా కొంత నగదు కావాలంటూ వారి కాంటాక్ట్స్‌లో ఉన్న వారికి ఈ-మెయిల్ పంపిస్తూ ఓ బ్యాంకు ఖాతా వివరాలు అందిస్తున్నారు. దీనిని అందుకునే వారు అప్పటికే తమకు పరిచయం ఉన్న వారే పంపినట్లు భావిస్తున్నారు.

చిక్కకుండా ఉండేందు..

ఉత్తరాదిలోని మెట్రో నగరాల కేంద్రంగా ఈ వ్యవహారాలు సాగిస్తున్న నైజీరియన్లు పోలీసులకు ఆధారాలు చిక్కకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. అకౌంట్ టేకోవర్‌తో పాటు ఈ తరహా 'అక్షరాల'స్కామ్‌లో బ్యాంకు ఖాతాలు ఎంతో కీలకం కావడంతో వాటి కోసం ముంబై, ఢిల్లీలతో పాటు ఈశాన్య రాష్ట్రాల్లో కొందరు ఏజెంట్లను ఏర్పాటు చేసుకుంటున్నారు. తమ వ్యాపారానికి సహకరిస్తే ప్రతి లావాదేవీలోనూ కమీషన్ ఇస్తామంటూ ఎర వేస్తున్నారు. వీరికి ఎలాంటి అనుమానం రాకుండా ఉండేందుకు కొందరు రాజకీయ ప్రముఖుల నల్లధనాన్ని తాము వైట్ మనీగా మారుస్తామని, దాని కోసమే ఖాతాలంటూ నమ్మబలికి వారిని ఒప్పిస్తున్నారు. ఇలా చేయడం ద్వారా ఖాతాలు తెరిచిన వారికి, ఏజెంట్లకు మధ్య... ఏజెంట్లకు నైజీరియన్లకు మధ్య ఎలాంటి లింకు లేకపోవడంతో దొరకడం కష్టమవుతుంది.

డాక్టర్లను మంచారిలా...

ఈ పంథాలో సైబర్ నేరగాళ్లు సిటీకి చెందిన ఇద్దరు వైద్యులను వారి స్నేహితులు/పరిచయస్తుల పేరుతో రూ.10 లక్షలు టోకరా వేశారు. స్వప్న అనే వైద్యురాలి ఈ-మెయిల్ ఐడీ హ్యాక్ చేసిన నేరగాళ్లు స్ఫూఫింగ్ ద్వారా ఆమె పంపినట్లు స్నేహితుడైన మరో వైద్యుడికి ఈ-మెయిల్ చేశారు. అందులో తనకు అత్యవసరమని, కొంత మొత్తం కావాలంటూ కోరారు. దీనికి స్పందించిన స్నేహితుడు మూడు దఫాల్లో రూ.7 లక్షలు నేరగాళ్లు పేర్కొన్న బ్యాంకు ఖాతాలో వేశాడు. ఇది అసోంకు చెందిన ఖాతాగా గుర్తించిన పోలీసులు అందులో ఉన్న రూ.6 లక్షలు ఫ్రీజ్ చేశారు. అలాగే తార్నాక ప్రాంతానికి చెందిన మరో వైద్యుడు అజరయ్యకు కెనడాలోని తన బంధువు మాదిరిగా ఈ-మెయిల్ పంపారు. అందులో తన సోదరుడికి యాక్సిడెంట్ అయిందని, అత్యవసరంగా నగదు కావాలంటూ రెండు దఫాల్లో అజారయ్య నుంచి రూ.3 లక్షలు జమ చేయించుకున్నారు. ప్రస్తుతం సైబర్ క్రైమ్ పోలీసులు ఈ రెండు కేసులను దర్యాప్తు చేస్తున్నారు.

సరి చూసుకోకుంటే నష్టపోవాల్సిందే

ఇటీవల కాలంలో ఈ తరహా నేరాలు పెరిగిపోయాయి. ఈ తరహా నేరాల్లో నిందితులు చిక్కడం, నగదు రికవరీ కావడం కష్టసాధ్యం. వీటిని దృష్టిలో పెట్టుకుని ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలి. ఆర్థిక లావాదేవీల సందర్భంలో బ్యాంక్ ఖాతా మారిందంటూ కస్టమర్ పంపినట్లు, అత్యవసరంగా డబ్బు కావాలంటూ స్నేహితుడు ఇచ్చినట్లు మెయిల్ వస్తే కచ్చితంగా అనుమానించి వారిని నేరుగానో, ఫోన్ ద్వారానో సంప్రదించండి. అలా నిర్ధారించుకోకుండా నగదు లావాదేవీలు వద్దు. – సైబర్ క్రైమ్ అధికారి

బ్యాంక్ మేనేజర్‌పై కేసు

నల్లకుంట: ఓ జాతీయ బ్యాంకు సీనియర్ మేనేజర్‌పై నల్లకుంట పీఎస్‌లో కేసు నమోదైంది. ఎస్సై సైదులు తెలిపిన వివరాలు .. శంకరమఠం పద్మాకాలనీకి చెందిన రేణుషా కండ్ తిలక్‌నగర్ బ్యాంక్ ఆఫ్ బరోడాలో ప్రొబెషనరీ మేనేజర్‌గా పనిచేస్తున్నారు. ఈ నెల 22న బ్యాంకుల సమ్మె రోజు ఆమె విధులకు హాజరయ్యారు. మధ్యాహ్నం ఆమె భోజనం చేస్తుండగా లంచ్ రూములోకి వచ్చిన బ్యాంక్ హెడ్(సీనియర్ మేనేజర్) భాటియా ఆమె పట్ల అసభ్యంగా ప్రవర్తించాడు. దీనిపై బాధితురాలు రీజినల్ కార్యాలయంలో డీజీఎంకు ఫిర్యాదు చేయగా, ఉన్నతాధికారులు 24నఆమె స్టేట్‌మెంట్‌ను తీసుకున్నారు. ఇదిలా ఉండగా ఈ నెల 28న బ్యాంక్ ఆఫ్ బరోడా యూనియన్ నేతలు రేణుషాకండ్‌కు ఫోన్ చేసి రాజీ కుదుర్చుకోవాలని కోరారు. దీంతో తనకు న్యాయం జరగదని భావించిన బాధితురాలు సోమవారం రాత్రి నల్లకుంట పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

ఇనార్బిట్ మాల్‌పై కేసు నమోదు

గచ్చిబౌలి: ఐటీ కారిడార్‌లోని ఇనార్బిట్ మాల్‌పై మాదాపూర్ పీఎస్‌లో కేసు నమోదైంది. పార్కింగ్ వసూళ్లపై ఫిర్యాదు రావడంతో కేసు నమోదు చేసినట్లు సీఐ కళింగరావు తెలిపారు. ఇనార్బిట్ మాల్‌లో కారు ఐదు నిమిషాలు పార్కింగ్ చేసినందుకు రూ.30 వసూలు చేశారని అవినీతి నిరోధక సంస్థ కార్యకర్త విజయ్ గోపాల్ ఆగస్టు 25న మాదాపూర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు మాల్ మేనేజ్‌మెంట్, పార్కింగ్ నిర్వాహకులను విచారిస్తామన్నారు.

ట్రాన్స్‌పోర్ట్ కార్యాలయంలో చోరీ

హయత్‌నగర్: ట్రాన్స్‌పోర్ట్ కార్యాలయం తాళాలు పగలగొట్టి రూ.50వేల నగదు, ల్యాప్‌టాప్ ఎత్తుకెళ్లిన సంఘటన హయత్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.... వనస్థలిపురంకు చెందిన స్వామి తీర్థయ్య, సరోజ్ నాయర్ వార్డ్ అండ్ డీడ్ సమీపంలో ఆంధ్రా ఒరిస్సా ట్రాన్స్‌పోర్ట్ నిర్వహిస్తున్నారు. సోమవారం రాత్రి కార్యాలయానికి తాళాలు వేసి వెళ్లిన వారు ఉదయం వచ్చి చూడగా షట్టర్ తాళాలు పగలగొట్టి ఉన్నట్లు గుర్తించారు. కార్యాలయంలో ఉన్న రూ.50వేల నగదు, ల్యాప్‌టాప్, మానిటర్ కనిపించకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

సమష్టిగా డ్రగ్స్ నిర్మూలన


మాట్లాడుతున్న అకున్ సబర్వాల్

దుండిగల్: దేశంలో గతంలో ఎన్నడూ లేని విధంగా పెద్ద మొత్తంలో డ్రగ్స్ పట్టుబడ్డాయని, రాష్ట్రంలో డ్రగ్స్ సరఫరా చేస్తున్న 24 మందిపై కేసులు నమోదు చేసినట్లు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డైరెక్టర్ అకున్ సబర్వాల్ అన్నారు. దుండిగల్‌లోని మర్రి లక్ష్మణ్‌రెడ్డి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాలలో మంగళవారం యాంటీ డ్రగ్స్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రగ్స్ నిర్మూలనకు విద్యార్థులు ముందుకు రావాలన్నారు. తోటి విద్యార్థులు డ్రగ్స్ వాడుతున్నట్లు తెలిస్తే తల్లిదండ్రులతో పాటు యాజమాన్యం దృష్టికి తీసుకు రావాలన్నారు. నగరంలో 8 హ్యాబిటేషన్ సెంటర్లు ఉన్నాయని, దినికి తోడు ప్రభుత్వ హెల్ప్‌లైన్ సెంటర్‌లో కౌన్సెలింగ్ ఇస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మర్రి లక్ష్మణ్‌రెడ్డి, మర్రి రాజశేఖర్‌రెడ్డి, భాస్కరరెడ్డి, మానస, లక్ష్మీపతి, మగ్, డాక్టర్ రాధికా దేవి, శ్రీనివాస్‌రావు, మధు పాల్గొన్నారు.

మత్తు'మందుల' విక్రయం గుట్టురట్టు

సాక్షి, సిటీబ్యూరో: ఎలాంటి మందుల చీటీ లేకుండా మత్తు కలిగించే ఔషధాలను విక్రయిస్తున్న మెడికల్ షాప్‌పై పశ్చిమ మండల టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడి చేశారు. నిర్వాహకుడిని అదుపులోకి తీసుకుని డ్రగ్ ఇన్‌స్పెక్టర్‌కు అప్పగించినట్లు డీసీపీ బి.లింబారెడ్డి మంగళవారం తెలిపారు. మురాద్‌నగర్‌లోని శ్రీరామ్‌నగర్ కాలనీకి చెందిన మహ్మద్ సర్ఫరాజ్‌ఖాన్ మెహదీపట్నం ఎల్ఐసీ కాలనీలో 1998 నుంచి ఎస్‌ఎస్ మెడికల్స్ పేరుతో దుకాణం నిర్వహిస్తున్నాడు. ఇతడు ఎలాంటి మందుల చీటీ లేకుండా మత్తు కలిగించే కొన్ని ఔషధాలను విక్రయిస్తున్నట్లు సమాచారం అందడంతో వెస్ట్‌జోన్ టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ ఎల్.రాజావెంకటరెడ్డి నేతృత్వంలోని బృందం మంగళవారం దాడి చేసి ఖాన్‌ను అదుపులోకి తీసుకుంది. ఇతడి నుంచి మూడు రకాలైన ఔషధాలను స్వాధీనం చేసుకుంది. తదుపరి చర్యల నిమిత్తం ఖాన్‌తో పాటు స్వాధీనం చేసుకున్న సరుకును మెహదీపట్నం డివిజన్ డ్రగ్ ఇన్‌స్పెక్టర్‌కు అప్పగించింది.

ముస్లిం మ్యారేజ్ సర్టిఫికెట్లు సులభతరం

సాక్షి, సిటీబ్యూరో: ముస్లిం దంపతులకు మ్యారేజ్ సర్టిఫికెట్లు అంగించే ప్రక్రియను మరింత సులభతరం చేసినట్లు రాష్ట్ర నాజిరుల్ ఖజాత్ ఖాజీ ఇక్రాముల్లా అన్నారు. మంగళవారం నాంపల్లి హజ్ హౌస్‌లో నూతనంగా ఏర్పాటు చేసి కార్యాలయంలో మంగళవారం విలేకరులతో మాట్లాడారు. మ్యారేజ్ సర్టిఫికేట్ల కోసం వివిధ జిల్లాలు, నగరం నుంచి వచ్చే వారి సౌకర్యార్థం ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేశామన్నారు. పెళ్లి సందర్భంగా ఖాజీలు వధూవరుల వివరాలను తెలిపే పుస్తకం సియానామా (పెళ్లి పుస్తకం) ఇద్దరికీ ఇస్తారన్నారు. పెళ్లి అయిన జంటలు మ్యారేజ్ సర్టిఫికేట్ కోసం కార్యాలయంలో నేరుగా దరఖాస్తు చేసుకోవచ్చునన్నారు. దరఖాస్తుతో సియానామా పుస్తకం ఒరిజినల్, జిరాక్స్ కాపీ జత చేయాలని సూచించారు. తత్కాల్ ద్వారా దరఖాస్తు చేసుకునేవారు రూ. 300 చెల్లించాల్సి ఉంటుందని, మరుసటి రోజు సర్టిఫికేట్ ఇస్తామన్నారు. నార్మల్ కోసం దరఖాస్తు చేసుకున్నవారు రూ. 200 చెల్లించాల్సి ఉంటుందని, ఐదు రోజుల తర్వాత సర్టిఫికేట్ ఇస్తామన్నారు.

శిథిల భవనాల కూల్చివేత..

సాక్షి,సిటీబ్యూరో: నగరంలో వరసగా కురుస్తున్న భారీ వర్షాలతో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు ముందు జాగ్రత్తగా రెండు రోజుల్లో 12 శిథిల భవనాలు కూల్చివేయడంతో పాటు నాలాలపై ఆక్రమణలను జీహెచ్ఎంసీ తొలగించింది. ప్రస్తుత వర్షాకాల సీజన్‌లో జూన్ మాసం నుంచి ఇప్పటి వరకు వరకు 159 పురాతన, శిథిల భవనాలను కూల్చివేయడంతో పాటు నాలాలపై 19ఆక్రమణలను తొలగించారు. వీటితో పాటు 11పురాతన శిథిల భవనాలలో నివాసితులను ఖాళీ చేయించి సీల్‌వేశారు.

కుప్పకూలిన స్వాగత ద్వారం


ఫిలించాంబర్ వద్ద కుప్పకూలిన ఆర్చీ

బంజారాహిల్స్: ఫిలింనగర్ రోడ్ నెం. 1లోని శంకర్ విలాస్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన స్వాగత ద్వారం(ఆర్చి) మంగళవారం సాయంత్రం కురిసిన భారీ వర్షానికి కుప్పకూలింది. అదృష్టవశాత్తు ఆ సమయంలో అక్కడ ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పింది. ఒక్కసారిగా ఆర్చీ కుప్పకూలడంతో స్థానికులు భయభ్రాంతులకు గురయ్యారు. ఈ నెల 26న సినీ నటి మంచు లక్ష్మి సదరు ఆర్చీపై ట్విట్టర్ ద్వారా మంత్రి కేటీఆర్‌కు ఫిర్యాదు చేశారు. ఫిలింనగర్ రోడ్ నెం. 1లో అసలే ఇరుకుగా ఉన్న రోడ్లను స్వాగత ద్వారాలతో మరింత ఇరుకుగా మార్చారని రోడ్లు తవ్వడంతో ప్రమాదకరంగా మారాయని మంత్రికి ట్వీట్ చేసిన విషయం అన్ని పత్రికలు, చానెళ్లలోనూ ప్రసారమైంది. అయినా దీనిపై జీహెచ్ఎంసీ అధికారులు పట్టించుకోకపోవడం గమనార్హం. జోనల్ కమిషనర్ రఘు ప్రసాద్ కూలిన ఆర్చిని వెంటనే తొలగించాలని ఆదేశాలు జారీ చేశారు. జూబ్లీహిల్స్ పోలీసులు ఘటనా స్థలిలో పరిస్థితిని సమీక్షించారు. ఇదే ప్రాంతంలో నిర్మించిన మరో హోర్డింగ్‌ను జీహెచ్ఎంసీ సిబ్బంది తొలగించారు.

రిజిస్ట్రేషన్ చార్జీలు మినహాయించండి

ప్రభుత్వానికి హెచ్ఎండీఏ లేఖ

సాక్షి, సిటీబ్యూరో: ఉప్పల్ భగాయత్ రైతులకు రిజిస్ట్రేషన్ చార్జీలను ప్రభుత్వమే మినహాయించాలంటూ హైదరాబాద్ మహానగరాభివృద్ధి సంస్థ (హెచ్ఎండీఏ) లేఖ రాసింది. ఉప్పల్ భగాయత్ రైతులకు రిజిస్ట్రేషన్ చార్జీల రూపేణా దాదాపు రూ.35 కోట్ల భారం పడుతుందని, దీన్ని మినహాయించేలా రిజిస్ట్రేషన్ విభాగానికి ఆదేశాలివ్వాలని అభ్యర్థించారు. ఉప్పల్ భగాయత్‌లో ప్లాట్లను భూయజమానుల పేరిట రిజిస్ట్రేషన్ చేస్తామని హెచ్ఎండీఏ అధికారులు చెబుతున్నారు. జూలై పదో తేదీన ఉప్పల్‌లోని సర్వే ఆఫ్ ఇండియాలో 500కుపైగా ఉప్పల్ భగాయత్ రైతులకు మంత్రి కేటీఆర్ చేతుల మీదుగా ప్లాట్ల పత్రాలు పంపిణీ చేసిన సంగతి తెలిసిందే.



అలసిన మోముపై.. నవ్వుల వెలుగు..

ఉదయం పని దొరుకుతుందో లేదోనని అడ్డా మీద నిలుచుని ఆందోళన చెందే శ్రమజీవులు వీరు.. దొరికిన పని పూర్తయ్యాక సాయంత్రం డబ్బులు చేతిలో పడతాయని అందరిలో ఆనందం.. స్వచ్ఛమైన నవ్వుల్లో అలసటను మరిచిపోయి ఇలా ఇంటిదారి పట్టారు. మంగళవారం మాదాపూర్‌లోని రహేజా ఐటీ పార్క్ వద్ద కనిపించిందీ దృశ్యం. - ఫొటో: ఎన్.రాజేష్‌రెడ్డి





సుందరం.. సుమధురం..

వినాయక నిమజ్జనోత్సవాన్ని పురస్కరించుకుని ట్యాంక్‌బండ్ రంగురంగుల విద్యుత్‌ద్దీపాల కాంతుల్లో మెరిపోతోంది. హుస్సేన్‌సాగర్‌లోని బుద్ధవిగ్రహం చుట్టూ పెట్టిన ఎల్‌ఈడీ లైట్లు కొత్త శోభను తెచ్చాయి. సాగర్ జలాల్లో ఆ వెలుగుల మిలమిలలను తిలకించి సందర్శకులు మైమరచిపోతున్నారు.



‘ఆకృతి’ అదిరె..

సోమాజిగూడ: వైవిధ్యమైన దుస్తులు, బ్యాగులు, జ్యుయలరీ వంటి మహిళా ఉత్పత్తులను నగరవాసులకు పరిచయం చేసే ఆకృతి ఎలైట్ ఎగ్జిబిషన్ ప్రారంభమైంది. తాజ్‌డెక్కన్ హోటల్‌లో ఏర్పాటు చేసిన ఈ ప్రదర్శనను మంగళవారం వర్ధమాన నటి అతిథిదాస్ ప్రారంభించింది. మూడు రోజులపాటు ఈ ఎగ్జిబిషన్ కొనసాగుతుందని నిర్వాహకురాలు శశి నహతా తెలిపారు.







తడిసి.. మురిసి..

నగరంలో మంగళవారం అనుకోని పరిస్థితి.. ఎండావానా కలిసి సిటీజనులను పరుగులు పెట్టించాయి. ఎండ కాస్తుందని బయటకు వెళ్లినవారిని వర్షం తడిపేసింది. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఇదే పరిస్థితి కొనసాగింది.



A Story Of Gay

అంజలి లామాతో.. చిట్‌చాట్

థర్డ్ జెండర్ ర్యాంప్ థండర్

సిటీలో నిర్వహించిన ఓ ర్యాంప్ షోలో హొయలొలికించిన మోడల్‌ని చూసి.. ‘వావ్... లుకింగ్ హాట్... స్టైలిష్... పర్ఫెక్ట్ వాక్...’ అంటూ ఫ్యాషన్‌ప్రియులు ప్రశంసల జల్లు కురిపించారు. ‘ఎవరీ అమ్మాయి? ఎప్పుడూ చూడలేదు’ అంటూ చర్చించుకున్నారు. అయితే ఆమె భారతీయ ఫ్యాషన్ వేదికపై అడుగుపెట్టిన తొలి ‘గే’ మోడల్ అని నిర్వాహకులతో పాటు అతికొద్ది మందికి మాత్రమే తెలుసు. ప్రపంచం రెండుగా చీలిపోయి సమాన హక్కుల కోసం పోరాడుతుంటే.. ‘మూడో’ ప్రపంచం నుంచి వచ్చిన ఈ వండర్ మోడల్ పేరు అంజలి లామా. ఇటీవల నగరంలో జరిగిన ఫ్యాషన్ షోలో పాల్గొంది. ఈ సందర్భంగా ‘సాక్షి’తో ప్రత్యేకంగా ముచ్చటించింది. ఆ విశేషాలు అంజలి మాటల్లోనే..

– సాక్షి, సిటీబ్యూరో

ఫిబ్రవరిలో ముంబైలో జరిగిన లాక్మె ఫ్యాషన్ వీక్‌లో తొలిసారి ర్యాంప్‌వాక్ చేసిన ట్రాన్స్‌జెండర్ అంజలి లామా(32). ఇండియన్ ర్యాంప్‌పై తొలి ట్రాన్స్‌జెండర్‌గా సెన్సేషన్ సృష్టించిన ఈ నేపాలీ.. ఒకప్పుడు అబ్బాయి. పేరు నవీన్. అబ్బాయి నుంచి అందాల లేడీగా రూపాంతరం చెందిన అంజలి.. సిటీ డిజైనర్ శిల్పారెడ్డి నిర్వహించిన షో కోసం నగరానికి వచ్చారు. ఈ సందర్భంగా ఆమె లాక్మె అనుభవాలను ‘సాక్షి’తో పంచుకున్నారు. ఆ విశేషాలు ఆమె మాటల్లోనే...

కుటుంబం తరిమేసింది..

నేపాల్ నువాకట్‌లోని రైతు కుటుంబంలో పుట్టాను. చిన్నప్పటి నుంచి నా ప్రవర్తన, ఆలోచనలు తేడాగా ఉండేవి. అమ్మతో ఎక్కువ దగ్గరితనం ఉండేది. ఫ్రెండ్స్ అంతా అమ్మాయిలే.. వాళ్లతో ఉంటేనే సౌకర్యంగా ఉండేది. అలా అలా అమ్మాయిలా మారిపోయాను. 20 ఏళ్ల వయసులో నేను తేడా అని గుర్తించాను. దాంతో అందరూ వింతగా చూడడం మొదలైంది. మాది బాగా సంప్రదాయ కుటుంబం. నీలాంటి వాళ్లు మా ఇంట్లో ఎవరూ లేరంటూ తిట్టేవారు. చివరకు నా ప్రవర్తనతో తలెత్తుకోలేకపోతున్నామంటూ కుటుంబం తరిమేసింది.

గ్లామర్ ఫీల్డ్ పొమ్మంది..

చిన్నతనం నుంచి మోడలింగ్ అంటే చాలా ఇష్టం. నాకు ఇష్టమైన మోడల్ బ్రెజిల్‌కు చెందిన ఆండ్రియానా లిమా. ఓ స్వచ్ఛంద సంస్థ సహకారంతో ఖాట్మాండులో మోడలింగ్ కోర్సు పూర్తి చేశాను. ఒక మేగజైన్ కవర్ పేజీ కోసం ఏర్పాటు చేసిన ఫొటో షూట్‌తో.. నా గ్లామర్ జీవితం ప్రారంభమైంది. అయితే అడుగడుగునా ఎదురుదెబ్బలు తగిలాయి. ట్రాన్స్‌జెండర్ అనే కారణంతో గ్లామర్ ప్రపంచం నన్ను తిరస్కరించింది. చాలా ఏడ్చాను.. కానీ వదిలిపెట్టలేదు. నాపై నాకున్న నమ్మకంతో ముందడుగేసి ప్రతిష్టాత్మకమైన లాక్మె ఫ్యాషన్ వీక్ వరకు వెళ్లాను. ఇక్కడ టాప్ డిజైనర్లు అందరూ నన్ను ఎంచుకున్నారంటే.. అది నిజంగా నా అదృష్టం.

అమ్మాయిగా మారా..

మోడలింగ్‌ను సీరియస్‌గా తీసుకున్నాక... 2010లో అమ్మాయిగా మారేందుకు ఆపరేషన్లు చేయించుకున్నాను. బ్యాంకాక్‌లో నిర్వహించిన ఈ ఆపరేషన్‌ల ఖర్చులకు నేను అప్పటి వరకు సంపాదించిన మొత్తంతో పాటు ఓ ఎన్‌జీఓ సహకారం కూడా తీసుకున్నాను.

ఫిట్‌నెస్ కోసం..

ఆహారం మితంగా తీసుకొని, తగిన మోతాదులో నీళ్లు తాగుతాను. లాక్మె ఫ్యాషన్ వీక్‌లో ఎంపికైన తర్వాత జిమ్‌కు వెళ్లడం ప్రారంభించాను. నా సలహా ఒక్కటే... మన శరీరతత్వాన్ని తెలుసుకొని, దానికి తగ్గ పని చెప్పాలి. మన మీద మనకు నమ్మకం ఉండాలి. నేచురల్‌గా, సింపుల్‌గా ఉండాలి.

ప్రేమ, పెళ్లి అవసరమే..

యుక్త వయసులో ఉండగా ఒకరిద్దరు అబ్బాయిల మీద ఇష్టం కలిగింది. కానీ చెప్పాలంటే భయం వేసేది. ఇప్పుడు భయం లేకపోయినా ఆ ఆలోచన లేదు. ప్రేమ, పెళ్లి ప్రతి మనిషికి అవసరమే. అయితే ప్రస్తుతం మోడలింగ్ రంగంపైనే నా దృష్టి. ఇక్కడ సుస్థిర స్థానం ఏర్పరచుకోవడానికి చాలా కష్టపడాలి. నిజానికి 2009లో నాకు తొలి అవకాశం వచ్చినప్పటితో పోలిస్తే ఇప్పుడు నేను చాలా హ్యాపీ. జెండర్, ఇంగ్లిష్ బాగా రాకపోవడంతో సమస్యలు ఎదుర్కొన్నాను. ఏదేమైనా మీడియాలో తరచూ రావడంతో ఇప్పుడిప్పుడే నా కుటుంబం నన్ను ఆదరిస్తోంది.

కామెడీ పీస్‌లం కాదు

ట్రాన్స్‌జెండర్ కమ్యూనిటీ ఎల్‌జీబీటీ (లెస్బియన్, గే, బైసెక్సువల్ అండ్ ట్రాన్స్‌జెండర్) హక్కులపై ఎవరికీ పట్టింపు లేదు. మమ్మల్ని ఈ సమాజం అంగీకరించడం చాలా కష్టం. అయినా ఎన్నో కష్టనష్టాలకోర్చి ఈ స్థాయికి వచ్చాను. నాతోటి వారిలో స్ఫూర్తి కలిగించడం నా బాధ్యత. నాకు నటన, డ్యాన్సులు రావు. కాబట్టి సినిమాలు నా తర్వాతి గమ్యం కాదు. అయితే ట్రాన్స్‌జెండర్‌కు సంబంధించి మంచి సందేశమిచ్చే ఏదైనా మూవీ చాన్స్ వస్తే చేస్తాను. హిందీ సినిమాల్లో ట్రాన్స్‌జెండర్‌లను ఎలా చూపిస్తున్నారో మీకు తెలిసిందే కదా! కేవలం కామెడీ కోసం మా మనోభావాలతో ఆడుకుంటున్నారు. అందరూ తమను కించపరుస్తున్నారని, మా సమాజం నాలుగ్గోడల మధ్య నలిగిపోతోంది.







ఫ్యాషన్ జోష్..

ఉత్సాహం ఉరకలేసింది..

ఆనందం అంబరాన్నంటింది.. ఫ్రెషర్స్‌కు స్వాగతం పలుకుతూ పంజగుట్టలోని హ్యామ్‌స్టెక్ ఫ్యాషన్ ఇనిస్టిట్యూట్ విద్యార్థులు చేసిన సందడి జోష్‌గా సాగింది. మంగళవారం సోమాజిగూడ పార్క్ హోటల్‌లో విద్యార్థులు ఫ్రెషర్స్ పార్టీ నిర్వహించారు. ఇందులో జూనియర్స్, సీనియర్స్ అంతా కలిసి సందడి చేశారు. డ్యాన్స్, ఫ్యాషన్‌షో, ఆటపాటలతో హోరెత్తించారు. వీరికి సెంటర్ మేనేజర్ స్వప్న విజయ్, ఫ్యాకల్టీ జత కలిశారు.

- సోమాజిగూడ





నీడను గుర్తించండి

పక్కన ఇచ్చిన 4 నీడల్లో రంగులలో ఉన్న కుందేలు నీడ ఏదో గుర్తించండి



గుర్తించండి

కింద ఇచ్చిన బొమ్మల పేర్లు పజిల్‌లో ఎక్కడ ఉన్నాయో గుర్తించండి

car	h	o	m	e	a	b
lip	m	y	p	p	r	q
worm	r	o	i	a	s	y
yoyo	o	y	l	n	s	u
home	w	o	t	d	u	i
panda	c	a	r	a	e	f

దారి కనుక్కోండి

మధ్యలో ఉన్న వంకాయ, ఉల్లిగడ్డ, బీరకాయ దగ్గరికి బయటి నుంచి టమాటా వెళ్లాలి. వెళ్లే దారి చూపండి.



నాన్నా చెప్పవా?

పేరుపెట్టి పిలిస్తే పందులు స్పందిస్తాయా?



మనుషులను పక్కన పెడితే, మిగతా జంతువులలోకి చింపాంజీలు చాలా తెలివైనవి. ఇక ఆ తరువాత మూడు స్థానాలనూ వరుసగా డాల్ఫిన్లు, ఏనుగులు, పందులు ఆక్రమిస్తాయి. అంటే తెలివైన జంతువుల్లో పందులది నాలుగో స్థానమన్న మాట. మనం పెంచుకునే జంతువులకు గాని, మనకు తరచూ ఎదురయ్యే జంతువులకిగానీ మనం ఏదన్నా పేరు పెట్టి పిలవడం మొదలుపెడితే దానిని అర్థం చేసుకోడానికి, అంటే అది 'తన పేరే' అని తెలుసుకోవడానికి ఒక్కో జంతువుకీ ఒక్కో సమయం పడుతుంది. ఆవులు, గేదెలు, మేకలు, ఎలుకలు, కుక్కలు, పిల్లులు, గుర్రాల వంటి ఎన్నో జంతువులు ...మనమేదైనా పేరు పెట్టి పిలిస్తే చక్కగా స్పందిస్తాయి. ఆఖరికి కొన్ని పక్షులు కూడా తమకుపెట్టిన పేరుని అర్థం చేసుకోగల్గుతాయి. అయితే దీనిని గుర్తించడానికి కొన్ని జంతువులు కేవలం కొన్ని వారాల సమయమే తీసుకుంటే మరికొన్ని జంతువులు కొన్ని నెలల సమయాన్ని తీసుకుంటాయి. అంతే తేడా. మనం పెంచుకునే పందికి గాని, రోజూ మన ఇంటి ముందు నుంచి పోయే పందికిగాని ఓ పేరుని పెట్టి పిలవడం మొదలు పెడితే కేవలం రెండు–మూడు వారాలలోనే దానికి ఆ విషయం అర్థమవుతుంది. మన పిలుపుకి, మాటలకి తగినట్లుగా అది స్పందించడం కూడా మొదలుపెడుతుంది. కుక్కలు తమ 'పేరుని' గుర్తించడానికి సాధారణంగా నెల రోజులకుపైగా సమయాన్ని తీసుకుంటాయి. వాటితో పోలిస్తే ఈ విషయంలో పందులు చాలా తెలివైనవని చెప్పవచ్చు. అన్నట్లు మనుషులకు ఎంతో అవసరమైన ఇన్సులిన్‌తో సహా, 40 రకాలకు పైగా మందుల తయారీకి పందులు ఉపయోగపడుతున్నాయి. ఆఖరికి, పాడైన మనిషి గుండె తాలూకు కవాటాలకు బదులుగా పందుల గుండె కవాటాలను అమర్చేందుకూ వీలవుతుంది.

మీకు తెలుసా?



మోటార్ సైకిల్ హెల్మెట్‌ను ఒక న్యూరోసర్జన్ కనుగొన్నాడు



ఇండోనేషియాలో నీలిరంగు లావాను వెదజల్లే అగ్నిపర్వతం ఉంది

హోండా 1949లో తన మొదటి మోటార్ సైకిల్‌ను ఉత్పత్తి చేసింది. 15 సంవత్సరాలకే ఉత్పత్తుల్లో ప్రపంచ నెం.1 స్థాయికి చేరుకుంది




కింది రెండు బొమ్మల మధ్య ఉన్న 6 తేడాలను గుర్తించండి





కనుక్కోండి


పక్కన ఉన్న బొమ్మల్లో ఒకేలా ఉన్న రెండు బొమ్మలను కనుక్కోండి.



రంగులు వేయండి



కింద ఇచ్చిన కోతి బొమ్మను పక్కన ఉన్న ఖాళీ గళ్లలో గీసి రంగులు వేయండి



వైభవంగా వినాయక ఉత్సవాలు



ఘట్‌కేసర్‌టౌన్‌లో పూజల్లో పాల్గొన్న భక్తులు

కీసర : నియోజకవర్గ పరిధిలోని వివిధ గ్రామాల్లో వినాయచవితి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి.ఆయా ప్రాంతాల్లో నెలకొల్పిన వినాయక మండపాల వద్ద ఐదో రోజు గణనాథులకు భక్తులు పూజలు నిర్వహించారు. మంగళవారం మండలపాల వద్ద నిర్వహించిన పూజా కార్యక్రమాలు, అన్నదాన కార్యక్రమాల్లో సర్పంచ్‌లు చంద్రారెడ్డి, అనురాధ, జ్యోతిసురేష్, అనిల్, తదితరలు పాల్గొన్నారు.



దమ్మాయిగూడలో గణనాధునికి పూజలు



ఘట్‌కేసర్‌లో జేసీబీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అన్నదానం



జగద్గిరిగుట్టలో పూజలు చేస్తున్న భక్తులు



బ్యాంక్ కాలనీ గణేష్ మండపం వద్ద పూజలు



కేఎంజీ కాలనీ తులసి రెసిడెన్సీలో పూజలు



పూడూర్ ఫ్రెండ్స్ యూత్ లడ్డూ కైవసం చేసుకున్న సత్తిరెడ్డి



తెలంగాణ లారీ డ్రైవర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..



బాచుపల్లి ఎస్సీకాలనీలో సర్పంచ్ పాండుకు సన్మానం



పూజల్లో పాల్గొన్న శ్రీనివాస్‌గౌడ్‌కు సన్మానం..



నాగారం ఎస్సీనగర్ కాలనీలో గణనాధుడికి పూజలు



షిర్డీ హిల్స్‌లో పూజలు చేస్తున్న శ్రావణ్, బస్వంత్‌రెడ్డి, రాజు, సాయి



మూసాపేటలో పూజలు చేస్తున్న చిన్నారి శ్రీవర్ష







కూకట్‌పల్లి వీఎన్ఆర్ ఎన్‌క్లేవ్‌లో..



రంగారెడ్డినగర్‌లో పూజల్లో పాల్గొన్న భక్తులు

శుద్ధజలంతోనే ఆరోగ్యం

లింగాపూర్‌లో వాటర్‌ ప్లాంట్‌ ప్రారంభం


వాటర్‌ ప్లాంట్‌ ప్రారంభిస్తున్న బేయర్‌ సంస్థ దక్షిణాసియా ప్రతినిధి రిచర్డ్‌ ఎవాల్డ్‌ వాండర్‌ మార్వే

మేడ్చల్‌రూరల్‌ : శుద్ధజలంతోనే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని, స్వచ్ఛంద సంస్థలు సేవా కార్యక్రమాలు చేపట్టడం ఎంతో అవసరమని బేయర్‌ సంస్థ దక్షిణాసియా ప్రతినిధి రిచర్డ్‌ ఎవాల్డ్‌ వాండర్‌ మార్వే అన్నారు. మండలంలోని డబిల్‌పూర్‌ పంచాయతీ అనుబంధ లింగాపూర్‌లో బేయర్‌, టీబీ అలర్ట్‌ ఇండియా సంస్థలు రూ.7లక్షల నిధులతో గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల ఆవరణలో గార్డెన్‌, ఆర్వో వా టర్‌ ప్లాంట్‌లను సర్పంచ్‌ రాజమల్లారెడ్డితో కలిసి ప్రారంభించారు. గ్రామస్తులు వాటర్‌ ప్లాంట్‌ను సద్వినియోగం చేసుకుని మినరల్‌ వాటర్‌ తాగి ఆరోగ్యంగా ఉండాలని రిచర్డ్‌ ఎవాల్డ్‌ వాండర్‌ మార్వే కోరారు. బేయర్‌ ఆధ్వర్యంలో శ్రీరంగవరం పరిధిలోని ఏర్పాటు చేసిన ప్యాడ్‌ యూనిట్‌ను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. బేయర్‌ దత్తత తీసుకున్న గ్రామాల్లో అన్ని వసతులు కల్పించి వాటి అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. అనంతరం సర్పంచ్‌ రాజమల్లారెడ్డి మాట్లాడుతూ బేయర్‌ సంస్థ తమ గ్రామాలను దత్తత తీసుకుని అన్ని విధాలా అభివృద్ధి చేపట్టడం సంతోషంగా ఉందని కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్‌ కమిటీ చైర్మన్‌ సత్యనారాయణ, జిల్లా గ్రంథాలయాల చైర్మన్‌ భాస్కర్‌ యాదవ్‌, పీఏ సీఎస్‌ చైర్మన్‌ శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీడీఓ దేవసహాయం, తహసీల్దార్‌ విష్ణువర్ధన్‌రెడ్డి, టీఆర్‌ఎస్‌ మండల ప్రధాన కార్యదర్శి భాగ్యారెడ్డి, జిల్లా సర్పంచ్‌ల సంఘం ఉపాధ్యక్షులు నరేందర్‌రెడ్డి, అశోక్‌, సుశీల్‌కుమార్‌ కౌశిక్‌ , సీఎస్‌ఆర్‌ జోషి, రేణితా, వార్డు సభ్యులు, నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

దేవరయాంజాల్‌లో హరితహారం



శామీర్‌పేట్‌ : ప్రతి ఒక్కరూ కనీసం 6 నుంచి 8 మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడటంతో పాటు హరితహారంలో భాగస్వాములు కావాలని దేవరయాంజాల్‌ సర్పంచి శ్రీనివాస్‌ముదిరాజ్‌ అన్నారు. శామీర్‌పేట్‌ మండలం దేవరయాంజాల్‌లో మంగళవారం హరితహారం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు సునీత, పద్మా గౌరి, పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

సామాజిక సేవలోనే నిజమైన తృప్తి

ఘట్‌కేసర్‌ : మండలంలోని అవుశాపూర్‌ ఉప సర్పంచ్‌, టీఆర్‌ఎస్‌ మండల నాయకుడు ఏనుగు సుదర్శన్‌రెడ్డి నారపల్లిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి 10 పడకలను మంగళవారం విరాళంగా అందచేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక సేవలోనే నిజమైన తృప్తి ఉందన్నారు. ప్రతి ఒక్కరూ తమ సంపాదనలో కొంతభాగం సామాజిక సేవ కార్యక్రమాలకు వినియోగించాలన్నారు. ఆసుపత్రిలో పడకలు లేకపోవడంతో రోగులు ఇబ్బందులు పడుతున్నారనే విషయం తెలియడంతో వారికి 10 పడకలను అందచేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి సతీష్‌చందర్‌, ఎంపీటీసీ రమేష్‌, ఉపసర్పంచ్‌ సుర్వీరవికుమార్‌, టీఆర్‌ఎస్‌ మైనారిటీ సెల్‌ మండలాధ్యక్షుడు షబ్బీర్‌ఖాన్‌, మండల నాయకుడు కుమార్‌,మాజీ ఉపసర్పంచ్‌ పాండు, అయోధ్య, అబ్బాస్‌, నరేందర్‌రెడ్డి, జ్ఞానేశ్వర్‌,ఇస్మాయిల్‌, అబ్బాస్‌, ఎండీ గబ్బార్‌, అబ్బాస్‌ అలీ తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలపై అందరికీ అవగాహన

మేడ్చల్‌రూరల్‌ : మండలంలోని డబిల్‌పూర్‌లో మంగళవారం 1098 చైల్డ్‌ లైన్‌ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బాల్య వివాహాల వల్ల అనర్థా లు, బాలకార్మికుల నిర్మూలన, చిన్నారుల సంరక్షణపై అంగన్‌వాడీ టీచర్లకు అవగాహన కల్పించారు. 1098 చైల్డ్‌లైన్‌ చిన్నారుల కోసం చేపడుతున్న కార్యక్రమాలను వివరించి, చైల్డ్‌లైన్‌ సహాయం పొందాలని కోరారు. చైల్డ్‌లైన్‌ అధికారి సంతోష్‌, ఐసీడీఎస్‌ సూపర్‌వైజర్‌ లక్ష్మిబాయి, అంగన్‌వాడీలో పాల్గొన్నారు.

గంజాయి విక్రయదారుల రిమాండ్‌

ఘట్‌కేసర్‌ టౌన్‌ : గంజాయిని విక్రయిస్తున్న ఇద్దరిని రిమాండ్‌ చేసిన సంఘటన ఘట్‌కేసర్‌ ఎక్సైజ్‌ పోలీస్‌ స్టేషన్‌ పరిధిలో మంగళవారం చోటుచేసుకుంది. ఘ ట్‌కేసర్‌ ఎక్సైజ్‌ సీఐ మల్లయ్య వివరాల ప్రకారం.. ఘట్‌కేసర్‌ ఎక్సైజ్‌ పోలీస్‌స్టేషన్‌ పరిధిలోని అహ్మద్‌గూడలో గంజాయి విక్రయాలు జరుగుతున్నాయన్న సమా చారంతో దాడి చేసి సావంకర్‌ అనీల్‌కుమార్‌ను అరెస్టు చేసిన అతని దగ్గరి నుంచి 140 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నామన్నారు. అనంతరం అతనిచ్చిన సమాచారం మేరకు దూళిపేట్‌ మంగల్‌హాట్‌లో దాడి చేసి రహన్‌సింగ్‌ను అరెస్టు చే సిన అతని దగ్గరి నుంచి 2.205 కిలోల గంజాయిని, హోం డా యాక్టీవాను స్వాధీనం చేసుకొని ఇద్దరిని రిమాండ్‌కు తరలించామన్నారు. ఘట్‌కేసర్‌ ఎక్సైజ్‌ సీఐ మల్లయ్య , ఎస్సై వేణుకుమార్‌ ఇతర సిబ్బంది ఉన్నారు.

నిమజ్జన నిమిత్తం క్రేన్‌ ఏర్పాటు

ఘట్‌కేసర్‌ : ఏదులాబాద్‌లోని లక్ష్మీనారాయణ చెరువు వద్ద వినాయకుల నిమజ్జనం కోసం క్రేన్‌ను ఏర్పాటు చేసినట్లు తహసీల్దారు రాజేశ్వర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం చెరువు వద్ద నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించారు. గతంలో 9 రోజుల్లో వచ్చే క్రేన్‌ ఈసారి ఐదు రోజుల నుంచే ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నిమజ్జనానికి ఎలాంటి ఆటంకం కలగకుండా చూడాలని కోరారు. తొందరగా క్రేన్‌ను ఏర్పాటు చేయడంలో సహక రించినందుకు తహసీల్దార్‌కు ఏదులాబాద్‌ సర్పంచ్‌ మూసీ శంకరన్న కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సీఐ ప్రకాష్‌, గ్రామస్తులు పాల్గొన్నారు.

అక్రమ వెంచర్‌లపై కొరడా


తూంకుంటలో అక్రమ వెంచర్‌ పనులను అడ్డుకుంటున్న గ్రామ పంచాయతీ సిబ్బంది

శామీర్‌పేట్‌ : గ్రామ పంచాయతీ అనుమతి లేకుండా అక్రమ వెంచర్‌లు, లేఅవుట్‌లో చేస్తే కఠిన చర్యలు తప్పవని తూంకుంట సర్పంచ్‌ ఎద్దు నాగేశ్‌ యాదవ్‌, కార్యదర్శి విజయ్‌కుమార్‌లు హెచ్చరికలు జారీ చేశారు. మంగళవారం తూంకుంటలో సర్వే నంబర్‌ 353లో అక్రమలే అవుట్‌ను గుర్తించిన గ్రామ పంచాయతీ సిబ్బంది సంఘ టన స్థలానికి వెళ్లి అక్రమలే అవుట్‌ పనులను అడ్డుకున్నారు. ఈసందర్భంగా సర్పంచ్‌ మాట్లాడుతూ తూంకుంట గ్రామ పరిధిలో 353లో సుమారు 3 ఎకరాల్లో వెంచర్‌ చేస్తున్న అక్రమ లే ఔట్లు సర్పంచ్‌, కార్యదర్శి ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ సిబ్బంది డిమాలేషన్‌ నిర్వహించామన్నారు. అంతాయిపల్లి గ్రామ పరిధిలో గల ఎస్‌ ఎస్‌ఆర్‌ లే అవుట్‌ను గతంలో డిమాలేషన్‌ చేసిన విషయం విదితమే. కాగా అం దులో మళ్లీ పనులు జరుగుతున్నాయని సమాచారం ఉందన్నారు. పూర్తి స్థాయిలో స మాచారం తీసుకుని రానున్న రెం డు మూడురోజుల్లో డిమాలేషన్‌ చేస్తామన్నారు. తూంకుంట గ్రామ పంచాయతీ పరిధిలో ఎలాంటి అక్రమ నిర్మాణాలు చేపట్టిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వార్డు సభ్యులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బాలిక అదృశ్యం : కేసు నమోదు


నాగలక్ష్మి(ఫైల్‌)

మేడ్చల్‌ : వివాహానికి వచ్చిన బాలిక అదృశ్యమైంది. ఎల్లంపేట్‌ గ్రామానికి చెందిన నాగలక్ష్మి(14) తమ బంధువుల పెళ్లి కోసం తన తల్లితో కలిసి వెళ్లింది. సో మవారం సాయంత్రం నూతన బట్టలు తీసుకుని ఎవరికి చెప్పకుండా ఇంటినుంచి వెళ్లి పోయింది. దీంతో ఆమె కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో మేడ్చల్‌ పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు.

శాంతియుతంగా నిర్వహిద్దాం

ఘట్‌కేసర్‌ : పండుగలు శాంతియుత వాతావరణంలో నిర్వహించుకోవాలని సీఐ జగన్నాథ్‌రెడ్డి అన్నారు. నారపల్లి గ్రామ పంచాయతీ వద్ద మంగళవారం శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. పండుగలను ఉత్సవంగా జరుపుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎస్సై కిషన్‌నాయక్‌, సర్పంచ్‌శేషరావుజాదవ్‌, ఉపసర్పంచ్‌ సుర్వీరవికుమార్‌, ఎంపీటీసీ పల్లె మాధవి, వార్డుసభ్యులు మహమ్మద్‌ అక్రం, శ్రీనివాస్‌, అంజనేయులు,శ్రీరాములు,రామారావు పాల్గొన్నారు.

తూప్రాన్‌కు బస్సు నడపాలని విద్యార్థుల ధర్నా


డిపో వద్ద రాస్తారోకో చేస్తున్న విద్యార్థులు

మేడ్చల్‌ : మేడ్చల్‌ నుంచి మెదక్‌ జిల్లా తూప్రాన్‌కు ప్రతి సాయంత్రం 5 గంటలకు బస్సు నడపాలని డిమాండ్‌ చేశారు. మంగళవారం మేడ్చల్‌లో విద్యార్థులు జాతీయ రహదారిపై ర్యాలీ నిర్వహించి రాస్తారోకో చేశారు. ఈసందర్భంగా ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు మాట్లాడుతూ తూప్రాన్‌కు బస్సు నడపాలని మేడ్చల్‌ డీఎంకు పలుమార్లు విన్నవించినా ఆయన బాధ్యతారాహితంగా వ్యవహరిస్తూ విద్యార్థుల సమస్యను పట్టించుకోవడంలేదని ఆరోపిం చారు. ఇప్పటికైనా డీఎం స్పందించకపోతే రవాణ శాఖ కమిషనర్‌ను కలిసి సమస్య వివరిస్తామన్నారు. విద్యార్థులు ఉదయన్నే జాతీయ రహదారిపై ఉన్న ఐటిఐ నుంచి ర్యాలీగా వచ్చి డిపో వద్ద జాతీయ రహదారిపై బైఠాయించి రాస్తారోకో నిర్వహించి తమ నిరసనను తెలియజేశారు. కార్యక్రమంలో విద్యార్థులతో పాటు ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు నర్సింహమ, సద్దాం, సాయిచరణ్‌, జంపయ్య,సీఐటీయు నాయకుడు భాస్కర్‌, డివైఎఫ్‌ఐ నాయకులు ప్రశాంత్‌, సాయినాథ్‌ పాల్గొన్నారు.

భార్యను హింసించిన భర్త రిమాండ్‌

ఘట్‌కేసర్‌ : భార్యను హింసించిన భర్తను పోలీసులు మంగళవారం రిమాండ్‌ చేశారు. పోలీసుల వివరాల ప్రకారం.. మండలంలోని అన్నోజిగూడలో నివాసం ఉండే రవి అతని భార్యప్రియాంకను మానసికంగా, శారీరకంగా హింస్తున్నాడు. ఈమె తలపై గాయం చేశాడు. అంతేగాకుండా ఆమె సున్నిత భాగాలపై కత్తితో గాట్లు చేశాడు. అనుమానంతో భార్యను వైద్యపరీక్షలు చేయించాడు. దీంతో ఆమె పోలీసులను ఆశ్రయించింది. పోలీసులు కేసు నమోదు చేసుకొని భర్త రవిని రిమాండ్‌కు తరలించారు.

విద్యార్థులు క్రీడలకు ప్రాధాన్యమివ్వాలి

మేడ్చల్‌రూరల్‌ : విద్యార్థులు చదువుతోపాటు క్రీడలకు ప్రాధాన్యమివ్వాలని మండలంలోని మైసమ్మ గూడ మల్లారెడ్డి ఇంజినీరింగ్‌ కళాశాల ప్రిన్సిపాల్‌ సుధాకర్‌రెడ్డి అన్నారు. హాకీ దిగ్గజం ధ్యాన్‌చంద్‌ జయంతి సందర్భంగా మంగళవారం కళాశాలలో జాతీయ క్రీడా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిం చారు. కళాశాలలో విద్యార్థులు కబడ్డీ, వాలీబాల్‌, బాస్కెట్‌బాల్‌, త్రోబాల్‌, క్రీడలను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్‌ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి చదువుతోపాటు తమకు ఇష్టమైన క్రీడలో ప్రావీణ్యం సంపాదించాలని కోరారు. క్రీడల వల్ల దేహదారుఢ్యం పెరిగి ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. ధ్యాన్‌చంద్‌ను స్ఫూర్తిగా తీసుకుని యువత క్రీడల్లో రాణించాలని కోరారు.విజేతలకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో వ్యాయామ అధ్యాపకుడు ఆదిత్యవర్మ, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సాక్షి
హైదరాబాద్ | బుధవారం | ఆగస్టు | 30 | 2017
Portal Updates:
www.sakshieducation.com
➔ Pilot/ Observer/ ATC Notification Details at Indian Navy
➔ Post Basic B SC. (Nursing) 2YD Course at Dr. NTR UHS
➔ Download HAL Technician Trainee Written Test Admit Card
విద్య
శ్రద్ధావాన్ లభతే జ్ఞానం

Sakshi Vidya Online Edition www.sakshieducation.com/Vidya.aspx
Send your Feedback to..sakshieducation@gmail.com

తొలి రాజ్యాంగ సవరణ చట్టాన్ని సవాలు చేసిన కేసు?



కొప్పుల మల్లేశం
అసిస్టెంట్ ప్రొఫెసర్,
ప్రభుత్వ కళాశాల.

జనరల్ స్టడీస్ ఇండియన్ పాలిటీ ప్రత్యేకం

మాదిరి ప్రశ్నలు

1. స్వాతంత్ర్యానంతరం తొలి భాషాప్రయుక్త రాష్ట్రం ఏ సంవత్సరంలో ఏర్పడింది?
1) 1948 2) 1953
3) 1955 4) 1956

2. భారత్, బ్రిటిష్ రాజ్యాంగాల్లో ఉండే సాధారణ అంశాలు ఏవి?
ఎ) సమన్యాయ పాలన
బి) ఏక పౌరసత్వం
సి) డాక్ట్రిన్ ఆఫ్ ప్లెజర్
డి) తాత్కాలిక సభాధ్యక్షుడు
1) ఎ, బి 2) ఎ, బి, సి
3) ఎ, బి, డి 4) ఎ, బి, సి, డి

3. జమ్ము-కశ్మీర్ రాష్ట్రానికి సంబంధించి కింది వాటిలో సరికానిది ఏది?
1) అసెంబ్లీ పదవీ కాలం ఆరేళ్లు
2) గవర్నర్ కనీస వయసు 30 ఏళ్లు
3) విధాన పరిషత్ సభ్యుల సంఖ్య - 36
4) తొలిసారి రాష్ట్రపతి పాలన - 1984

4. భారతదేశంలో ప్రధానమంత్రి అధికారం కింద పేర్కొన్న ఏ సందర్భంలో బలహీనమవుతుంది?
1) సంకీర్ణ ప్రభుత్వం వల్ల
2) పార్లమెంటరీ ప్రభుత్వం వల్ల
3) ఏక పార్టీ ఆధిపత్యం వల్ల
4) అత్యవసర అధికారాల వల్ల

5. భారత రాజ్యాంగం ప్రకారం, బలహీన వర్గాలకు విద్యా, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు అనేవి..?
1) ఆదేశిక సూత్రాలు
2) సంక్షేమ సూత్రాలు
3) ప్రాథమిక హక్కులు
4) పౌరహక్కులు

6. భారతదేశంలో 'నిర్ణయీకరణ'కు అత్యున్నత వేదిక ఏది?
1) సుప్రీంకోర్టు
2) పార్లమెంట్ 3) రాజకీయ పార్టీలు
4) గ్రామసభ

7. భారత పార్లమెంట్‌ను రాష్ట్రపతి 'ప్రోరోగ్' చేస్తారు. దీని అర్థం?
1) లోక్‌సభను రద్దు చేయడం
2) పార్లమెంట్‌ను సమావేశ పరచడం
3) పార్లమెంట్ సమావేశాలను ముగించడం
4) పార్లమెంట్‌ను ఉద్దేశించి రాష్ట్రపతి ప్రసంగించడం

8. రాజ్యాంగంలోని ఏ ఆర్టికల్ ప్రకారం, రాజ్యాంగాన్ని వ్యాఖ్యానించే అధికారం సుప్రీంకోర్టుకు ఉంది?
1) 142 2) 144
3) 146 4) 147

9. భారత రాజ్యాంగంలో 'పీఠిక' అనేది?
1) షెడ్యూళ్లలో అంతర్భాగం
2) భాగాల్లో అంతర్భాగం
3) ఆర్టికళ్లలో అంతర్భాగం
4) రాజ్యాంగంలో ప్రత్యేకంగా ఉండే అంతర్భాగం

10. దేశంలో అతిపెద్ద హైకోర్టు 'అలహాబాద్ హైకోర్టు' ఏ సంవత్సరంలో ఏర్పడింది?
1) 1866 2) 1871
3) 1884 4) 1862

11. రాష్ట్ర స్థాయిలో విధాన సభ ఆమోదించిన సాధారణ బిల్లును విధాన పరిషత్ గరిష్టంగా ఎంతకాలం జాప్యం చేయగలుగుతుంది?
1) ఒక నెల 2) మూడు నెలలు
3) నాలుగు నెలలు 4) ఆరు నెలలు

12. మండల సంఘాలు (జోనల్ కౌన్సిల్స్) అనేవి?
1) రాజ్యాంగబద్ధమైనవి
2) సలహా సంఘాలు
3) కార్య నిర్వాహక సంస్థలు
4) శాసనపర సంస్థలు

13. రాజ్యాంగ సవరణ మొదటగా ఎక్కడ నుంచి ప్రారంభమవుతుంది?
1) రాజ్యసభలో 2) లోక్‌సభలో
3) రాజ్యసభలో లేదా లోక్‌సభలో
4) రాజ్యసభలో, లోక్‌సభలో లేదా రాష్ట్ర శాసనసభలో

14. జాతీయ వేతన సవరణ కమిషన్ మొదటి చైర్మన్ ఎవరు?
1) రవీంద్ర వర్మ
2) వి.టి. కృష్ణమాచారి
3) ఎస్.ఎన్. ముఖర్జీ
4) వరదాచారి అయ్యర్

15. కింది వాటిలో నిర్ణీత కాల పరిమితి లేని పదవి ఏది?
1) అటార్నీ జనరల్
2) యూపీఎస్‌సీ చైర్మన్
3) కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్
4) ప్రధాన ఎన్నికల కమిషనర్

16. జిల్లా కలెక్టర్ ఏ శాఖ పరిధిలోకి వస్తాడు?
1) రెవెన్యూ 2) ఫైనాన్స్
3) ప్రణాళిక శాఖ
4) సాధారణ పరిపాలన శాఖ

17. కింది వాటిలో ప్రాథమిక హక్కు ఏది?
1) ఎస్సీ, ఎస్టీలకు పదోన్నతుల్లో రిజర్వేషన్లు
2) ఎస్సీ, ఎస్టీలకు లోక్‌సభ, అసెంబ్లీల్లో రిజర్వేషన్లు
3) ఎస్సీ, ఎస్టీలకు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు
4) పైవన్నీ

18. కేంద్ర, రాష్ట్రాల సంబంధాల పునఃపరిశీలనకు ఎం.ఎం. పూంఛీ కమిషన్‌ను వేసిన ప్రధాని ఎవరు?
1) అటల్ బిహారీ వాజ్‌పేయి
2) మన్మోహన్ సింగ్
3) వి.పి. సింగ్ 4) దేవెగౌడ

19. కింది వారిలో 1966లో తాష్కెంట్ ఒప్పందంపై సంతకాలు చేసిందెవరు?
1) ఎల్.బి. శాస్త్రి, జుల్ఫికర్ అలీభుట్టో
2) ఎల్.బి. శాస్త్రి, ఆయూబ్ ఖాన్
3) ఇందిరాగాంధీ, జుల్ఫికర్ అలీ భుట్టో
4) ఇందిరాగాంధీ, ఆయూబ్ ఖాన్

20. లోక్‌సభకు తొలిసారి 'హంగ్' ఏ సంవత్సరంలో ఏర్పడింది?
1) 1977 2) 1971
3) 1989 4) 1991

21. కింది వాటిలో హైకోర్టు లేని నగరం ఏది?
1) రాంచీ 2) బిలాస్‌పూర్
3) డెహ్రాడూన్ 4) అహ్మదాబాద్

22. 'ఆపరేషన్ విజయ్' ద్వారా భారత్‌లో విలీనమైన రాష్ట్రం?
1) పుదుచ్చేరి 2) సిక్కిం
3) గోవా 4) జమ్ము-కశ్మీర్

23. కింది వారిలో భారత్‌లో వైస్రాయ్, గవర్నర్ జనరల్‌గా పనిచేసిన వారెవరు?
1) లార్డ్ కానింగ్, లార్డ్ రీడింగ్
2) లార్డ్ కానింగ్, మౌంట్ బాటెన్
3) మౌంట్ బాటెన్, లార్డ్ రీడింగ్
4) లార్డ్ వెల్లింగ్టన్, లార్డ్ మెకాలే

24. కొంతమంది విధాన పరిషత్ సభ్యులను విధాన సభ సభ్యులు ఎన్నుకునే విధానాన్ని ఏ దేశ రాజ్యాంగం నుంచి స్వీకరించారు?
1) జర్మనీ 2) దక్షిణాఫ్రికా
3) నార్వే 4) ఫ్రాన్స్

25. రాజ్యాంగాన్ని అధికారికంగా హిందీ, అరబిక్ భాషల్లోకి తర్జుమా చేసిన సంవత్సరాలు వరుసగా?
1) 1987, 2007 2) 1987, 2014
3) 1997, 2014 4) 1997, 2007

26. 1946లో భారతదేశంలో తాత్కాలిక ప్రభుత్వం దేని ప్రకారం ఏర్పడింది?
1) రాజాజీ ఫార్ములా
2) వేవెల్ ప్లాన్
3) కేబినెట్ మిషన్ ప్లాన్
4) మౌంట్ బాటెన్ ప్లాన్

27. "Constitution Government in India" గ్రంథ రచయిత ఎవరు?
1) బార్కర్ 2) గ్రాన్‌విల్ ఆస్టిన్
3) జె.ఆర్. శివాక్ 4) ఎం.వి. పైలీ

28. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సర్వీసు నిబంధనలను తెలిపే ఆర్టికల్ ఏది?
1) 307 2) 309
3) 314 4) 317

29. కొత్తగా ఒక రాష్ట్రాన్ని ఏర్పాటు చేస్తే సవరించాల్సిన షెడ్యూళ్లు ఏవి?
1) 1, 2 2) 1, 3
3) 1, 4 4) 1

30. భారత రాజ్యాంగంలోని ఎనిమిదో షెడ్యూల్‌లో ఉన్న 22 భాషల్లో కింది వాటిలో లేని భాషలు?
1) ఇంగ్లిష్, రాజస్థానీ
2) కశ్మీరీ, ఉర్దూ
3) సంస్కృతం, కొంకణి
4) డోగ్రీ, సంతాలీ

31. భారత రాజ్యాంగంలో అంతర్రాష్ట్ర వ్యాపారం గురించి ఏ భాగంలో పేర్కొన్నారు?
1) 12 2) 13
3) 14 4) 15

32. రాజకీయ పార్టీలు, అవి ఏర్పడిన సంవత్సరాల సరైన వరస క్రమం ఏది?
ఎ) డి.ఎం.కె బి) అకాలీదళ్
సి) శివసేన డి) నేషనల్ కాన్ఫరెన్స్
1) బి, సి, ఎ, డి 2) ఎ, బి, డి, సి
3) బి, డి, ఎ, సి 4) బి, ఎ, సి

33. కింద పేర్కొన్న ఏయే సంవత్సరాల్లో మనదేశం అణు ప్రయోగం నిర్వహించింది?
1) 1974, 1996 2) 1976, 1996
3) 1974, 1998 4) 1976, 1998

34. ఆర్టికళ్లకు సంబంధించి కింది వాటిలో సరికాని జత ఏది?
1) బిరుదుల నిషేధం - ఆర్టికల్ 18
2) బాల కార్మిక వ్యవస్థ నిషేధం - ఆర్టికల్ 23
3) మద్యపాన నిషేధం - ఆర్టికల్ 47
4) వివక్షత నిషేధం - ఆర్టికల్ 15

35. భారత రాష్ట్రపతికి ఏ బిల్లుల విషయంలో నిరపేక్ష వీటో అధికారం ఉంటుంది?
1) పబ్లిక్ బిల్లులు
2) ప్రైవేట్ బిల్లులు 3) సాధారణ బిల్లులు
4) పైవన్నీ

36. 'పోటా' బిల్లు విషయంలో పార్లమెంట్ ఉభయ సభల సంయుక్త సమావేశానికి అధ్యక్షత వహించిన వారెవరు?
1) జి.ఎం.సి. బాలయోగి
2) పి.ఎ. సంగ్మా 3) పి.ఎం. సయీద్
4) మనోహర్ జోషీ

37. ఆర్టికల్ 360 ప్రకారం, రాష్ట్రపతి విధించే ఆర్థిక అత్యవసర పరిస్థితి గరిష్ట కాల పరిమితి?
1) ఏడాది 2) రెండేళ్లు
3) మూడేళ్లు 4) అనిశ్చితం

38. అతి ఎక్కువ వయసులో భారత ప్రధాని అయిన వ్యక్తి?
1) చరణ్‌సింగ్ 2) మొరార్జీ దేశాయ్
3) అటల్ బిహారీ వాజ్‌పేయి
4) చంద్రశేఖర్

39. "A Foreign Policy of India" పుస్తక రచయిత ఎవరు?
1) ఐ.కె. గుజ్రాల్ 2) వి.పి. సింగ్
3) జవహర్ లాల్ నెహ్రూ
4) దేవెగౌడ

40. మైనారిటీ ప్రభుత్వం అంటే?
1) మైనారిటీలకు ప్రాధాన్యం ఇచ్చేది
2) మైనారిటీలు అధికారం చేపట్టడం
3) సాధారణ మెజారిటీ కూడా లేని ప్రభుత్వం
4) సంకీర్ణ ప్రభుత్వానికి మరోపేరు

41. కింది వాటిలో ఇప్పటి వరకు తెలుగువారు చేపట్టని పదవులు ఏవి?
ఎ) లోక్‌సభ స్పీకర్
బి) సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి
సి) ఉపరాష్ట్రపతి
డి) ఉప ప్రధానమంత్రి
1) బి, డి 2) ఎ, బి
3) ఎ, డి 4) డి

42. పార్లమెంట్‌లో నిర్వహించే 'జీరో అవర్'ను ఏ సంవత్సరం నుంచి ప్రత్యక్ష ప్రసారం చేస్తున్నారు?
1) 1994 2) 2004
3) 2008 4) 2010

43. పండిట్ గోవింద్ వల్లభ్ పంత్ పేరుతో ఇచ్చే 'ఉత్తమ పార్లమెంటేరియన్ అవార్డు' పొందిన ఏకైక మహిళ ఎవరు?
1) ఇందిరాగాంధీ 2) మీరాకుమార్
3) సుమిత్రా మహాజన్
4) సుష్మా స్వరాజ్

44. ప్రత్యేక సెలవుతో కూడుకున్న వివాదాల (SLP) గురించి తెలిపే ఆర్టికల్ ఏది?
1) 134 2) 136
3) 137 4) 138

45. తొలి రాజ్యాంగ సవరణ చట్టాన్ని సవాల్ చేసిన కేసు?
1) చంపకం దొరై రాజన్ కేసు
2) ఎ.కె. గోపాలన్ కేసు
3) బెలా బెనర్జీ కేసు
4) శంకరీ ప్రసాద్ కేసు

46. 'మంత్రాలయం' అని ఏ రాష్ట్ర సచివాలయ భవనాన్ని పిలుస్తారు?
1) మధ్యప్రదేశ్ 2) మహారాష్ట్ర
3) కర్ణాటక 4) ఉత్తరప్రదేశ్

47. 'ఉన్నత విద్యా పరిశోధన' ఏ జాబితాలోని అంశం?
1) కేంద్ర జాబితా 2) రాష్ట్ర జాబితా
3) ఉమ్మడి జాబితా 4) అవశిష్ట అంశం

48. కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్(కాగ్) నివేదిక 'శవపరీక్ష' లాంటిదని విమర్శించిన వారెవరు?
1) వి.కె. షుంగ్లూ 2) పాల్ ఆపిల్ బీ
3) సి.జి. సోమయ్య
4) ఎం.పి. శర్మ

49. స్థానిక సంస్థల్లో మహిళలకు 50% రిజర్వేషన్లు కల్పించిన తొలి రాష్ట్రం ఏది?
1) రాజస్థాన్ 2) మధ్యప్రదేశ్
3) కేరళ 4) బిహార్

50. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ ఏ సంవత్సరంలో అమల్లోకి వచ్చింది?
1) 2010 2) 2011
3) 2012 4) 2013

సమాధానాలు

1) 2	2) 2	3) 4	4) 1	5) 3
6) 2	7) 3	8) 4	9) 4	10) 1
11) 3	12) 2	13) 3	14) 4	15) 1
16) 4	17) 1	18) 2	19) 2	20) 3
21) 3	22) 3	23) 2	24) 3	25) 2
26) 3	27) 4	28) 2	29) 3	30) 1
31) 2	32) 3	33) 3	34) 2	35) 2
36) 3	37) 4	38) 2	39) 1	40) 3
41) 4	42) 2	43) 4	44) 2	45) 4
46) 2	47) 1	48) 2	49) 4	50) 3

Who is the new Chief Justice of India?



N. Vijayender Reddy
Subject Expert, Hyderabad.

GENERAL AWARENESS

1. Union Home Minister Rajnath Singh attended a meeting of the Shanghai Cooperation Organization (SCO) on disaster prevention and relief held in August 2017 in Cholpon Ata, a resort town in:
1) Kazakhstan 2) Tajikistan
3) Kyrgyzstan 4) Uzbekistan
5) None of these

2. Who was sworn in as the 45th Chief Justice of India on August 28, 2017?
(He succeeded Justice J.S. Khehar)
1) Justice Deepak Gupta
2) Justice Dipak Misra
3) Justice Arun Mishra
4) Justice Ranjan Gogoi
5) Justice Kurian Joseph

3. Who won the 2017 Mark Twain Prize for American Humor?
(It is awarded by the John F. Kennedy Center for the Performing Arts)
1) Bill Murray
2) Eddie Murphy
3) David Letterman
4) Neil Simon
5) None of these

4. Where was the 2017 Global Platform for Disaster Risk Reduction held?
1) Geneva, Switzerland
2) New York, USA
3) Cancun, Mexico
4) Havana, Cuba
5) Nairobi, Kenya

5. Prime Minister Narendra Modi laid the foundation stone of the Indian Agricultural Research Institute (IARI) on May 26, 2017 at Gogamukh in:
1) Bihar
2) Odisha 3) West Bengal
4) Assam
5) Arunachal Pradesh

6. Who was the winner of the first ever genderless award at the MTV Movie & TV Awards in May 2017?
1) Emma Stone
2) Megan Fox
3) Emma Watson
4) Anne Hathaway
5) Natalie Portman

7. Who is the first Bollywood actor to speak at the TED Talks?
(TED stands for Technology, Entertainment and Design)
1) Akshay Kumar
2) Shah Rukh Khan
3) Aamir Khan
4) Amitabh Bachchan
5) None of these

8. The Organization of American States (OAS) is headquartered in:
1) Ottawa 2) Santiago
3) Mexico City
4) Washington, D.C.
5) Buenos Aires

9. Which country announced its intention to withdraw from the Organization of American States in April 2017?
1) Bolivia 2) Cuba
3) Venezuela 4) Costa Rica
5) Ecuador

10. Donald Trump became the first sitting US President to visit the Western Wall in May 2017. It is a holy site located in:
1) Israel 2) Vatican
3) Saudi Arabia
4) Germany 5) Italy

11. S. Ramassamy passed away on May 15, 2017. He was the former Chief Minister of:
1) Kerala 2) Puducherry
3) Tamil Nadu 4) Goa
5) Karnataka

12. The United Nations Organization has established a medal in recognition and commemoration of those who have lost their lives as a result of UN peacekeeping operations. It is named after which of the following Secretaries-General of the UNO?
1) Trygve Lie
2) Dag Hammarskjold
3) U Thant
4) Kurt Waldheim
5) Boutros Boutros-Ghali

13. The International Day of United Nations Peacekeepers is celebrated on:
1) March 29 2) April 29
3) May 29 4) June 29
5) July 29

14. Jonathan Demme passed away recently. He won the Academy Award for Best Director in 1991 for which of the following films?
1) Philadelphia
2) Beloved
3) A Master Builder
4) The Silence of the Lambs
5) Rachel Getting Married

15. Who became the first woman to climb Mount Everest eight times in May 2017?
1) Maya Gurung
2) Pema Diki Sherpa
3) Lhakpa Sherpa
4) Nimdoma Sherpa
5) Pujan Acharya

16. Which is the first country to have national plan for disaster risk reduction?
1) Australia 2) Canada
3) UK 4) India
5) Mexico





17. Who has been appointed as the Director General of the Indo-Tibetan Border Police (ITBP)?
1) R.K. Pachnanda
2) Rajiv Jain
3) K. Durga Prasad
4) Anil Dasmana
5) Rajiv Rai Bhatnagar

18. Which former Union Minister is the author of the book "Hope in a Challenged Democracy: An Indian Narrative"?
1) Natwar Singh
2) Jairam Ramesh
3) P. Chidambaram
4) Ashwani Kumar
5) Jaswant Singh

19. The 15th edition of Indo-French naval exercise was held in April 2017. It is known as:
1) Indra 2) Yudh Abhyas
3) Varuna 4) Sampreeti
5) Konkan

20. Which of the following days was celebrated on April 22, 2017?
1) Science Day
2) Earth Day
3) Technology Day
4) Diabetes Day
5) None of these

21. Who received the P.C. Chandra Puraskar in April 2017?
1) Kailash Satyarthi
2) Gulzar
3) Sourav Ganguly 4) Rekha
5) Hema Malini

22. Which of the following countries currently has an Indian-Origin Prime Minister?
1) Canada 2) Ireland
3) Poland 4) Australia
5) New Zealand

23. Which State government has signed a Memorandum Of Understanding (MOU) with IIT Khargpur for the development of a Happiness Index?
1) Punjab 2) Haryana
3) Madhya Pradesh
4) Andhra Pradesh
5) West Bengal

24. Hubert Minnis was elected as the new Prime Minister of which of the following countries in May 2017?
1) Haiti 2) Cuba
3) Panama 4) Bahamas
5) Dominican Republic

25. Kumarakom Bird Sanctuary is situated in which of the following States?
1) Tamil Nadu
2) Kerala 3) Goa
4) Karnataka
5) Rajasthan

26. Who was crowned Miss teen Universe 2017 in Managua, the capital city of Nicaragua?
1) Samantha Pierre (Canada)
2) Ary Trava (Mexico)
3) Srishti Kaur (India)
4) Nicole Obando (Costa Rica)
5) None of these

27. Who is the Present Prime Minister of France?
1) Emmanuel Macron
2) Edouard Philippe
3) Bernard Cazeneuve
4) Manuel Valls
5) Francois Hollande

28. Who was conferred with the first Bhairon Singh Shekhawat Lifetime Achievement Honor in Public Service in May 2017?
1) Vasudhara Raje
2) Mamata Banerjee
3) Manik Sarkar
4) Pawan Kumar Chamling
5) Naveen Patnaik

29. Which private bank has launched a new trading platform called "Selfie" for its customers?
1) Yes Bank
2) Axis Bank
3) Federal Bank
4) Kotak Mahindra Bank
5) South Indian Bank

30. According to a recently released survey, which railway station is the dirtiest among 75 busiest stations in India?
1) Bhopal 2) Indore
3) Darbhanga 4) Beas
5) Jammu

31. Which of the following micro finance institutions became a commercial bank?
1) Disha 2) Janalakshmi
3) Ujjivan 4) Bandhan
5) Equitas

32. In which country is the International Criminal Court (ICC) located?
1) Italy 2) Netherlands
3) France 4) Switzerland
5) Russia

33. Which of the following regulates commodities market?
1) FCI 2) IRDAI
3) SEBI 4) RBI
5) PFRDA

34. Vinay Mohan Kwatra has been appointed as India's Ambassador to?
1) Russia 2) Germany
3) Ukraine 4) France
5) Spain

35. "SIMBEX-17" is the bilateral naval exercise between India and:
1) South Korea
2) Sudan 3) Singapore
4) Seychelles
5) Slovakia

36. Which football team won the prestigious I-League title in April 2017?
1) Mohan Bagan
2) Minerva Punjab
3) Aizawl 4) East Bengal
5) Shillong Lajong

37. Valtteri Bottas Won the Russian Formula One Grand Prix title recently. He belongs to?
1) Russia 2) Finland
3) Australia 4) Argentina
5) Germany

38. Who won the Italian Open tennis title in Rome in May 2017?
1) Novak Djokovic
2) Rafael Nadal
3) Dominic Thiem
4) Alexander Zverev
5) Carlos Moya

39. Who won the Reykjavik Open Chess tournament in Iceland in April 2017?
1) Anish Giri
2) Abhijeet Gupta
3) Gata Kamsky
4) John Pigott
5) None of these

40. Which Indian won the Women's title in the Asian Continental Blitz Chess championship in Chengdu, China in May 2017?
1) Padmini Rout
2) Dronavalli Harika
3) Mary Ann Gomes
4) R. Vaishali
5) Soumya Swaminathan

KEY

1) 3	2) 2	3) 3	4) 3
5) 4	6) 3	7) 2	8) 4
9) 3	10) 1	11) 2	12) 2
13) 3	14) 4	15) 3	16) 4
17) 1	18) 4	19) 3	20) 2
21) 1	22) 2	23) 3	24) 4
25) 2	26) 3	27) 2	28) 4
29) 3	30) 3	31) 4	32) 2
33) 3	34) 4	35) 3	36) 3
37) 2	38) 4	39) 1	40) 4

బుల్లితెర www.sakshi.com

సాక్షి SAKSHI TV

ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 నిరీక్షణ
ఉ.07.00 న్యూస్ 360
ఉ.07.30 కేఎస్ఆర్ లైవ్ షో
ఉ.08.30 రీజనల్ న్యూస్
ఉ.09.30 మ్యాగజీన్ స్టోరీ
ఉ.10.00 సాక్షి న్యూస్
ఉ.10.30 స్క్రీన్‌ప్లే
మ.02.30 న్యూస్ ఫీచర్
సా.04.30 మార్గం
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 ఉర్దూ న్యూస్
రా.07.30 పొలిటికల్ కారిడార్
రా.08.00 ఫోర్త్ ఎస్టేట్
రా.09.00 న్యూస్ 360
రా.09.30 మ్యాగజీన్ స్టోరీ
రా.10.30 స్క్రీన్‌ప్లే
రా.11.30 న్యూస్ ఫీచర్

GEMINI

07.00 సకల సిద్ధి
07.30 అనుగ్రహం
08.00 శ్రీ ఆంజనేయం
08.30 నాటు వైద్యం
09.20 **ఆ నలుగురు (సినిమా)**
12.00 నువ్వు నాకు నచ్చావ్
12.30 చక్రవాకం
13.00 నందిని
13.30 మొగలిరేకులు
14.00 అమ్మ నేను ఓ అమ్మాయి
14.30 నాగిని 2
15.00 **హార్ట్ ఎటాక్ (సినిమా)**
18.00 ప్రతిఘటన
18.30 శ్రీ ఆంజనేయం
19.00 నాతిచరామి
19.30 నాగిని 2
20.00 నువ్వు నాకు నచ్చావ్
20.30 శనీశ్వరుని దివ్యచరిత్ర
21.00 నందిని
21.30 **గోవిందుడు అందరివాడేలే (సినిమా)**

maa

06.30 సిల్వర్ స్క్రీన్
07.00 మహాభారతం
08.00 రాశిఫలాలు దినఫలం
08.30 శ్రీ వినాయక చరితం
09.00 **హ్యాపి (సినిమా)**
12.00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా
12.30 చిన్నారి పెళ్లికూతురు
13.00 కుంకుమ పువ్వు
13.30 బిగ్ బాస్
15.00 **బెండు అప్పారావ్ (సినిమా)**
17.30 ఓకే జాను
18.00 ఉయ్యాలా జంపాలా
18.30 చిన్నారి పెళ్లికూతురు
19.00 లక్ష్మీ కళ్యాణం
19.30 అష్టా చమ్మా
20.00 కోయిలమ్మ
20.30 కుంకుమ పువ్వు
21.00 మల్లీశ్వరి
21.30 బిగ్ బాస్

Z తెలుగు

07.30 గోపురం
08.00 **పంచాక్షరి (సినిమా)**
11.00 కామెడీ ఖిలాడీలు
12.00 గోల్డ్ రష్
13.00 బతుకు జట్కాబండి
14.00 గృహప్రవేశం
14.30 నా కోడలు బంగారం
15.00 సూర్యవంశం
15.30 వారెవ్వా
16.00 కామెడీ ఖిలాడీలు
17.00 జయ కృష్ణా ముకుంద మురారి
17.30 కుంకుమ భాగ్య
18.00 పక్కింటి అమ్మాయి
18.30 రామా... సీత...
19.00 అమెరికా అమ్మాయి
19.30 ముద్దమందారం
20.00 దటీజ్ మహాలక్ష్మి
20.30 పున్నాగ
21.00 కళ్యాణవైభోగం
21.30 ముత్యాల ముగ్గు
22.00 సూర్యవంశం
22.30 ఇన్‌స్పెక్టర్ కిరణ్

STAR SPORTS 1

06.30 బెస్ట్ ఆఫ్ క్రికెట్ లైవ్
07.00 తమిళనాడు ప్రీమియర్ లీగ్ 2017 హైలైట్స్
08.00 ప్రో కబడ్డీ లీగ్ 2017 హైలైట్స్
09.30 ఆస్ట్రేలియా టూరాఫ్ ఇండియా 2013 హైలైట్స్: 3వ వన్డే
10.30 బెస్ట్ ఆఫ్ క్రికెట్ లైవ్
11.00 ఆస్ట్రేలియా టూరాఫ్ ఇండియా 2013 హైలైట్స్: 6వ వన్డే

STAR SPORTS 2


11.00 వెస్టిండీస్ టూర్ ఆఫ్ ఇంగ్లండ్ 2017 హైలైట్స్: టెస్ట్ రివ్యూ
17.30 ఆస్ట్రేలియా టూరాఫ్ ఇండియా 2013 హైలైట్స్: 1వ వన్డే
18.00 ఆస్ట్రేలియా టూరాఫ్ ఇండియా 2013 హైలైట్స్: 6వ వన్డే
19.30 ప్రో కబడ్డీ లీగ్ 2017: ప్రీ షో లైవ్
19.50 ప్రో కబడ్డీ లీగ్ 2017: లైవ్ యు ముంబా వర్సెస్ హర్యానా స్టీలర్స్
21.00 ప్రో కబడ్డీ లీగ్ 2017: పోస్ట్ షో లైవ్

TEN 1

05.30 డబ్ల్యూడబ్ల్యూఈ: స్మాక్‌డౌన్ లైవ్
07.30 ఎక్స్ గేమ్స్ 2017
08.30 మొబిల్ 1 ద గ్రిడ్
09.00 ఏటీపీ 1000 మాస్టర్స్ 2017: రోగర్స్ కప్ మాంట్రియల్
17.00 డబ్ల్యూడబ్ల్యూఈ: స్మాక్‌డౌన్

SONY SIX

03.00 కరీబియన్ ప్రీమియర్ లీగ్ 2017: ప్రీ స్టూడియో లైవ్
03.30 కరీబియన్ ప్రీమియర్ లీగ్ 2017: బార్బడోస్ ట్రిడెంట్స్ వర్సెస్ గయానా అమెజాన్ వారియర్స్ లైవ్




స్టార్ స్పోర్ట్స్ 2
రా.07.50: ప్రో కబడ్డీ లీగ్ 2017: యు ముంబా × హర్యానా స్టీలర్స్ లైవ్



టెన్-1
ఉ.05.30: డబ్ల్యూడబ్ల్యూఈ: స్మాక్‌డౌన్


టీవీలో ఈరోజు సినిమాలు




జెమిని మూవీస్
ఉ.09.30 కథ
మ.12.00 నాయకుడు
మ.03.00 అమ్మాయి బాగుంది
సా.06.00 నీ స్నేహం
రా.09.00 ఆటాడిస్తా



మూవీస్ నౌ
ఉ.06.15 ఇన్‌టు ద స్టార్మ్
ఉ.08.00 మిస్టర్ నైస్ గై
ఉ.09.50 స్పిసిస్
మ.01.40 డై అనదర్ డే
రా.09.00 వాల్-ఈ




హెచ్‌బీవో
ఉ.07.43 ఎక్స్ ఎక్స్ ఎక్స్
ఉ.11.28 షావోలిన్ సాసర్
మ.03.10 సూసైడ్ స్క్వాడ్
సా.05.15 ద హ్యాంగోవర్-3
రా.09.00 మంకీ ట్రబుల్



సోనీ పిక్స్
ఉ.06.00 స్పైడర్ మ్యాన్
ఉ.08.24 మెన్ ఇన్ బ్లాక్ 3
ఉ.10.35 ద మమ్మీ రిటర్న్స్
సా.05.56 వార్‌క్రాఫ్ట్
రా.11.00 వోల్ఫ్ టొటెమ్



మా మూవీస్
ఉ.07.00 నా బంగారు తల్లి
ఉ.09.00 ఒకటో నంబర్ కుర్రోడు
మ.12.00 రాజేశ్వరి కల్యాణం
మ.03.00 రౌద్రం
సా.05.00 విల్లా



జీ యాక్షన్
ఉ.07.07 స్టైల్
ఉ.11.08 ఇన్సాఫ్
మ.02.04 శివమ్
రా.08.00 ప్లాట్‌ఫామ్
రా.11.05 ఇన్సానియత్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లీష్



అర్జున్ రెడ్డి: ఆసియన్ జీపీఆర్ (కూకట్‌పల్లి) ఉ.9.50, మ.1.15, సా.4.05, రా.7.15, 10.45; ఆసియన్ సినీస్క్వేర్ (ఉప్పల్) ఉ.9.50, మ.1.15, సా.4.00, రా.7.05, 10.15, 10.30; ఆసియన్ ఎమ్ క్యూబ్ (అత్తాపూర్) ఉ.10.00, మ.1.25, సా.4.10, రా.7.00, 10.30; బీవీకే మల్టీప్లెక్స్ (ఎల్బీనగర్) ఉ.9.45, మ.1.10, రా.7.00, 10.30; భ్రమరాంబ (కూకట్‌పల్లి) 11.15, 2.30, 6.15, 9.30; బిగ్ సినిమాస్ (అమీర్‌పేట్) ఉ.10.00, మ.1.50, రా.7.20, 10.55; సినీప్లానెట్ మల్టీప్లెక్స్ (కొంపల్లి) ఉ.9.50, మ.1.25, సా.4.05, రా.7.15, 10.35; సినీమ్యాక్స్ (ఇనార్బిట్‌మాల్) ఉ.10.00, 10.55, మ.1.25, సా.4.45, రా.7.05, 11.00; సినీమ్యాక్స్ (బంజారాహిల్స్) ఉ.10.15, సా.4.00, రా.7.10, 11.00; హైటెక్ (మాదాపూర్) 11.00, 2.00, 6.00, 9.00; మిరాజ్ శాలిని శివాని (దిల్‌సుఖ్‌నగర్) మ.1.15; ముక్తా ఎ2 రామకృష్ణ (అబిడ్స్) సా.6.00, రా.9.15; గణేశ్ (శంషాబాద్) 11.30, 2.30, 6.15, 9.15; జ్యోతి (ఐడీఏ బొల్లారం) 11.00, 2.00, 6.00, 9.00; ఐనాక్స్ (బంజారాహిల్స్) ఉ.10.25, మ.12.50, సా.5.55, 6.10, రా.7.15, 10.00; ఐనాక్స్ ఎంపీ మాల్ (కాచిగూడ) ఉ.10.05, మ.1.45, 3.35, సా.6.10, రా.9.50; లక్ష్మీకళ సినీప్రైడ్ (మూసాపేట్) మ.2.15, సా.6.00, రా.9.45; పి.వి.ఆర్. ఫోరమ్‌మాల్ (కూకట్‌పల్లి) ఉ.10.00, 11.00, మ.12.45, 3.45, సా.4.15, 6.45, రా.7.15, 10.20, 11.00; పి.వి.ఆర్. సెంట్రల్ ఉ.10.00, మ.1.10, సా.4.40, రా.7.15, 11.00; ప్రశాంత్ (సికింద్రాబాద్) 11.00, 2.00, 6.00, 9.00; ప్రసాద్స్ లార్జ్‌స్క్రీన్ ఉ.9.00, రా.7.30; ప్రసాద్స్ మల్టీప్లెక్స్ (ఎన్.టి.ఆర్.గార్డెన్స్) ఉ.9.15, 10.30, మ.12.45, సా.4.00, 5.45, రా.10.15; ప్రతాప్ (లంగర్‌హౌస్) 11.00, 2.00, 6.00, 9.00; రాఘవేంద్ర (మల్కాజ్‌గిరి) 11.15, 2.15, 6.15, 9.15; రంగ (జీడిమెట్ల) 11.00, 2.00, 6.00, 9.00; రుక్మిణి (పటాన్‌చెరు) 11.00, 2.00, 6.00, 9.00; రాజ్యలక్ష్మి కాంప్లెక్స్ (ఉప్పల్) 11.15, 2.15, 6.15, 9.15; ఆసియన్ రాధిక మల్టీప్లెక్స్ (కాప్రా) ఉ.9.50, మ.1.25, సా.4.00, రా.7.00, 10.35; రామకృష్ణ (అబిడ్స్) ఉ.11.00, మ.2.00; రాజధాని కాంప్లెక్స్ (దిల్‌సుఖ్‌నగర్) 11.15, 2.15, 6.15, 9.15; శ్రీలక్ష్మి (కర్మన్‌ఘాట్) 12.00, 3.00, 7.00, 10.00; షా (హెచ్.ఎం.టి.చింతల్) ఉ.10.45, సా.5.45, రా.9.30; శ్రీరాములు (మూసాపేట్) 11.30, 2.30, 6.30, 9.30; సూపర్ (బాలాపూర్) 11.00, 2.00, 6.00, 9.00; శ్రీలత (ఆర్.సి.పురం) 11.15, 2.15, 6.15, 9.15; శ్రీమయూరి (ఆర్‌టీసీ క్రాస్‌రోడ్స్) 11.00, 2.00, 6.00, 9.00; శ్రీరామ (బహదూర్‌పుర) 11.30, 2.30, 6.00, 9.00; స్వప్న (కాటేదాన్) ఉ.10.45, మ.2.15, సా.5.45, రా.9.15; శ్రీసాయిరంగ (మియాపూర్) 11.00, 2.00, 6.00, 9.00; సంతోష్ (ఇబ్రహీంపట్నం) 11.00, 2.00, 6.00, 9.00; శివరంజని డీలక్స్ (ఇస్నాపూర్) 11.00, 2.00, 6.00, 9.00; శ్రీరమణ (అంబర్‌పేట్) 11.00, 2.00, 6.00, 9.00; ఎస్.వి.సి. మహాలక్ష్మి (కొత్తపేట్) ఉ.11.00, మ.2.00; శ్రీప్రేమ (తుక్కుగూడ) 11.00, 2.00, 6.00, 9.00; ఎస్.వి.సి. ఈశ్వర్ 11.00, 2.00, 6.00, 9.00; శ్రీసాయిపూజ (సూరారం) 11.00, 2.00, 6.00, 9.00; సుష్మ (వనస్థలిపురం) 11.15, 2.15, 6.15, 9.15; ఆసియన్ శివగంగ (దిల్‌సుఖ్‌నగర్) ఉ.10.45, మ.2.15, సా.5.45, రా.9.15; శ్రీదేవి (చిలకలగూడ) 11.30, 2.30, 6.30, 9.30; శ్రీలక్ష్మి కళామందిర్ (అల్వాల్) 11.30, 2.30, 6.30, 9.30; సెన్సేషన్ సన్‌షైన్ (ఖైరతాబాద్) ఉ.11.00, మ.2.00, రా.9.00; సత్యం (అమీర్‌పేట్) 11.45, 2.45, 6.45, 9.45; తారకరామ (కాచిగూడ) 11.15, 2.15, 6.00, 9.00; విమల్ (బాలానగర్) 11.00, 2.00, 6.00, 9.00; టాకీటౌన్ (ఈసీఐఎల్ క్రాస్‌రోడ్స్) ఉ.10.45, మ.2.15, సా.5.45, రా.9.15; టివోలీ సినిమా (జింఖానాగ్రౌండ్స్) ఉ.10.00, మ.1.25, రా.7.20, 10.45; వైజయంతి (నాచారం) 11.00, 2.00, 6.00, 9.00;



విఐపి 2: ఆసియన్ జీపీఆర్ (కూకట్‌పల్లి) ఉ.10.30, రా.7.40; అంబ (మెహదీపట్నం) 11.30, 2.30, 6.30, 9.30; ఆసియన్ సినీస్క్వేర్ (ఉప్పల్) ఉ.10.30, రా.7.40; బీవీకే మల్టీప్లెక్స్ (ఎల్బీనగర్) మ.1.30, రా.10.30; బిగ్ సినిమాస్ (అమీర్‌పేట్) ఉ.10.50, రా.10.30; సినీప్లానెట్ మల్టీప్లెక్స్ (కొంపల్లి) ఉ.10.30, రా.7.30, 10.40; ఐనాక్స్ (బంజారాహిల్స్) ఉ.11.10, రా.7.45; ఐనాక్స్ ఎంపీ మాల్ (కాచిగూడ) ఉ.11.00, రా.7.15; లక్ష్మీకళ (మూసాపేట్) ఉ.11.00, మ.2.30, రా.9.30; మిరాజ్ శాలిని శివాని (దిల్‌సుఖ్‌నగర్) ఉ.10.30, రా.7.20; పి.వి.ఆర్. సెంట్రల్ ఉ.11.40, రా.7.45; ప్రసాద్స్ మల్టీప్లెక్స్ (ఎన్.టి.ఆర్.గార్డెన్స్) మ.12.30, రా.8.15; రాఘవేంద్ర (మల్కాజ్‌గిరి) ఉ.11.15, మ.2.15; సప్తగిరి (చిక్కడపల్లి) 11.00, 2.00, 6.00, 9.00; సెన్సేషన్ ఇన్‌సోమ్నియా (ఖైరతాబాద్) మ.2.30; సెన్సేషన్ సన్‌షైన్ (ఖైరతాబాద్) సా.6.00; శ్రీరమణ (అంబర్‌పేట్) 11.15, 2.15, 6.15, 9.15; సంతోష్ (అబిడ్స్) 11.30, 2.30, 6.00, 9.15; షా (హెచ్.ఎం.టి.చింతల్) మ.2.30; ఆసియన్ రాధిక మల్టీప్లెక్స్ (కాప్రా) రా.7.35; టాకీటౌన్ (ఈసీఐఎల్ క్రాస్‌రోడ్స్) మ.2.30, సా.6.00; ఆసియన్ శివగంగ (దిల్‌సుఖ్‌నగర్) సా.6.00; టివోలీ సినిమా (జింఖానాగ్రౌండ్స్) మ.2.00; విజేత (బోరబండ) 11.00, 2.00, 6.00, 9.00;

ఫిదా: ఆసియన్ సినీస్క్వేర్ (ఉప్పల్) మ.1.40; ఆసియన్ ఎమ్ క్యూబ్ (అత్తాపూర్) మ.1.30; ఆసియన్ జీపీఆర్ (కూకట్‌పల్లి) మ.1.10; బీవీకే మల్టీప్లెక్స్ (ఎల్బీనగర్) మ.1.30; సినీప్లానెట్ మల్టీప్లెక్స్ (కొంపల్లి) రా.7.40; సినీమ్యాక్స్ (ఇనార్బిట్‌మాల్) సా.5.10; ఐనాక్స్ (బంజారాహిల్స్) మ.1.50; లక్ష్మీకళ (మూసాపేట్) మ.2.15; మెగా (దిల్‌సుఖ్‌నగర్) 11.15, 2.15, 6.15, 9.15; ప్రసాద్స్ మల్టీప్లెక్స్ సా.5.00; పి.వి.ఆర్. సెంట్రల్ రా.10.40; పి.వి.ఆర్. ఫోరమ్‌మాల్ (కూకట్‌పల్లి) మ.12.45, రా.10.30; ఆసియన్ రాధిక మల్టీప్లెక్స్ మ.1.15; శ్రీసాయిరాం (మల్కాజ్‌గిరి) 11.15, 2.15, 6.15, 9.15; సుదర్శన్ (ఆర్‌టీసీ క్రాస్‌రోడ్స్) 11.00, 2.15, 5.45, 9.15; ఆసియన్ శివగంగ (దిల్‌సుఖ్‌నగర్) మ.2.00, సా.6.00; విశ్వనాథ్ (కూకట్‌పల్లి) 11.45, 2.45, 6.45, 9.45; తాళ్లూరి థియేటర్స్ (కుషాయిగూడ) మ.2.15, రా.9.15; టివోలీ సినిమా (జింఖానాగ్రౌండ్స్) ఉ.11.00, రా.10.00; టాకీటౌన్ (ఈసీఐఎల్ క్రాస్‌రోడ్స్) మ.2.45; వెంకటసాయి (కీసర) 11.00, 2.00, 6.00, 9.00;

జయ జానకి నాయక: ఆసియన్ జీపీఆర్ (కూకట్‌పల్లి) సా.4.40; ఆసియన్ ఎమ్ క్యూబ్ (అత్తాపూర్) మ.1.40, రా.7.30; ఆసియన్ సినీస్క్వేర్ (ఉప్పల్) ఉ.10.40, మ.1.40, రా.7.35; బీవీకే మల్టీప్లెక్స్ (ఎల్బీనగర్) రా.7.15; భుజంగ (జీడిమెట్ల) 11.00, 2.00, 6.00, 9.00; సినీపొలీస్ (కూకట్‌పల్లి) మ.2.15, రా.10.40; సినీప్లానెట్ మల్టీప్లెక్స్ (కొంపల్లి) మ.1.20; సినీపొలీస్ (మల్కాజ్‌గిరి) మ.1.35; సినీపొలీస్ (అత్తాపూర్) రా.7.15; సినీమ్యాక్స్ (ఇనార్బిట్‌మాల్) మ.1.40, రా.10.40; సినీమ్యాక్స్ (బంజారాహిల్స్) ఉ.10.50, సా.4.10; ఇంద్ర (కర్మాన్‌ఘాట్) 12.00, 3.00, 7.00, 10.00; కోణార్క్ (దిల్‌సుఖ్‌నగర్) 11.15, 2.15, 6.15, 9.15; లక్ష్మి (శంషాబాద్) 11.30, 2.30, 6.15, 9.15; ఐనాక్స్ (బంజారాహిల్స్) మ.1.35, సా.4.25, రా.10.15; ఐనాక్స్ ఎంపీ మాల్ (కాచిగూడ) సా.4.30, రా.10.30; మంజు (సికింద్రాబాద్) 11.00, 2.00, 6.00, 9.00; మల్లికార్జున (కూకట్‌పల్లి) 11.15, 2.30, 6.15, 9.30;



పి.వి.ఆర్. సెంట్రల్ రా.10.30; పి.వి.ఆర్. ఫోరమ్‌మాల్ (కూకట్‌పల్లి) మ.2.20; ఆసియన్ రాధిక మల్టీప్లెక్స్ (కాప్రా) రా.7.25; రాఘవేంద్ర (మల్కాజ్‌గిరి) 11.15, 2.15, 6.15, 9.15; ఎస్.వి.సి. మహాలక్ష్మి (కొత్తపేట్) సా.6.00, రా.9.00; శ్రీకృష్ణ (ఉప్పల్) 11.15, 2.15, 6.15, 9.15; ఎస్.వి.సి. సంగీత ఉ.11.15, మ.2.15, సా.6.00; సంధ్య (ఆర్‌టీసీ క్రాస్‌రోడ్స్) 11.00, 2.00, 6.00, 9.00; విష్ణు (వనస్థలిపురం) 11.15, 2.15, 6.15, 9.15; వెంకటేశ్వర (మేడ్చల్) 11.00, 2.00, 6.00, 9.00; తాళ్లూరి థియేటర్స్ (కుషాయిగూడ) ఉ.11.00, సా.6.00;

నేనే రాజు నేనే మంత్రి: ఆసియన్ జీపీఆర్ మ.1.40, రా.10.25; ఆసియన్ ఎమ్ క్యూబ్ (అత్తాపూర్) మ.1.40; ఆసియన్ సినీస్క్వేర్ (ఉప్పల్) ఉ.10.50, సా.4.40, రా.7.20; అర్జున్ (కూకట్‌పల్లి) 11.30, 2.30, 6.30, 9.30; బీవీకే మల్టీప్లెక్స్ (ఎల్బీనగర్) సా.4.15; సినీమ్యాక్స్ (ఇనార్బిట్‌మాల్) రా.10.40; సినీప్లానెట్ మల్టీప్లెక్స్ (కొంపల్లి) మ.1.10, రా.7.30; సినీమ్యాక్స్ (బంజారాహిల్స్) ఉ.10.30, రా.7.30, 11.00; ఐనాక్స్ (బంజారాహిల్స్) రా.7.05; ఐనాక్స్ ఎంపీ మాల్ (కాచిగూడ) మ.1.40; నాగేంద్ర (కర్మన్‌ఘాట్) 12.00, 3.00, 7.00, 10.00; లక్ష్మీకళ (మూసాపేట్) మ.2.40, రా.9.00; మిరాజ్ శాలిని శివాని (దిల్‌సుఖ్‌నగర్) సా.4.45; జగదాంబ (ఘట్‌కేసర్) 11.00, 2.00, 6.00, 9.00; ప్రసాద్స్ మల్టీప్లెక్స్ (ఎన్.టి.ఆర్.గార్డెన్స్) మ.2.00, రా.7.45; పి.వి.ఆర్. ఫోరమ్‌మాల్ (కూకట్‌పల్లి) ఉ.10.00, రా.7.30; పి.వి.ఆర్. సెంట్రల్ సా.4.00; రాఘవేంద్ర డీలక్స్ (మల్కాజ్‌గిరి) సా.6.15, రా.9.15; రాజధాని కాంప్లెక్స్ (దిల్‌సుఖ్‌నగర్) 11.00, 2.00, 6.00, 9.00; సంపూర్ణ (వనస్థలిపురం) ఉ.11.15, మ.2.15, రా.9.15; శ్రీదేవి (ఆర్.సి.పురం) 11.15, 2.15, 6.15, 9.15; శాంతి (నారాయణగూడ) 11.00, 2.00, 6.00, 9.00;

వివేకం:



ఆరాధన (తార్నాక) 11.00, 2.00, 6.00, 9.00; ఆసియన్ సినీస్క్వేర్ (ఉప్పల్) ఉ.10.40, సా.4.35, రా.10.40; ఆసియన్ జీపీఆర్ (కూకట్‌పల్లి) ఉ.10.40, రా.10.30; ఆసియన్ ఎమ్ క్యూబ్ (అత్తాపూర్) ఉ.10.40, సా.4.35; బీవీకే మల్టీప్లెక్స్ (ఎల్బీనగర్) ఉ.10.45, రా.7.30; బిగ్ సినిమాస్ సా.4.20, రా.10.40; సినీపొలీస్ (కూకట్‌పల్లి) ఉ.10.20, రా.10.40; సినీపొలీస్ (మల్కాజ్‌గిరి) ఉ.10.00, మ.1.05, రా.10.20; సినీపొలీస్ (అత్తాపూర్) ఉ.10.00, రా.7.15, 10.20; సినీమ్యాక్స్ (ఇనార్బిట్‌మాల్) ఉ.10.25, మ.1.20, రా.7.10, 10.50; సినీప్లానెట్ మల్టీప్లెక్స్ (కొంపల్లి) ఉ.10.40, సా.4.35; సినీమ్యాక్స్ (బంజారాహిల్స్) ఉ.10.15, రా.7.35; ఐనాక్స్ (బంజారాహిల్స్) ఉ.11.05, మ.1.40, రా.7.10, 10.10; ఐనాక్స్ ఎంపీ మాల్ (కాచిగూడ) మ.12.35, సా.4.45, రా.10.00; లక్ష్మీకళ సినీప్రైడ్ (మూసాపేట్) ఉ.11.15, సా.6.15; గెలాక్సీ సినిమా (టోలిచౌకి) 11.00, 2.00, 6.00, 9.00; కళ్యాణి మూవీమ్యాక్స్ (బోయిన్‌పల్లి) 11.00, 2.00, 6.00, 9.00; మిరాజ్ శాలిని శివాని (దిల్‌సుఖ్‌నగర్) ఉ.10.15, సా.4.10, రా.10.30; నర్తకి (అల్వాల్) 11.30, 2.30, 6.30, 9.30; ప్రసాద్స్ మల్టీప్లెక్స్ (ఎన్.టి.ఆర్.గార్డెన్స్) మ.1.00, రా.10.30; పి.వి.ఆర్. సెంట్రల్ ఉ.10.25, రా.7.10, 10.30; పి.వి.ఆర్. ఫోరమ్‌మాల్ (కూకట్‌పల్లి) ఉ.10.20, సా.4.40, రా.7.50, 11.00; ఆసియన్ రాధిక మల్టీప్లెక్స్ (కాప్రా) ఉ.10.40, సా.4.40; స్వప్న (కాటేదాన్) ఉ.11.15, సా.6.00; ఆసియన్ శివగంగ (దిల్‌సుఖ్‌నగర్) ఉ.11.00; ఎస్.వి.సి. మహాలక్ష్మి (కొత్తపేట్) ఉ.11.15, మ.2.15; స్వప్న (అబిడ్స్) 11.30, 2.30, 6.00, 9.15; శ్రీనివాస (ఉప్పల్) 11.15, 2.15, 6.15, 9.15; షా (హెచ్.ఎం.టి.చింతల్) ఉ.11.15, మ.2.30; శ్రీకృష్ణ (అలియాబాద్) 11.00, 2.00, 6.00, 9.00; శారద (కాప్రా) 11.00, 2.00, 6.00, 9.00; సంధ్య (ఆర్‌టీసీ క్రాస్‌రోడ్స్) 11.00, 2.00, 6.00, 9.00; టివోలీ సినిమా (జింఖానాగ్రౌండ్స్) ఉ.11.00, సా.4.45; టాకీటౌన్ (ఈసీఐఎల్) ఉ.11.15, సా.6.00;



ఆనందో బ్రహ్మ: ఆసియన్ సినీస్క్వేర్ (ఉప్పల్) మ.1.20, సా.4.40, రా.10.20; ఆసియన్ జీపీఆర్ (కూకట్‌పల్లి) సా.4.40, రా.7.50; ఆసియన్ ఎమ్ క్యూబ్ (అత్తాపూర్) మ.1.30, రా.10.40; బిగ్ సినిమాస్ (అమీర్‌పేట్) మ.1.30, రా.7.40; బీవీకే మల్టీప్లెక్స్ (ఎల్బీనగర్) ఉ.11.00, సా.4.30; సినీపొలీస్ (కూకట్‌పల్లి) ఉ.11.40, మ.2.15, రా.7.50; సినీపొలీస్ (మల్కాజ్‌గిరి) ఉ.11.00, మ.2.20, రా.7.55, 10.45; సినీపొలీస్ (అత్తాపూర్) ఉ.11.10, మ.2.00, రా.7.35; సినీప్లానెట్ మల్టీప్లెక్స్ (కొంపల్లి) ఉ.10.45, సా.4.45, రా.10.20; సినీమ్యాక్స్ (ఇనార్బిట్‌మాల్) ఉ.11.35, మ.2.20, రా.7.35, 10.20; సినీమ్యాక్స్ (బంజారాహిల్స్) మ.1.35, రా.8.00; దేవి (ఆర్‌టీసీ క్రాస్‌రోడ్స్) 11.00, 2.15, 5.45, 9.15; లక్ష్మీకళ (మూసాపేట్) ఉ.11.30, సా.6.30, రా.9.45; గోకుల్ (ఎర్రగడ్డ) 11.30, 2.30, 6.30, 9.30; కృష్ణ సినిమా (నాగారం) 11.00, 2.00, 6.00, 9.00; మిరాజ్ శాలిని శివాని (దిల్‌సుఖ్‌నగర్) రా.8.00; ఐనాక్స్ (బంజారాహిల్స్) మ.2.05, సా.4.35, రా.10.15; ఐనాక్స్ ఎంపీ మాల్ (కాచిగూడ) మ.12.45, రా.7.45; పి.వి.ఆర్. సెంట్రల్ మ.1.45, సా.4.30, రా.10.20; పి.వి.ఆర్. ఫోరమ్‌మాల్ (కూకట్‌పల్లి) ఉ.10.25, మ.2.20, సా.4.30, రా.7.35, 10.45; ప్రసాద్స్ మల్టీప్లెక్స్ (ఎన్.టి.ఆర్.గార్డెన్స్) మ.1.15, సా.4.15, రా.10.45; ఆసియన్ రాధిక మల్టీప్లెక్స్ (కాప్రా) సా.4.50, రా.10.40; సెన్సేషన్ సన్‌షైన్ (ఖైరతాబాద్) 11.00, 2.00, 9.00; సెలెక్ట్ (మచ్చబొల్లారం) 12.00, 3.00, 7.00, 10.00; ఎస్.వి.సి. మహాలక్ష్మి (కొత్తపేట్) సా.6.00, రా.9.00; ఆసియన్ శివగంగ (దిల్‌సుఖ్‌నగర్) మ.2.00, రా.9.00; షా (హెచ్.ఎం.టి.చింతల్) రా.9.45; శివపార్వతి (కూకట్‌పల్లి) 11.15, 2.30, 6.15, 9.30; వెంకటాద్రి (దిల్‌సుఖ్‌నగర్) 11.15, 2.15, 6.15, 9.15; తాళ్లూరి థియేటర్స్ (కుషాయిగూడ) ఉ.11.15, మ.2.15; టివోలీ సినిమా (జింఖానాగ్రౌండ్స్) మ.1.45, రా.7.45, 10.15; టాకీటౌన్ (ఈసీఐఎల్ క్రాస్‌రోడ్స్) రా.9.45;

ఇంగ్లిష్

ద డార్క్ టవర్:
సినీమ్యాక్స్ (ఇనార్బిట్‌మాల్) సా.4.20; ప్రసాద్స్ లార్జ్‌స్క్రీన్ మ.2.45; పి.వి.ఆర్. ఫోరమ్‌మాల్ (కూకట్‌పల్లి) మ.2.30, రా.8.10; పి.వి.ఆర్. సెంట్రల్ మ.2.35;

ఆనబెల్:
బిగ్ సినిమాస్ (అమీర్‌పేట్) సా.5.30, రా.8.20; సినీమ్యాక్స్ (ఇనార్బిట్‌మాల్) ఉ.11.00, మ.2.15, రా.8.30; సినీమ్యాక్స్ (బంజారాహిల్స్) సా.4.15; ఐనాక్స్ (బంజారాహిల్స్) ఉ.10.20, మ.3.40, రా.11.00; ఐనాక్స్ ఎంపీ మాల్ (కాచిగూడ) ఉ.10.15, సా.5.25, రా.10.20; మిరాజ్ శాలిని శివాని (దిల్‌సుఖ్‌నగర్) ఉ.11.30, రా.10.45; ప్రసాద్స్ లార్జ్‌స్క్రీన్ మ.12.30, సా.5.15, రా.11.00; పి.వి.ఆర్. సెంట్రల్ ఉ.11.30, సా.4.55, రా.8.20; పి.వి.ఆర్. ఫోరమ్‌మాల్ (కూకట్‌పల్లి) ఉ.10.15, మ.1.45, సా.5.05, రా.10.40; టివోలీ సినిమా (జింఖానాగ్రౌండ్స్) సా.4.55;

హిందీ

ఏ జెంటిల్‌మ్యాన్:
ఆసియన్ సినీస్క్వేర్ (ఉప్పల్) మ.1.50, రా.7.40; ఆసియన్ ఎమ్ క్యూబ్ (అత్తాపూర్) ఉ.10.30, రా.7.45; బీవీకే మల్టీప్లెక్స్ (ఎల్బీనగర్) సా.4.30; బిగ్ సినిమాస్ (అమీర్‌పేట్) మ.2.00, రా.7.30, 10.20; సినీప్లానెట్ మల్టీప్లెక్స్ (కొంపల్లి) మ.1.40, రా.10.30; సినీమ్యాక్స్ (ఇనార్బిట్‌మాల్) ఉ.10.40, మ.1.35, రా.7.15, 10.10; సినీమ్యాక్స్ (బంజారాహిల్స్) ఉ.10.25, సా.4.25, రా.11.05; ఐనాక్స్ (బంజారాహిల్స్) ఉ.10.00, మ.12.50, రా.7.35, 10.35; ఐనాక్స్ ఎంపీ మాల్ (కాచిగూడ) ఉ.10.00, మ.3.20, రా.7.45, 10.30; లక్ష్మీకళ సినీప్రైడ్ (మూసాపేట్) సా.5.45; మిరాజ్ శాలిని శివాని (దిల్‌సుఖ్‌నగర్) సా.4.55, రా.7.45, 10.15; పి.వి.ఆర్. సెంట్రల్ ఉ.10.10, మ.1.05, రా.7.25, 10.50; రామకృష్ణ (అబిడ్స్) సా.6.00, రా.9.15; ప్రసాద్స్ మల్టీప్లెక్స్ (ఎన్.టి.ఆర్.గార్డెన్స్) ఉ.10.00, మ.3.15, సా.5.45, రా.11.00; పి.వి.ఆర్. ఫోరమ్‌మాల్ (కూకట్‌పల్లి) ఉ.10.45, మ.12.50, సా.5.00, రా.7.55, 10.50; ఆసియన్ రాధిక మల్టీప్లెక్స్ (కాప్రా) రా.10.45; సెన్సేషన్ ఇన్‌సోమ్నియా (ఖైరతాబాద్) మ.12.00, రా.7.00, 10.00; టాకీటౌన్ (ఈసీఐఎల్ క్రాస్‌రోడ్స్) ఉ.11.15, రా.9.30; టివోలీ సినిమా (జింఖానాగ్రౌండ్స్) ఉ.11.00, రా.7.40, 10.30; వెంకటరమణ మెగాప్లెక్స్ (కాచిగూడ) 11.30, 2.30, 6.00, 9.15;

ఖైదీ బ్యాండ్:
బిగ్ సినిమాస్ (అమీర్‌పేట్) సా.5.00; సినీమ్యాక్స్ (ఇనార్బిట్‌మాల్) మ.1.55, రా.10.55; సినీమ్యాక్స్ (బంజారాహిల్స్) మ.1.45; మిరాజ్ శాలిని శివాని (దిల్‌సుఖ్‌నగర్) మ.1.30; ముక్తా ఎ2 రామకృష్ణ (అబిడ్స్) ఉ.11.30, మ.2.30; ఐనాక్స్ (బంజారాహిల్స్) మ.2.05; ఐనాక్స్ ఎంపీ మాల్ (కాచిగూడ) సా.5.00; ప్రసాద్స్ మల్టీప్లెక్స్ (ఎన్.టి.ఆర్.గార్డెన్స్) రా.8.15; పి.వి.ఆర్. సెంట్రల్ సా.5.05; పి.వి.ఆర్. ఫోరమ్‌మాల్ (కూకట్‌పల్లి) ఉ.11.40, రా.8.00; టివోలీ సినిమా (జింఖానాగ్రౌండ్స్) మ.12.50, రా.7.30;

బరేలీ కీ బర్ఫీ:
సినీమ్యాక్స్ (ఇనార్బిట్‌మాల్) సా.4.30; ఐనాక్స్ (బంజారాహిల్స్) ఉ.11.10; ఐనాక్స్ ఎంపీ మాల్ (కాచిగూడ) మ.12.20; ప్రసాద్స్ మల్టీప్లెక్స్ (ఎన్.టి.ఆర్.గార్డెన్స్) సా.5.45; పి.వి.ఆర్. ఫోరమ్‌మాల్ (కూకట్‌పల్లి) సా.5.30; టివోలీ సినిమా (జింఖానాగ్రౌండ్స్) రా.10.00;

బాబు మొషాయ్ బందూక్ బాజ్:
ఆసియన్ సినీస్క్వేర్ (ఉప్పల్) సా.4.40;బిగ్ సినిమాస్ (అమీర్‌పేట్) మ.1.40; సినీమ్యాక్స్ (ఇనార్బిట్‌మాల్) సా.4.30; ఐనాక్స్ (బంజారాహిల్స్) సా.4.35; ఐనాక్స్ ఎంపీ మాల్ (కాచిగూడ) రా.7.35; మిరాజ్ శాలిని శివాని (దిల్‌సుఖ్‌నగర్) మ.2.00; పద్మావతి సినీప్లెక్స్ (కాచిగూడ) 11.30, 2.30, 6.00, 9.15; పి.వి.ఆర్. సెంట్రల్ మ.2.00; ప్రసాద్స్ మల్టీప్లెక్స్ (ఎన్.టి.ఆర్.గార్డెన్స్) రా.10.45; పి.వి.ఆర్. ఫోరమ్‌మాల్ (కూకట్‌పల్లి) సా.5.15; టివోలీ సినిమా (జింఖానాగ్రౌండ్స్) సా.5.00;

టాయ్‌లెట్–ఏక్ ప్రేమ్ కథ:
ఐనాక్స్ (బంజారాహిల్స్) రా.10.20; ఐనాక్స్ ఎంపీ మాల్ (కాచిగూడ) రా.10.10; పి.వి.ఆర్. ఫోరమ్‌మాల్ (కూకట్‌పల్లి) మ.1.40;

స్నిఫ్:
ఆసియన్ ఎమ్ క్యూబ్ (అత్తాపూర్) సా.4.55; బిగ్ సినిమాస్ (అమీర్‌పేట్) మ.12.00; సినీమ్యాక్స్ (ఇనార్బిట్‌మాల్) సా.4.35; ఐనాక్స్ (బంజారాహిల్స్) మ.1.55; ఐనాక్స్ ఎంపీ మాల్ (కాచిగూడ) మ.3.00; ప్రసాద్స్ మల్టీప్లెక్స్ (ఎన్.టి.ఆర్.గార్డెన్స్) మ.3.45; పి.వి.ఆర్. ఫోరమ్‌మాల్ (కూకట్‌పల్లి) రా.8.15; టివోలీ సినిమా (జింఖానాగ్రౌండ్స్) మ.3.00;

లాంగ్‌జంప్‌లో హర్షితకు స్వర్ణం

ఐసీఎస్‌ఈ, ఐఎస్‌సీ స్కూల్స్ అథ్లెటిక్స్ మీట్

సాక్షి, హైదరాబాద్: తెలంగాణ, ఏపీ రీజియన్ ఐసీఎస్‌ఈ, ఐఎస్‌సీ స్కూల్స్ స్పోర్ట్స్ మీట్‌లో సెయింట్ జోసెఫ్ పబ్లిక్ స్కూల్ విద్యార్థిని కె. హర్షిత సత్తా చాటింది. గచ్చిబౌలిలోని జీఎంసీ బాలయోగి స్టేడియంలో జరిగిన ఈ టోర్నీలో స్వర్ణంతో మెరిసింది. మంగళవారం జరిగిన సీనియర్ బాలికల లాంగ్ జంప్ ఫైనల్లో హర్షిత 4.81మీ. దూరం జంప్ చేసి అగ్రస్థానంలో నిలవగా, కసక్ విజయ్‌వర్గీ (సెయింట్ జోసెఫ్ పబ్లిక్ స్కూల్) 4.37మీ. జంప్ చేసి రజతాన్ని గెలుచుకుంది. ఈ ఈవెంట్‌లో మూవికా రెడ్డి (అభ్యాస స్కూల్, 3.96మీ.) కాంస్యాన్ని సాధించింది. సీనియర్ బాలుర విభాగంలో అభ్యాస స్కూల్‌కు చెందిన సత్యవర్దన్ రెడ్డి 5.87మీ. దూరం జంప్ చేసి స్వర్ణాన్ని సాధించారు. సుజాత పబ్లిక్ స్కూల్‌కు చెందిన కార్తీక్‌సింగ్ (5.84మీ.) రజతాన్ని, ఎం.వినయ్ రావు (షేర్‌వుడ్; 5.18మీ.) కాంస్య పతకాలను గెలుచుకు న్నారు. జూనియర్ బాలికల 800మీ. పరుగు లో శ్రీసాయి పబ్లిక్ స్కూల్‌కు చెందిన టి. నిఖితారెడ్డి, కె.కీర్తన సత్తా చాటారు. నిఖిత పరుగును 2 నిమిషాల 30.09 సెకన్లలో పూర్తి చేసి అగ్రస్థానాన్ని దక్కించుకోగా, కె.కీర్తన (2ని.40.05సె), ఎం.నిత్యారెడ్డి(సెయింట్ జోసెఫ్; 2ని 43.04సె.) వరుసగా రెండు, మూడు స్థానాల్లో నిలిచారు. సీనియర్ బాలుర షాట్‌పుట్ విభాగంలో డీఎస్ జాన్సన్ (జాన్సన్ గ్రామర్ స్కూల్), కార్తీక్ సింగ్ (సుజాత పబ్లిక్ స్కూల్), శ్రీనివాస్ (అభ్యాస రెసిడెన్షియల్ స్కూల్) వరుసగా తొలి మూడు స్థానాలను సాధించారు. పోటీల అనంతరం జరిగిన బహుమతి ప్రదాన కార్యక్రమంలో ఐపీఎస్ జె. పూర్ణచంద్ర రావు ముఖ్య అతిథిగా విచ్చేశారు.


హర్షిత


కసక్ విజయ్ వర్గీ

ఇతర ఈవెంట్‌ల విజేతల వివరాలు

- 800మీ. పరుగు జూనియర్ బాలురు: 1. ఆర్. సాకేత్ రెడ్డి (శ్రీసాయి పబ్లిక్ స్కూల్), 2. కె. గౌతమ్ (హైదరాబాద్ పబ్లిక్ స్కూల్), 3. సి. లోకేశ్వర్ రెడ్డి (సెయింట్ జోసెఫ్ స్కూల్).
- సీనియర్ బాలికలు: 1. వింధ్య (రిషి వ్యాలీ), 2. అలీనా సఫి (నాసర్), 3. అనుష్క (అభ్యాస).
- సీనియర్ బాలురు: 1. శ్రీసాయి చంద్ర (జాన్సన్ గ్రామర్), 2. హర్ష్ (హెచ్‌పీఎస్), 3. రవికిరణ్ (జాన్సన్ గ్రామర్).
- డిస్కస్ త్రో జూనియర్ బాలికలు: 1. జి. తేజస్విని (శ్రీసాయి పబ్లిక్ స్కూల్), 2. భవ్యశ్రీ, 3. తాహెరా (నాసర్).
- సీనియర్ బాలురు: 1. డేన్ సిడ్నీ జాన్సన్ (జాన్సన్ గ్రామర్), 2. అచ్యుత్ రామ్ (సుజాత), 3. సాయి నరసింహా రెడ్డి (అభ్యాస).
- షాట్‌పుట్ సీనియర్ బాలురు: 1. డేన్ సిడ్నీ జాన్సన్ (జాన్సన్ గ్రామర్), 2. కార్తీక్ సింగ్ (సుజాత), 3. శ్రీనివాస్ (అభ్యాస).
- జూనియర్ బాలురు: 1. నితిన్ కుమార్, 2. శ్రీచరణ్ రెడ్డి (అభ్యాస), 3. బాలాజీ కృష్ణ (హెచ్‌పీఎస్).
- 100 మీ. జూనియర్ బాలురు: 1. విభాస్కర్ కుమార్ (శ్రీసాయి పబ్లిక్ స్కూల్), 2. బాలాజీ కృష్ణ(హెచ్‌పీఎస్), ప్రణవ్ (టింపనీ స్కూల్).
- సీనియర్ బాలురు: 1. హరీశ్ అగస్త్యన్ (జాన్సన్ గ్రామర్ స్కూల్), 2. రిత్విక్ రెడ్డి (అభ్యాస), 3. డేన్ సిడ్నీ జాన్సన్ (జాన్సన్ గ్రామర్ స్కూల్).
- సీనియర్ బాలికలు: 1. కె. హర్షిత (సెయింట్ జోసెఫ్ పబ్లిక్ స్కూల్), 2.కె. విజయ్‌వర్గి, 3. విన్నీ మాథ్యూ (సెయింట్ ఆన్స్).
- జూనియర్ బాలికలు: 1. వి. శ్రీహర్షిణి (శ్రీసాయి పబ్లిక్ స్కూల్), 2. ప్రసన్న లక్ష్మి (రమాదేవి పబ్లిక్ స్కూల్), 3. కె. కీర్తన (శ్రీసాయి పబ్లిక్ స్కూల్).

ధ్యాన్‌చంద్ సేవలు చిరస్మరణీయం

శాట్స్ చైర్మన్ వెంకటేశ్వర్ రెడ్డి

గచ్చిబౌలి: ఒలింపిక్స్‌లో దేశానికి మూడు సార్లు స్వర్ణ పతకాలు సాధించి పెట్టిన భారత హాకీ జట్టు కెప్టెన్ ధ్యాన్‌చంద్ సేవలు చిరస్మరణీయమని రాష్ట్ర ప్రాధికార సంస్థ (శాట్స్) చైర్మన్ అల్లిపురం వెంకటేశ్వర్ రెడ్డి కొనియాడారు. జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం స్థానిక హాకీ స్టేడియంలోని ధ్యాన్‌చంద్ విగ్రహానికి ఆయన పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధ్యాన్‌చంద్‌ను స్ఫూర్తిగా తీసుకొని క్రీడాకారులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బాల్‌రాజ్ క్రీడాభివృద్ధికి కావాల్సిన మౌలిక వసతులు కల్పించేందుకు తన వంతు కృషి చేస్తానని అన్నారు. శాట్స్ ఎండీ దినకర్‌బాబు మాట్లాడుతూ క్రీడల పట్ల నిబద్ధతతో ఉండాలని క్రీడాకారులకు సూచించారు.


ధ్యాన్‌చంద్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన శాట్స్ చైర్మన్ వెంకటేశ్వర్‌రెడ్డి, ఎండీ దినకర్ బాబు, ఎమ్మెల్యే బాల్‌రాజ్, తదితరులు

హాకీలో అంతర్జాతీయ స్థాయిలో రాణించి భారత్ పేరును ప్రపంచానికి చాటిచెప్పారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ద్రోణాచార్య అవార్డు గ్రహీత రమేష్ తదితరులు పాల్గొన్నారు.

రెండో రౌండ్‌లో రిత్విక్, రష్మిక

సాక్షి, హైదరాబాద్: అంతర్జాతీయ టెన్నిస్ సమాఖ్య (ఐటీఎఫ్) జూనియర్స్ టెన్నిస్ టోర్నమెంట్‌లో నగరానికి చెందిన క్రీడాకారులు రిత్విక్ చౌదరి బొల్లిపల్లి, భమిడిపాటి శ్రీవల్లి రష్మిక ముందంజ వేశారు. ఎల్బీ స్టేడియంలోని శాట్స్ టెన్నిస్ కాంప్లెక్స్‌లో జరుగుతోన్న ఈ టోర్నీలో వీరిద్దరూ శుభారంభం చేశారు. మంగళవారం జరిగిన బాలుర సింగిల్స్ తొలిరౌండ్‌లో రిత్విక్ 6–1, 6–2తో తీర్థ శశాంక్ మాచెర్లపై గెలుపొందాడు. బాలికల విభాగంలో శ్రీవల్లి రష్మిక 6–2, 6–0తో అనన్య కొత్తకోట (అమెరికా)ను ఓడించి రెండోరౌండ్‌లో అడుగుపెట్టింది. ఇతర మ్యాచ్‌ల్లో శ్రావ్య శివాని 6–4, 6–3తో శ్రేయ తటవర్తిపై, ముబాషిరా షేక్ అంజుమ్ 6–0, 6–2తో సోనాషి భట్నాగర్‌పై గెలుపొందారు.

ఫైనల్లో హెచ్‌సీఏ ఎలెవన్, ఎయిరిండియా

సాక్షి, హైదరాబాద్: అఖిల భారత మొయినుద్దౌలా గోల్డ్‌కప్ క్రికెట్ టోర్నమెంట్‌లో హెచ్‌సీఏ ఎలెవన్, ఎయిరిండియా జట్లు ఫైనల్‌కు చేరుకున్నాయి. మంగళవారం జరగాల్సిన సెమీఫైనల్ మ్యాచ్‌లు వర్షం కారణంగా జరగలేదు. దీంతో మెరుగైన నెట్ రన్‌రేట్ కారణంగా హెచ్‌సీఏ, ఎయిరిండియా జట్లు టైటిల్ పోరుకు అర్హత సాధించాయి. సెమీఫైనల్లో ఎయిరిండియాతో ఆంధ్రా కోల్ట్స్, హెచ్‌సీఏ ఎలెవన్‌తో బరోడా సీఏ జట్లు తలపడాల్సి ఉండగా వర్షం కారణంగా ఈ మ్యాచ్‌లు రద్దయ్యాయి. ఉప్పల్‌లోని రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ స్టేడియంలో రేపు ఫైనల్ జరుగుతుంది.

సెయింట్ ప్యాట్రిక్స్‌కు మిశ్రమ ఫలితాలు

సాక్షి, హైదరాబాద్: దేవసియా స్మారక ఇంటర్ స్కూల్ బాస్కెట్‌బాల్ టోర్నమెంట్‌లో సెయింట్ ప్యాట్రిక్స్ జట్టుకు మిశ్రమ ఫలితాలు ఎదురయ్యాయి. మంగళవారం ప్రారంభమైన ఈ టోర్నీలో ఆతిథ్య సెయింట్ ప్యాట్రిక్స్ జట్టు ఒక మ్యాచ్‌లో గెలిచి మరో మ్యాచ్‌లో ఓటమి పాలైంది. మొదట జరిగిన బాలుర లీగ్ మ్యాచ్‌ల్లో సెయింట్ ప్యాట్రిక్స్ 25–17తో భారతీయ విద్యాభవన్‌పై గెలుపొందింది. మరో మ్యాచ్‌లో 21–27తో ఫ్యూచర్ కిడ్స్ చేతిలో పరాజయం పాలైంది. ఈ టోర్నీ బాలికల విభాగంలో ఆర్మీ పబ్లిక్ స్కూల్ శుభారంభం చేసింది. తొలి లీగ్ మ్యాచ్‌లో 21–20తో సెయింట్ పాయిస్ హైస్కూల్‌పై విజయం సాధించింది. ఇతర మ్యాచ్‌ల్లో సెయింట్ జోసెఫ్ హబ్సిగూడ 14–8తో గీతాంజలి దేవాశ్రయ్‌పై, సెయింట్ ఆన్స్ బొల్లారం 8–2తో సెయింట్ ఆంథోని 'బి' జట్టుపై గెలుపొందాయి.


సెయింట్ ప్యాట్రిక్స్, భారతీయ విద్యా భవన్ జట్ల మధ్య మ్యాచ్‌లోని దృశ్యం

క్వార్టర్స్‌లో సింధు

సాక్షి, హైదరాబాద్: అఖిల భారత టెన్నిస్ సంఘం (ఏఐటీఏ–ఐటా) ఓపెన్ టెన్నిస్ టోర్నమెంట్‌లో తెలంగాణ అమ్మాయి జనగాం సింధు నిలకడగా రాణిస్తోంది. బెంగళూరులో జరుగుతోన్న ఈ టోర్నీలో సింధు క్వార్టర్ ఫైనల్‌కు చేరుకుంది. మంగళవారం జరిగిన మహిళల సింగిల్స్ ప్రిక్వార్టర్స్ మ్యాచ్‌లో సింధు 7–6 (7/4), 6–1తో సి. మోనాలిసా (మహారాష్ట్ర)పై విజయం సాధించింది. మరో ప్రిక్వార్టర్స్ మ్యాచ్‌లో ఏపీ అమ్మాయి మౌలిక రామ్ 7–6 (7/3), 6–3తో నిఖిత (కర్ణాటక)పై నెగ్గి క్వార్టర్స్‌కు చేరుకుంది. క్వార్టర్ ఫైనల్లో సింధు తమిళనాడుకు చెందిన కావ్యతో తలపడుతుంది.



భవిష్యం

మేషం: ముఖ్యమైన కార్యక్రమాలు ముందుకు సాగవు. ధనవ్యయం. ముఖ్య నిర్ణయాలలో మార్పులు. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలు నిరుత్సాహవంతంగా ఉంటాయి.

వృషభం: పరిస్థితులు అనుకూలిస్తాయి. సంఘంలో గౌరవం. ఆధ్యాత్మిక చింతన. వ్యవహారాలలో విజయం. వ్యాపారాలు ఊపందుకుంటాయి. ఉద్యోగులకు ఉన్నతహోదాలు.



మిథునం: కొత్త వ్యక్తుల పరిచయం. శుభవార్తలు. ఆర్థికాభివృద్ధి. పాత సంఘటనలు గుర్తుకు తెచ్చుకుంటారు. విద్యావకాశాలు. వృత్తి, వ్యాపారాలలో కొత్త ఆశలు.

కర్కాటకం: ఎంత శ్రమ పడ్డా ఫలితం కనిపించదు. భూవివాదాలు. ఆలోచనలు నిలకడగా ఉండవు. ఆధ్యాత్మిక చింతన. అనారోగ్య సూచనలు. వ్యాపార, ఉద్యోగాలలో గందరగోళ పరిస్థితి.

సింహం: పనుల్లో జాప్యం. ఆర్థిక ఇబ్బందులు. దూరప్రయాణాలు. ఆలయాలు సందర్శిస్తారు. బంధువర్గంతో అకారణ వైరం. వ్యాపార, ఉద్యోగాలలో చిక్కులు.

కన్య: అనుకున్న పనులు విజయవంతంగా సాగుతాయి. ఆర్థిక ప్రగతి. వస్తులాభాలు. చిన్ననాటి స్నేహితుల కలయిక. విందువినోదాలు. వృత్తి, వ్యాపారాలు సాఫీగా సాగుతాయి.

తుల: కొత్త రుణాలు చేస్తారు. ఆలోచనలు నిలకడగా ఉండవు. బంధుమిత్రులతో విభేదాలు. ఆరోగ్యభంగం. వ్యాపారాలు నిరాశ కలిగిస్తాయి. ఉద్యోగులకు అదనపు పనిభారం.

వృశ్చికం: కుటుంబంలో శుభకార్యాలు. రాబడి ఆశాజనకంగా ఉంటుంది. సన్నిహితులతో ఉత్సాహంగా గడుపుతారు. కొన్ని వివాదాల నుంచి బయటపడతారు. వృత్తి, వ్యాపారాలలో అనుకూలత.

ధనుస్సు: ఆదాయం అంతగా కనిపించదు. ఆస్తి వివాదాలు. ఆకస్మిక ప్రయాణాలు. అనారోగ్యం. వ్యాపార విస్తరణ యత్నాలు మందగిస్తాయి. ఉద్యోగులకు శ్రమాధిక్యం.

మకరం: నూతన కార్యక్రమాలకు శ్రీకారం. శుభవార్తలు. ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది. ఆహ్వానాలు అందుతాయి. ముఖ్య నిర్ణయాలు. వృత్తి, వ్యాపారాలలో పురోగతి.

కుంభం: చిన్ననాటి సంఘటనలు గుర్తుకు వస్తాయి. సభలు, సమావేశాలలో పాల్గొంటారు. పాత బాకీలు వసూలవుతాయి. వ్యాపారాలు, ఉద్యోగాలు సంతృప్తినిస్తాయి.

మీనం: రుణాలు చేస్తారు. ఆకస్మిక ప్రయాణాలు. ఆరోగ్య, కుటుంబసమస్యలు. వ్యయ ప్రయాసలు. మిత్రుల నుంచి ఒత్తిడులు. వృత్తి, వ్యాపారాలు సాదాసీదాగా ఉంటాయి.

– సింహంభట్ల సుబ్బారావు

తిరుమల సమాచారం

తిరుమలలో మంగళవారం భక్తుల రద్దీ తగ్గింది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 8 కంపార్టుమెంట్లు నిండాయి.

సా. 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:

ఉచిత గదులు	– 3 ఖాళీ
రూ.50 గదులు	– 7 ఖాళీ
రూ.100 గదులు	– 25 ఖాళీ
రూ.500 గదులు	– 10 ఖాళీ

సేవలు

సహస్రదీపాలంకరణ సేవ	– 250 ఖాళీ
వసంతోత్సవం	– 200 ఖాళీ
ఆర్జిత బ్రహ్మోత్సవం	– 230 ఖాళీ

బుధవారం ప్రత్యేక సేవ : సహస్రకలశాభిషేకం

వాతావరణం

రానున్న 24 గంటల్లో గుజరాత్, కొంకణ్, ముంబైలల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయి. ఉత్తరాఖండ్, కేరళ, కర్ణాటక, ఒడిశా, తూర్పు రాజస్తాన్, ఈశాన్య రాష్ట్రాల్లో ఓ మోస్తరు వర్షపాతం నమోదవుతుంది. దక్షిణ తమిళనాడు, జమ్మూ కశ్మీర్ వాయవ్య ప్రాంతం మినహా దేశంలోని మిగిలిన ప్రాంతాల్లో అక్కడక్కడ చెదురుమదురు వర్షాలు కురుస్తాయి.

హైదరాబాద్ వాతావరణం

గరిష్టం కనిష్టం
29.0°/22.1°

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	35.4	27.0
కోల్‌కతా	32.8	25.6
బెంగళూరు	26.6	20.6
ముంబై	28.2	24.1
చెన్నై	33.8	25.7

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట
కర్నూలు	33.7/24.3	రాజమండ్రి	30.9/25.5
ఒంగోలు	33.7/24.3	తాడేపల్లిగూడెం	30.9/25.5
అనంతపురం	33.6/24.7	వరంగల్	30.7/24.5
చిత్తూరు	33.5/25.4	కరీంనగర్	30.6/24.8
తిరుపతి	33.5/25.4	శ్రీకాకుళం	30.5/25.0
నెల్లూరు	33.4/25.0	విజయనగరం	30.5/25.0
కడప	33.2/25.0	ఆదిలాబాద్	30.1/22.1
విజయవాడ	33.0/24.5	విశాఖపట్నం	29.7/24.4
గుంటూరు	32.2/24.6	హైదరాబాద్	29.0/22.1
నల్లగొండ	31.6/23.6	రంగారెడ్డి	29.0/22.1
ఖమ్మం	31.6/21.0	నిజామాబాద్	28.9/23.9
కాకినాడ	31.1/25.0	మెదక్	28.8/21.2
ఏలూరు	30.9/25.5	మహబూబ్‌నగర్	28.7/22.1

సమాచారం

3 నుంచి నల్సార్‌లో ఐఐఎల్ సమావేశాలు

శామీర్‌పేట: అంతర్జాతీయ న్యాయసంస్థ (ఐడీఐ–ఐఐఎల్) 78వ సమావేశాలు సెప్టెంబర్ 3 నుంచి 10 వరకు మీర్‌పేట లోని నల్సార్ లా వర్సిటీలో జరుగుతా యని వైస్‌చాన్స్‌లర్ ఫైజాన్‌ముస్తఫా, రిజిస్ట్రార్ బాలకిష్టారెడ్డి తెలిపారు. మంగళవారం వారు విలేకరులతో మాట్లాడుతూ... ప్రపంచశాంతి కోసం అంతర్జాతీయ న్యాయశాస్త్రం పని చేయాలనే ఉద్దేశంతో న్యాయనిపుణులు 1873లో బెల్జియంలో అంతర్జాతీయ న్యాయ సంస్థ (ఇనిస్టిట్యూట్ డె డ్రాయిట్ ఇంటర్నేషనల్–ఐడీఐ–ఐఐఎల్) ను ప్రారంభించారన్నారు. మన దేశంలో మొదటిసారి ఈ సంస్థ 78వ సమావేశాలు నల్సార్ లా వర్సిటీలో నిర్వహిస్తుండటం గర్వకారణమన్నారు. దాదాపు 60 దేశాలకు చెందిన అంతర్జాతీయ న్యాయశాస్త్రనిపుణులు ఈ సమావేశాల్లో పాల్గొంటారన్నారు.

డాక్టర్ లక్ష్మణ్‌కు బంజారా కీర్తిరత్న అవార్డు



అవార్డు అందుకుంటున్న లక్ష్మణ్

బంజారాహిల్స్: బంజారా తీజ్ మేళా–2017లో భాగంగా బంజారా కీర్తి రత్న అవార్డు ప్రదానోత్సవం మంగళవారం రవీంద్రభారతిలో ఘనంగా జరిగింది. తెలంగాణ పర్యాటక శాఖ–బంజారా సమాచార్ సంయుక్తాధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన ప్రముఖ మానసిక శాస్త్రవేత్త డాక్టర్ పి.లక్ష్మణ్‌కు బంజారా కీర్తిరత్న అవార్డు ప్రదానం చేశారు. అమెరికన్ సైకాలజికల్ అసోసియేషన్ మెంబర్ అయిన లక్ష్మణ్ తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో లైఫ్ టైమ్ అచీవ్‌మెంట్ అవార్డును అందుకోవడంతో పాటు 5143 శిక్షణ కార్యక్రమాల ద్వారా 16 లక్షల 13 వేల మందికి శిక్షణ ఇచ్చారు. వీటన్నింటినీ దృష్టిలో పెట్టుకొని ఆయనకు ఈ అవార్డు అందజేశారు. కార్యక్రమంలో గిరిజన సహకార సంస్థ చైర్మన్ గాంధీనాయక్, మాజీ ఐపీఎస్ అధికారి జగన్నాథరావు, బంజారా సమాచార్ ఎడిటర్ వంశీనాయక్ తదితరులు పాల్గొన్నారు.

శంకరమఠంలో లక్ష గరిక పూజ



యాప్రాల్: నవరాత్రి మహోత్సవాల సందర్భంగా సైనిక్‌పురి శృంగేరి శంకరమఠం ఆలయంలోని గణనాథునికి మంగళవారం ప్రత్యేక పూజలు, హోమాలు ఘనంగా నిర్వహించారు. నిత్య అలంకరణలో భాగంగా మంగళవారం స్వామివారు దుర్వాలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఉదయం గణపతి హోమం, స్వేతార్క పుష్ప హోమం, గణపతి మోదకార్చన, రుద్ర త్రిషతి, గణపతి నవార్ణ పూజ నిర్వహించారు. అలాగే లక్ష గరిక పూజ అత్యంత వైభవంగా నిర్వహించారు. కాగా, ఈ నెల 31న ఆలయంలోని శారదాంబ అమ్మవారికి తేనెతో నిర్వహించే మేధాసూక్తాభిషేకం, సరస్వతి హోమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని ఆలయ ధర్మాధికారి పండరీనాథ్ కోరారు.

దేనా బ్యాంక్ మెగా క్రెడిట్ క్యాంప్



సాక్షి, సిటీబ్యూరో: దేనా బ్యాంక్ జోనల్ కార్యాలయం ఆధ్వర్యంలో మంగళవారం మెగా క్రెడిట్ క్యాంప్ నిర్వహించారు. బ్యాంక్ ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ రమేష్ ఎస్.సింగ్ పాల్గొని రూ.67 కోట్ల విలువైన రుణ పంపిణీ పత్రాలను లబ్ధిదారులకు అందజేశారు. అలాగే ప్రాధాన్యత వారీగా మరో రూ.60 కోట్ల రుణాలను విడుదల చేశారు. వ్యవసాయం, స్వయంసహాయక సంఘాలకు ముద్ర పథకం కింద రుణాలు అందజేశారు. ఎడ్యుకేషన్‌తో పాటు, చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు సైతం రుణాలు మంజూరు చేశారు. కార్యక్రమంలో జోనల్ మేనేజర్ అశ్విన్ హెచ్ దలాల్, డిప్యూటీ జోనల్ మేనేజర్ పీవీఆర్ఎస్ ప్రకాశ్‌రావు తదితరులు పాల్గొన్నారు.

3న బ్రాహ్మణ ఉచిత వివాహ పరిచయ వేదిక

సాక్షి, సిటీబ్యూరో: శ్రీ రామనుజ సేవా ట్రస్టు, కాప్రానగర్ బ్రాహ్మణ సేవా సమాఖ్య సంయుక్తాధ్వర్యంలో సెప్టెంబర్ 3 (ఆదివారం)న శ్రీవైష్ణవ మధ్వ బ్రాహ్మణులు, వైష్ణవ, స్మార్థ పురోహితులు, అర్చకుల కోసం ఉచిత వివాహ పరిచయ వేదిక నిర్వహించనున్నారు. హబ్సిగూడ నుంచి ఈసీఐఎల్‌కు వెళ్లే దారిలో ఉన్న హెచ్‌సీఎల్ బస్టాప్ దగ్గరలోని నెహ్రూనగర్‌లోని శ్రీరామానుజ మందిరంలో 3వ తేదీ మధ్యాహ్నం 12.00 నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఈ వివాహ పరిచయ వేదిక కొనసాగుతుందని నిర్వాహకులు తెలిపారు. ఈ వేదికలో వధూవరులు ఉచితంగా పాల్గొనవచ్చు. వరుడు, వధువులు పేరు నమోదు చేసుకోవాలి. కార్యక్రమంలో ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్, ఎమ్మెల్సీ రామచంద్రరావు, ప్రభుత్వ ప్రతినిధి వేణుగోపాలాచారి పాల్గొంటారు.

వికలాంగుల హక్కుల జాతీయ వేదిక నూతన కమిటీ ఎన్నిక



మాట్లాడుతున్న ప్రధాన కార్యదర్శి అడివయ్య

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: వికలాంగుల హక్కుల జాతీయ వేదిక (ఎన్‌పీఆర్‌డీ) తెలంగాణ రాష్ట్ర నూతన కమిటీని మంగళవారం ఎన్నుకున్నారు. సుంద రయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన సమావేశంలో గౌరవ అధ్యక్షుడిగా ఎం.జనార్దన్ రెడ్డి, అధ్యక్షుడిగా గోరెంకల నర్సింహ, ప్రధాన కార్యదర్శిగా ఎం.అడివయ్య, కోశాధికారిగా ఆర్.వెంకటేశ్, ఉపాధ్యక్షుడిగా పి.నర్సిరెడ్డి, టి.వరమ్మ, యశోద, సహాయ కార్యదర్శులుగా కె.వెంకట్, బి.గణేశ్, సయ్యద్ ఖాజాలతో పాటు 91 మందితో రాష్ట్ర కమిటీని ఎన్నుకున్నారు. అనంతరం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నర్సింహ, అడివయ్య విలేకరులతో మాట్లాడుతూ.. వికలాంగుల గురుకుల విద్యా సంస్థల సాధన కోసం రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం చేస్తున్నట్టు చెప్పారు. విద్య, ఉద్యోగాల్లో వికలాంగులకు 5 శాతం రిజర్వేషన్, డబుల్ బెడ్ రూం పథకాల్లో అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు.

నితీష్‌పై నిర్ణయం తీసుకుంటాం: శరద్‌యాదవ్

హిమాయత్‌నగర్: జనతాదళ్ (యు) జాతీయ సమావేశాలు సెప్టెంబర్ 17,18 తేదీల్లో ఢిల్లీ నిర్వహిస్తామని ఆ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు శరద్‌యాదవ్ తెలిపారు. మంగళవారం బషీర్‌బాగ్‌లోని దేశోద్ధారక భవన్‌లో పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి అరుణ్ శ్రీవాత్సవ్‌తో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడారు. కొంతకాలంగా బీహార్ ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ పార్టీకి వ్యతిరేకంగా పని చేస్తున్నారని, ఆయనపై పార్టీ జాతీయ సమావేశాల్లో ఓ నిర్ణయం తీసుకుంటామని ప్రకటించారు. కేంద్రప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరిని ప్రజల్లోకి తీసుకెళ్లి, బీజేపీ వ్యతిరేక శక్తులను ఏకం చేస్తామన్నారు. అందులో భాగంగా దేశమంతా పర్యటిస్తున్నామన్నారు. 1969 తెలంగాణ రాష్ట్ర సాధన తొలిదశ ఉద్యమకారులంతా ఏకమై ఒక రాజకీయ పార్టీతో కలిసి పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు 1969 తెలంగాణ ఉద్యమకారుడు డి.శంకర్ ప్రకటించారు. ఈ సందర్భంగా పలువురు బీసీ సంఘాల నాయకులు తమ మద్దతు తెలిపారు. సమావేశంలో తెలంగాణ వనరుల పరిరక్షణ కమిటీ సభ్యుడు హరి, టీజేఏసీ సభ్యుడు శ్రీహరి, సామాజికవేత్త వెంకటేష్, బీసీ సంఘం అధ్యక్షుడు మేకపోతుల నరేందర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మీ కార్యక్రమాల వివరాలను sakshicitydiary@gmail.comకు మెయిల్ చేయండి.

స.హ చట్టాన్ని కాపాడుకోవాలి

కేంద్ర సమాచార కమిషనర్ మాడభూషి శ్రీధర్



మాట్లాడుతున్న శ్రీధర్, చిత్రంలో దిలీప్‌రెడ్డి, వెంకటేశ్వరరావు, రామకృష్ణమరాజు, శ్రీనివాస్ మాధవ్, గోపాలరావు

సాక్షి, సిటీబ్యూరో: సమాచార హక్కు చట్టాన్ని నిర్వీర్యం చేసేందుకు ప్రభుత్వం, బ్యూరోక్రాట్స్, వివిధ వర్గాలు అన్ని స్థాయిల్లో ప్రయత్నిస్తున్నాయని కేంద్ర సమాచార కమిషనర్ మాడభూషి శ్రీధర్ అన్నారు. స.హ చట్టాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత పౌరసమాజంపై ఉందన్నారు. యునైటెడ్ ఫోరం ఆర్టీఐ కాంపెయిన్–తెలంగాణ ఆధ్వర్యంలో సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో తెలుగు రాష్ట్రాల సమాచార హక్కు ప్రతినిధులతో మంగళవారం రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీధర్ రాసిన 'ఈజ్ బ్రైబరీ ఎ ఫ్యామిలీ అఫైర్' పుస్తకాన్ని సమాచార హక్కు చట్టం మాజీ కమిషనర్, సాక్షి ఎగ్జిక్యూటివ్ ఎడిటర్ దిలీప్‌రెడ్డి ఆవిష్కరించారు. అనంతరం శ్రీధర్ మాట్లాడుతూ.. ఏపీ, తెలంగాణలో అర్హులైన, ఆయా రంగాల్లో నిష్ణాతులైన వారిని సమాచార హక్కు చట్టం కమిషనర్లుగా నియమించాలని కోరారు. సాక్షి ఎగ్జిక్యూటివ్ ఎడిటర్ దిలీప్‌రెడ్డి మాట్లాడుతూ.. స.హ చట్టాన్ని పరిరక్షించే వారికన్నా, విధ్వంసం చేసేవారే ఎక్కువన్నారు. సమాచార హక్కు చట్టం క్రియాశీలకంగా పనిచేసిన తెలుగు రాష్ట్రాల్లోనే ప్రస్తుతం కమిషనర్లు లేకపోవడం దురదృష్టకరమన్నారు. రాష్ట్ర సమాచార కమిషనర్ లీగల్ అడ్వయిజర్ శ్రీనివాస్ మాధవ్ మాట్లాడుతూ.. హైకోర్టు ఆదేశాలను అనుసరించి ఇరు రాష్ట్రాల్లో సమాచార కమిషన్లు ఏర్పాటు (రాష్ట్ర విభజన చట్టంలోని షెడ్యూల్ 10 ప్రకారం) చేయాలన్నారు. కనీసం 10 మందికి తగ్గకుండా కమిషనర్ల నియామకం చేపట్టాలన్నారు. యునైటెడ్ ఫోరం ఆర్టీఐ కాంపెయిన్ – తెలంగాణ ఫౌండర్ రామకృష్ణమరాజు మాట్లాడుతూ.. సమాచార కమిషనర్ల నియామకాలు వెంటనే చేపట్టాలని డిమాండ్ చేశారు. సమాచార హక్కు చట్టం కార్యకర్తలు ఉప్పల్ గోపాలరావు, వీవీరావు తదితరులు పాల్గొన్నారు.

లోధా సంస్థకు మరో 15 రోజుల గడువు

సాక్షి, సిటీబ్యూరో: లోధా నిర్మాణ సంస్థకు జీహెచ్ఎంసీ మరో 15 రోజుల గడువు ఇచ్చింది. కేపీహెచ్‌బీ సమీపంలో ఈ సంస్థ చేపట్టిన బెలేజ, మెరిడీయన్ బహుళ అంతస్తుల నిర్మాణాల్లో మౌలిక సదుపాయాలు, ఓపెన్ స్పేస్, పార్కింగ్ తదితర సౌకర్యాలపై 15 రోజుల్లోగా నివేదిక సమర్పించాలని జీహెచ్ఎంసీ కమిషనర్ డాక్టర్ బి.జనార్దన్ రెడ్డి యాజమన్యాన్ని ఆదేశించారు. జీహెచ్ఎంసీ భవన నిర్మాణ అనుమతులకు అనుగుణంగా సౌకర్యాలు కల్పించడం లేదని అపార్ట్‌మెంట్ నివాసితులు ఆరోపణలు చేయగా, ఈనెల 8న సమావేశం నిర్వహించి, 10 రోజుల్లో నివేదిక సమర్పించాలని ఆదేశించారు. కానీ గడువులోగా వివరణ ఇవ్వకపోవడంతో సంస్థ, అపార్ట్‌మెంట్ సంక్షేమ సంఘాల ప్రతినిధులతో మంగళవారం మరో సమావేశం నిర్వహించారు. జీహెచ్ఎంసీ అనుమతులకు అనుగుణంగా కల్పించిన సౌకర్యాలను తెలియజేస్తూ 15 రోజుల్లోగా నివేదిక అందజేయాలని కమిషనర్ ఆదేశించారు.

సెప్టెంబర్ 4 నుంచి

'సాక్షి' అడ్వాన్స్ కమ్యూనికేటివ్ ఇంగ్లిష్ కోర్సు

సాక్షి, సిటీబ్యూరో: భాషలో పట్టుంటే మనం చెప్పాలనుకున్న విషయాన్ని సూటిగా, స్పష్టంగా వివరించగలం. మన ఆలోచనలు, అభిప్రాయాలను తడబాటు లేకుండా చెప్పగలం. ఇంగ్లిష్‌లోనూ అలాంటి నైపుణ్యం సాధించేందుకు 'సాక్షి' నిర్వహిస్తున్న 'అడ్వాన్స్ కమ్యూనికేటివ్ ఇంగ్లిష్ కోర్సు' దోహదపడుతుంది. సెప్టెంబర్ 4నుంచి కోర్సు ప్రారంభం కానుంది. 20 రోజుల పాటు సాగే ఈ కోర్సులో వివిధ అంశాలపై నిపుణులతో బోధన ఉంటుంది.

SAKSHI edge

శిక్షణ అంశాలు:

- అడ్వాన్స్‌డ్ గ్రామర్ అండ్ వొకాబులరీ
- కమ్యూనికేషన్ స్కిల్స్ పార్ట్–1
- కమ్యూనికేషన్ స్కిల్స్ పార్ట్–2
- యాక్సెంట్ న్యూట్రలైజేషన్ అండ్ ఫ్లుయెన్సీ
- పర్సనాలిటీ డెవలప్‌మెంట్ అండ్ పబ్లిక్ స్పీకింగ్
- ఇంగ్లిష్ లెసన్స్ ఫర్ ది రియల్ వరల్డ్.

కోర్సు ప్రారంభం: సెప్టెంబర్ 4
వ్యవధి: 20 రోజులు
తరగతుల సమయం:
సాయంత్రం 5:30–7:30 గంటలు
ఫీజు: రూ.3,000
రిజిస్ట్రేషన్లకు గడువు: ఆగస్టు 31

వివరాలకు:
'సాక్షి' ప్రధాన కార్యాలయం,
సాక్షి టవర్స్, కేర్ హాస్పిటల్ దగ్గర,
బంజారాహిల్స్, రోడ్ నెం.1 , ఫోన్ నెంబర్: 9603533300
(ఉదయం 10 నుంచి సాయంత్రం 6 గంటలలోపు సంప్రదించవచ్చు)
లేదా sakshiedge@gmail. com మెయిల్ చేయవచ్చు.

సాక్షి
కూకట్‌పల్లి
హైదరాబాద్
బుధవారం | ఆగస్టు | 30 | 2017



న్యూస్ బాక్స్

తెలుగుభాషా దినోత్సవం

మూసాపేట: బాలాజీనగర్ డివిజన్ ప్రగతి నగర్‌లోని శ్రీసాయివిద్యానికేతన్ స్కూల్‌లో మంగళవారం తెలుగు భాషాదినోత్సవం నిర్వహించారు. విద్యార్థులకు వ్యాసరచన, వకృత్వ, కవితల పోటీలు నిర్వహించారు. ప్రతిభ కనబర్చిన వారికి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా స్కూల్ కరస్పాండెంట్ సత్యనారాయణ మాట్లాడుతూ.. తెలుగు భాషపై ప్రతి ఒక్కరు పట్టు సాధించాలని, తెలుగు భాష ఎంతో గొప్పదని చెప్పారు. అదేవిధంగా కూకట్‌పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మాతృభాష దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ ప్రసాద్ మాట్లాడుతూ తెలుగు సాహిత్య క్షేత్రంలో ఎంతో మంది మంచి రచనలు చేసి భాషాభివృద్ధికి కృషి చేశారని, స్వచ్ఛమైన తెలుగు భాషలో మాట్లాడటమే భాషకు ఇచ్చే నిజమైన గౌరవమని అన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు భాస్కర్ రావు, పద్మ, హరినాథ్, మూర్తి తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్యలపై ఫిర్యాదు



సమస్యలు తెలుసుకుంటున్న దొడ్ల వెంకటేష్ గౌడ్

ఆల్విన్‌కాలనీ: తాగునీటి సమస్యలతో ఇబ్బందులు పడుతున్నామని జేఎన్‌ఎన్‌యూఆర్‌ఎమ్ కాలనీ వాసులు స్థానిక కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్‌కు ఫిర్యాదు చేశారు. మంగళవారం ఎల్లమ్మబండలోని జేఎన్‌ఎన్‌యూఆర్‌ఎమ్ నివాస సముదాయ ప్రాంతాల్లో ఆయన పాదయాత్ర చేపట్టారు. ఆయా సమస్యలు విన్న కార్పొరేటర్.. కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ



బాలానగర్: ఫతేనగర్ డివిజన్ పరిధిలో మంజూరైన కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ పండాల సతీష్‌గౌడ్ మంగళవారం లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో నాయకులు కె.రాములు, బిక్షపతి, దత్తరావు, మహ్మద్ నాజిర్, ఎల్.లక్ష్మణ్, కన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

మరిన్ని జోన్ వార్తలు 13,14 పేజీల్లో

ఇంకెన్నాళ్లు నరకయాతన

ధరణినగర్, ఆల్విన్ కాలనీ వాసుల పరిస్థితి దయనీయంగా మారింది. పరికి చెరువు నుంచి వెలువడుతున్న రసాయన వ్యర్థ జలాలు, బురుగుతో కూడిన మురుగు నీరు, దుర్గంధ పూరితమైన వాసనలతో నిత్యం నరకయాతన అనుభవిస్తున్నారు. పట్టించుకోవాల్సిన ప్రజాప్రతినిధులు, అధికారులు కంటి తుడుపుగా పర్యటించి వెలుతున్నారే తప్పా.. సమస్యను పరిష్కరించడం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వరదలు వచ్చినప్పుడు హడావుడి చేసి ఆ తర్వాత నిర్లక్ష్యంగా వ్యవహరించడం షరామామూలై పోయిందని వారు ఆవేదన చెందుతున్నారు. - ఆల్విన్‌కాలనీ



మ్యాన్‌హోల్ గుండా పొంగిపొర్లుతున్న మురుగునీరు



పరికి చెరువు వద్ద బురుగుతో కూడిన మురుగు నీరు

గత వారం రోజులుగా కురుస్తున్న వానలకు బురుగుతో కూడిన వరదనీరు కాలనీల్లో ప్రవహిస్తుండడంతో ధరణి నగర్, ఆల్విన్‌కాలనీ, తులసినగర్ వాసులు వాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. బురుగు గాలిలో తేలియాడుతూ భారీగా ఇళ్లపై పడుతోందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిత్యం వెలువడుతున్న దుర్వాసనకు స్థానికంగా ఉండలేకపోతున్నామని, తమ కాలనీలను ప్రజాప్రతినిధులు, అధికారులు పట్టించుకున్న దాఖలాలు లేవని మండిపడుతున్నారు. మూడు రోజుల క్రితం కురిసిన వానలకు వరదలు రాగా.. జోనల్ కమిషనర్, ఎమ్మెల్యే, కార్పొరేటర్ కంటి తుడుపుతో పది నిముషాలు పర్యటించి వెళ్లారే తప్పా.. సమస్యకు పరిష్కారం చూపలేదని చెబుతున్నారు.

- పరికి చెరువు నుంచి వెలువడుతున్న రసాయన వ్యర్థ జలాలు
- పట్టించుకోని ప్రజాప్రతినిధులు, అధికారులు
- వరదలు వచ్చినప్పుడే హడావుడి

బ్యాక్టీరియా నిర్మూలన ఎక్కడా..?

చెరువులో యాంటి బ్యాక్టిరియాను నిర్మూలించటానికి మంచి బ్యాక్టిరియాను చెరువులో వదిలి చెరువులో పేరుకు పోయిన దుర్గంధ పూరితమైన రసాయన వ్యర్థాలను తగ్గిస్తామని పీసీబీ అధికారులు చెప్పారు. అయితే ఇంతవరకు పట్టించుకున్న పాపాన పోలేదని స్థానికులు ఆగ్రహ వ్యక్తం చేస్తున్నారు. నాలాకు రక్షణ గోడలు ఏర్పాటు చేస్తామని, ధరణి నగర్ శ్రీ కనకదుర్గమ్మ దేవాలయం ప్రాంగణం వద్ద కల్వర్టును ఏర్పాటు చేసి నీరు సాఫీగా ప్రవహించేలా చర్యలు తీసుకోవాలని స్థానిక ఎమ్మెల్యే గతంలో అధికారులను ఆదేశించినా ఇంతవరకు పనులు ప్రారంభం కాలేదు.

మా బాధలు ఎవరికి చెప్పుకోవాలి..



వర్షాలతో పరికి చెరువు నిండి ధరణి నగర్, ఆల్విన్‌కాలనీ ప్రాంతాలు వర్షపు నీటితో మునిగి పోతున్నాయి. పరికి చెరువు మత్తడి వద్ద ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలి. శ్రీ కనకదుర్గ దేవాలయం వద్ద కల్వర్టు ఎత్తులేపాలి. ఈ సమస్యను ఎవరు తీర్చాలి, మా బాధలు ఎవరికి చెప్పుకోవాలి.

– మహేందర్‌రెడ్డి, ధరణినగర్ కాలనీ అధ్యక్షుడు

జేఎన్‌టీయూహెచ్ విద్యార్థుల హోమ్ ట్యూషన్స్ క్లబ్

కేపీహెచ్‌బీకాలనీ: తాము చదువుకుంటూ నలుగురికి చదువు చెప్పాలనే ఉద్దేశంతో హోమ్ ట్యూషన్స్ క్లబ్‌ను ఏర్పాటు చేసినట్లు క్లబ్ నిర్వాహకుడు పొడేటి నరేష్ తెలిపారు. జేఎన్‌టీయూహెచ్‌లో మంగళవారం ఆయన క్లబ్ కరపత్రాలను విడుదల చేశారు. మూడు సంవత్సరాలుగా హోమ్ ట్యూషన్స్ ద్వారా జేఎన్‌టీయూహెచ్ పరిసర ప్రాంతాలలోని విద్యార్థులకు సాయంత్రం వేళల్లో విద్యను బోధిస్తున్నట్లు తెలిపారు. హోమ్ ట్యూషన్స్ కోసం 77939 58022, 83746 35260 సెల్ నంబర్లలో సంప్రదించాలని కోరారు. క్లబ్ సభ్యులు ఓంకార్, రాజ్‌కుమార్, రమేశ్, అశ్వత్, బాబురావ్, నిశ్చయ్, క్రాంతి, భరత్, గౌరవ్, జశ్వంత్, హరీష్, శ్వేత, స్వాతి, అలీ పాల్గొన్నారు.



కరపత్రం విడుదల చేస్తున్న క్లబ్ సభ్యులు

టీడీపీ దిమ్మె కూల్చిందెవరు..?

కేపీహెచ్‌బీకాలనీ: తెలుగుదేశం పార్టీ జెండా దిమ్మెను అక్రమంగా కూల్చివేసిందెవరో తేల్చకుండా, టీటీడీపీ కార్యనిర్వాహక అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేయడం ద్వారా టీఆర్‌ఎస్ నాయకులు తమ కుసంస్కారాన్ని చాటుకున్నారని టీడీపీ నేతలు విమర్శించారు. మంగళవారం కేపీహెచ్‌బీకాలనీలోని టీడీపీ కార్యాలయంలో కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు, మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు, సీనియర్ నాయకులు విలేకర్లతో మాట్లాడారు. తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా గెలుపొందిన ఎమ్మెల్యే కృష్ణారావు రాజీనామా చేసి టీఆర్‌ఎస్ అభ్యర్థిగా గెలుపొందే వరకూ టీడీపీని విమర్శించే అర్హత లేదన్నారు. టీడీపీ జెండా దిమ్మెను ఎవరు కూల్చారో తేల్చాలని పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోదని చెప్పారు. నాయకులు నారాయణరాజు, సత్యం, హరిచంద్, పద్మాచౌదరి, కట్టా నర్సింగరావు, జాస్తిశ్రీధర్, గపూర్‌లు, మాజీ కౌన్సిలర్ భద్రం పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు

సేవలందించే వారిని ప్రోత్సహిద్దాం..

- సీఎం పీఆర్‌వో విజయ్‌కుమార్



విజయ్‌కుమార్‌ను సత్కరిస్తున్న శ్రీనివాసరావు

కేపీహెచ్‌బీకాలనీ: ప్రతి నిత్యం ప్రజలకు ఎదురయ్యే సమస్యలను పరిష్కరించడంలో కీలక పాత్ర పోషించే అధికారుల సేవలను గుర్తించి వారిని సన్మానించడం అభినందనీయమని ముఖ్యమంత్రి కార్యాలయ ప్రజా సంబంధాల అధికారి గటిక విజయ్ కుమార్ అన్నారు. నియోజకవర్గం పరిధిలోని శ్రీలాప్రైడ్ ప్లాట్ ఓనర్స్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో 'మీ సేవలకు మా వందనం' పేరుతో నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. సంక్షేమ సంఘాలు సమాజాభివృద్ధిలో, నగరాల అభివృద్ధిలో కీలకపాత్ర వహిస్తాయని, అభివృద్ధి చెందిన నగరాలతో రాష్ట్రాలకు, దేశానికి మంచి గుర్తింపు లభిస్తుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ట్రాన్స్‌కో ఏఈ శ్రీనివాసరెడ్డి, కేపీహెచ్‌బీ డివిజన్ వర్క్ ఇన్‌స్పెక్టర్ రవికుమార్, వాటర్‌వర్క్స్‌కు చెందిన హర్షద్‌లను ఘనంగా సత్కరించారు. అనంతరం గటిక విజయ్‌కుమార్‌ను కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు శాలువాతో సత్కరించి, మెమోంటోను అందజేశారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు అల్లూరి మురళీక్రిష్ణ, ప్రధాన కార్యదర్శి జగన్నాధరాజు, కోశాధికారి గుణ్ణం సాయిమురళి, నేతలు వేణుగోపాల్, వెలగమోహన్‌రావు, పసుమర్తి క్రిష్ణకిషోర్, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

● నిరుద్యోగులకు శిక్షణ...



ఆల్విన్‌కాలనీ: నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా శిక్షణ ఇవ్వనుంది. తెలంగాణ రాష్ట్ర మెప్మా, జీహెచ్‌ఎంసీల సహకారంతో ఎస్సార్‌నగర్‌లోని ఎస్‌యూడీ సంస్థ ఆధ్వర్యంలో ఈ శిక్షణ ప్రారంభంకానుంది. మొబైల్ రిపేరింగ్, నర్సింగ్, సేల్స్ పర్సన్, సీసీటీవీ ఇన్‌స్టలేషన్, టాలీ కోర్సుల్లో నాలుగు నెలలు ఉచిత శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పించనున్నారు. ఈ శిక్షణకు 10వ తరగతి, ఇంటర్, డిగ్రీలో ఉత్తీర్ణులై 18 నుంచి 30 ఏళ్లలోపు వారు అర్హులు. ఆసక్తి గల అభ్యర్థులు ఆధార్, కుల ధృవీకరణ, విద్యార్హత పత్రాలతో పాటు మూడు పాస్‌పోర్టు సైజ్ ఫొటోలతో దరఖాస్తు చేసుకోవాలని ఎస్‌యూడీ సంస్థ డైరెక్టర్ క్రాంతి వెలగపూడి చెప్పారు. ఆసక్తి గల వారు సెప్టెంబర్ 2లోగా దరఖాస్తు చేసుకోవాలి. మరిన్ని వివరాలకు 94947 99479, 93969 38833 నంబర్లలో సంప్రదించవచ్చు.

(వివేకానందనగర్ డివిజన్ వాట్సప్ గ్రూప్‌లో పోస్ట్ చేశారు)

Information

● బస్సుల సంఖ్య పెంచాలి... .





ఆల్విన్‌కాలనీ: కూకట్‌పల్లి సర్కిల్ పరిధిలో ప్రయాణికుల రద్దీకి సరిపడే సంఖ్యలో ఆర్టీసీ బస్సులు లేవు. ఉదయం 7.30 గంటల నుంచి 10.30 వరకు, మధ్యాహ్నం 3.30 నుంచి రాత్రి 7 గంటల వరకు కళాశాలలకు వెళ్లే విద్యార్థులు, ఉద్యోగులకు ఇబ్బందులు తప్పడం లేదు. విధిలేని పరిస్థితుల్లో ప్రమాదకరంగా ప్రయాణిస్తున్నారు. అధికారులు స్పందించాలి. బస్సుల సంఖ్య పెంచాలి.

– రవి, వివేకానందనగర్


(వివేకానందనగర్ డివిజన్ వాట్సప్ గ్రూప్‌లో పోస్ట్ చేశారు)

డివిజన్ గ్రూప్‌లో చేరండి...

మీ సమస్యలు, ప్రజోపయోగకర సూచనలు ఇతర అంశాలను


మా డివిజన్ గ్రూప్‌లో షేర్‌చేసుకోండి.

వివరాలకు 97053 48167 నంబర్‌లో సంప్రదించండి.



లంబోదర నమోస్తుతే..!

పార్వతీ తనయుడి సేవలో నగరవాసులు తరిస్తున్నారు. ఉదయం, సాయంత్రం వేళల్లో ప్రత్యేక పూజలు చేస్తున్నారు. తీర్థప్రసాదాలు స్వీకరించి భక్తిభావంతో గడుపుతున్నారు. ఎటు చూసినా ఆధ్యాత్మిక వాతావరణమే.. ఏ గల్లీలో వెతికినా ఆనంద సందోహమే..! ఆ చిత్రాల్నే పలువురు 'సాక్షి' డివిజన్ వాట్సప్ గ్రూప్‌లలో పోస్ట్ చేశారు.



శ్రీశ్రీ నగర్ కాలనీలో.. (దుర్గేష్, బాలానగర్ వాట్సప్ గ్రూప్)



భాగ్యనగర్‌కాలనీ ఫేజ్2లో... (అశోక్ బాబు, హైదర్‌నగర్ వాట్సప్ గ్రూప్)



కూకట్‌పల్లి వీఎన్‌ఆర్ ఎన్‌క్లేవ్‌లో... (దర్శన్, వివేకానందనగర్ వాట్సప్ గ్రూప్)



బీవీబీఎస్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో.. (మల్లేష్‌యాదవ్, ఫతేనగర్ వాట్సప్ గ్రూప్)



ఆల్విన్‌కాలనీ సాయినగర్‌లో.. (రామకృష్ణగౌడ్, ఆల్విన్‌కాలనీ వాట్సప్ గ్రూప్)



కూకట్‌పల్లి భాగ్యనగర్ కాలనీలో.. (మహేష్‌గౌడ్, వివేకానంద నగర్ వాట్సప్ గ్రూప్)



వివేకానందనగర్‌కాలనీలో.. (శ్రీనివాస్‌రెడ్డి, కూకట్‌పల్లి వాట్సప్ గ్రూప్)



సెవెన్ హిల్స్ కాలనీలో... (కొడాలి రవి, హైదర్‌నగర్ వాట్సప్ గ్రూప్)



ప్రగతి నగర్‌లో... (సలీం, బాలాజీనగర్ వాట్సప్ గ్రూప్)



ఆంజనేయనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో... (అంజిగౌడ్, మూసాపేట వాట్సప్ గ్రూప్)

ఫ్లై ఓవర్ నిర్మాణంతో వ్యాపారాభివృద్ధి

బాలానగర్: బాలానగర్ ఫ్లైఓవర్ నిర్మాణం జరిగితే నియోజకవర్గ వ్యాప్తంగా వ్యాపారం అభివృద్ధి చెందుతుంని, ఎవరికి నష్టం జరగకుండా బ్రిడి నిర్మించుకుందామని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. మంగళవారం బాలానగర్‌లోని మినర్వా గార్డెన్స్‌లో బాలానగర్ ఓనర్స్ అండ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ.. కొంచెం త్యాగం చేస్తే భారీ లాభం కలుగుతుందని, బ్రిడ్జి నిర్మాణం ఏర్పడితే వ్యాపారాలు పెరుగుతాయని అన్నారు. 2008లో 200 మీటర్ల వెడల్పుతో గత ప్రభుత్వం ప్రణాళిక రూపొందించిందని, ఆనాటి పాలకుల నిర్లక్ష్యంతో నిర్మాణానికి నోచుకోలేదన్నారు. బ్రిడ్జి నిర్మాణం కోసం ట్రాఫిక్ ఇబ్బందులు తొలగించేందుకు అందరు సహకరించాలని కోరారు. నిరుపేదలకు నష్టం కలుగకుండా అందరికి ఆమోదయోగ్యమయ్యేలా ముందుకు వెళదామని అన్నారు.


మాట్లాడుతున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

రోడ్డు వెడల్పులో భాగంగా దుకాణాలు నష్టపోతున్న వారికి భూమి ధరకంటే ప్రభుత్వం నష్టపరిహారం అదనంగా అందజేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో అన్ని పార్టీల నాయకులుతో పాటు కార్పొరేటర్లు కాండూరి నరేంద్రాచార్య, పండాల సతీష్ గౌడ్, హెచ్ఎండీఏ, జీహెచ్ఎంసీ, పోలీస్, ట్రాఫిక్, ఎలక్ట్రికల్ శాఖల అధికారులు పాల్గొన్నారు.

‘ఖాతాదారుల విశ్వాసమే మా బలం’

భాగ్యనగర్‌కాలనీ: ఖాతాదారుల విశ్వాసం తమ బలమని, వారి సహకారంతోనే 20 వసంతాలు విజయవంతంగా పూర్తిచేసుకున్నామని, మరిన్ని కొత్త పథకాలతో ఖాతాదారుల మన్ననలను చూరగొంటామని సిటిజన్ కో ఆపరేటివ్ సొసైటీ వ్యవస్థాపక డైరెక్టర్ వై.ఎస్.ఆర్.మూర్తి, మేనేజింగ్ డైరెక్టర్ కె.వి.సుబ్బయ్యలు తెలిపారు. సొసైటీ 20 వసంతాలు పూర్తిచేసుకున్న సందర్భంగా కూకట్‌పల్లి, జగద్గిరిగుట్ట, మియాపూర్ బ్రాంచీల ఖాతాదారుల సమావేశం భాగ్యనగర్ కాలనీలో మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా సొసైటీ స్థితిగతులను, సేవలను వివరించడంతో పాటు నూతనంగా మరో పథకాన్ని ప్రారంభిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ ప్రత్యేక డిపాజిట్ పథకంలో 1000 రోజుల కాలపరిమితికి గాను సాధారణ సభ్యులకు, సీనియర్ సిటిజన్ సభ్యులకు 9.75 శాతం


మాట్లాడుతున్న డైరెక్టర్ వై.ఎస్.ఆర్.మూర్తి

వడ్డీని చెల్లిస్తామన్నారు. ప్రత్యేక డిపాజిట్ పథకం గడువు తేదీ సెప్టెంబర్ 30 వరకు ఉందని, ఈ అవకాశాన్ని ఖాతాదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో చీఫ్ మేనేజర్ మురళీక్రిష్ణ, సీనియర్ మేనేజర్ శ్రీనివాసరావు, మేనేజర్లు తాతాజీ, నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

జీహెచ్ఎంసీ అవుట్ సోర్స్ వింగ్ అధ్యక్షుడిగా కిరణ్‌కుమార్

ఆల్విన్‌కాలనీ: జీహెచ్ఎంసీ అవుట్ సోర్స్ వింగ్ అధ్యక్షుడిగా కూకట్‌పల్లి పాపిరెడ్డి నగర్‌కు చెందిన మొలుగు కిరణ్‌కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మంగళవారం జరిగిన యూనియన్ సమావేశంలో ఎయంఎస్, ఎస్ఎఫ్ఎఎస్, డ్రైవర్స్, స్వచ్ఛ ఆటో డ్రైవర్స్, డీఈఓ, వెటర్నరీ, హౌస్ కీపింగ్, సెక్యూరిటీ వంటి వివిధ వింగ్స్‌లకు సంబంధించిన ఉద్యోగులు పెద్ద ఎత్తున హాజరై ఆయనను బలపరిచారు. ప్రధాన కార్యదర్శిగా నజీర్‌ను ఎన్నుకున్నారు. కార్యక్రమానికి టీఆర్ఎస్ జీహెచ్ఎంఈయూ అధ్యక్షుడు యు.గోపాల్ హాజరయ్యారు.

‘టీడీపీ దిమ్మె కూల్చాల్సిన అవసరం లేదు’

కూకట్‌పల్లి: అంతరించిపోతున్న తెలుగుదేశం పార్టీ జెండా దిమ్మెను కూల్చాల్సిన గత్యంతరం టీఆర్ఎస్‌కు పట్టలేదని బాలాజీనగర్ డివిజన్ కార్పొరేటర్ పన్నాల కావ్యారెడ్డి మంగళవారం ఓ ప్రకటనలో చెప్పారు. టీటీడీపీ కార్యనిర్వాహక అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి చేసిన ఆరోపణలను ఆమె తీవ్రంగా ఖండించారు. ఎవరో చెప్పిన మాటలతో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుపై ఆరోపణలు గుప్పించడం సిగ్గుచేటన్నారు. జెండా దిమ్మెను కూల్చివేసిన వారిని గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు.


కావ్యారెడ్డి

వర్షపు నీరు తొలగింపు

భాగ్యనగర్‌కాలనీ: ఇటీవల కురిసిన వర్షాలకు హైదరానగర్‌లో రహదారులపై నిలిచిన పోయిన వర్షపు నీటిని కార్పొరేటర్ జానకి రామరాజు అధికారులతో మంగళవారం పరిశీలించారు. అనంతరం రోడ్డుపై నిలిచిన నీటిని తొలగింపజేశారు. ఆయన వెంట జీహెచ్ఎంసీ ఈఈ శ్రీధర్, డీఈ శ్రీరాములు, ఏఈ అప్పలనాయుడు, వర్క్ ఇన్‌స్పెక్టర్ మహదేవ్, టీఆర్ఎస్ నాయకులు దామోదర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, కేవి.రావ్, సునీల్ తదితరులు ఉన్నారు.



నమో ఏకదంతాయ

నియోజకరవర్గ వ్యాప్తంగా గణేష్ ఉత్సవాలు వైభవంగా సాగుతున్నాయి. కాలనీలు, బస్తీలలో వివిధ చోట్ల ప్రతిష్ఠించిన వినాయక మండపాల వద్ద ప్రత్యేక పూజలు చేస్తున్నారు. పలు చోట్ల మంగళవారం అన్నసమారాధన కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై గణనాథున్ని దర్శించుకున్నారు.

- కూకట్‌పల్లి జోన్ బృందం


ప్రత్యేక పూజలు చేస్తున్న సిద్దిపేట వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు తడక జగదీశ్వర్ గుప్తా


మల్లికార్జున నగర్ కాలనీలో..


పూజలు చేస్తున్న నర్సింహయాదవ్



195 కె.విజయ్, కూకట్‌పల్లి వై జంక్షన్, మూసాపేట్


203 రూపా, కూకట్‌పల్లి


204 డి.స్వర్ణాదేవి, కేపీహెచ్‌బీ


205 యశోదా, బాలాపూర్


206 కె.సత్యాశ్రీనివాస్, కూకట్‌పల్లి


207 శివకృష్ణ, అశోక్‌నగర్, బీహెచ్ఈఎల్


208.దివిజా, వి.వి.నగర్, కూకట్‌పల్లి

యూజీడీ పనులు ప్రారంభం

మోతీనగర్: స్థానిక సఫ్దార్‌నగర్‌లో 6 లక్షల రూపాయలతో చేపడుతున్న యూజీడీ పనులను అల్లాపూర్ కార్పొరేటర్ సబిహా బేగం మంగళవారం ప్రారంభించారు. డివిజన్ పరిధిలో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో సంక్షేమ సంఘం అధ్యక్షుడు అబ్దుల్ హమీద్, ప్రధాన కార్యదర్శి సలీమ్, ఎస్.కె.రఫీ, సుల్తాన్, సయ్యద్ రియాజ్, కొండం సంపత్‌రెడ్డి, వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆత్మహత్యయత్నానికి పాల్పడిన వ్యక్తి రిమాండ్

భాగ్యనగర్‌కాలనీ: భార్య, పిల్లలు తనతో కలిసి జీవించడం లేదన్న ఆవేదనతో ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన వ్యక్తిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించిన సంఘటన కూకట్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో మంగళవారం చోటుచేసుకుంది. ఎస్ఐ నారాయణసింగ్ తెలిపిన వివరాలు.. ఎల్లమ్మబండలో నివాసం ఉంటున్న గద్దె సత్తయ్య (44) గత కొంతకాలంగా భార్య, పిల్లలకు దూరంగా ఉంటున్నాడు. కుటుంబ వివాదాలతో భార్య, పిల్లలు ఆయన్ని వదిలి వెళ్లడంతో తీవ్ర మనస్తాపానికి గురయ్యాడు. ఈ నేపథ్యంలోనే ఉషా ముళ్లపూడి కమాన్ వద్ద ఉన్న విద్యుత్ హైటెన్షన్ స్తంభాన్ని ఎక్కి సోమవారం అర్ధరాత్రి ఆత్మహత్యకు యత్నించాడు. విషయం తెలుసుకున్న కూకట్‌పల్లి పోలీసులు సత్తయ్యకు నచ్చజెప్పి కిందకి దించారు. అనంతరం కేసు నమోదు చేసుకొని మంగళవారం రిమాండ్‌కు తరలించి దర్యాప్తు చేస్తున్నారు.

మహాధర్నా పోస్టర్ ఆవిష్కరణ



మూసాపేట: కూకట్‌పల్లిలో ప్రొగ్రెస్సివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్ కూకట్‌పల్లి మండల శాఖ ఆధ్వర్యంలో మంగళవారం సీపీఎస్ మహాధర్నా పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కూకట్‌పల్లి మండల అధ్యక్షుడు నరేందర్‌గౌడ్ మాట్లాడుతూ.. సీపీఎస్ విధానంతో ఉపాధ్యాయులు, ఉద్యోగులు తీవ్ర ఆవేదనకు, అభద్రతకు గురవుతున్నారని, ఉపాధ్యాయ, ఉద్యోగుల శ్రేయస్సుకై పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో సీపీఎస్ ఉపాధ్యాయ, ఉద్యోగుల సంఘం మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు పుల్లారావు, కూకట్‌పల్లి శాఖ సభ్యులు వెంకట్, యాసీన్, హరీష్, మహేందర్ రెడ్డి, పద్మారావు తదితరులు పాల్గొన్నారు.

సాక్షి మల్కాజిగిరి
హైదరాబాద్ బుధవారం | ఆగస్టు | 30 | 2017

మరిన్ని జోన్ వార్తలు 13, 14వ పేజీల్లో

అధిక నిధులు తెచ్చి అభివృద్ధి చేస్తాం

కార్పొరేటర్ బద్దం పుష్పలతారెడ్డి


ఈస్ట్‌కాకతీయనగర్‌లో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేస్తున్న కార్పొరేటర్ బద్దం పుష్పలతారెడ్డి

నేరేడ్‌మెట్: అధిక నిధులతో డివిజన్‌ను అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తానని వినాయకనగర్ డివిజన్ కార్పొరేటర్ బద్దం పుష్పలతారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఈస్ట్ కాకతీయ నగర్‌లో రూ.12లక్షల నిధులతో చేపట్టనున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు టీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి బద్దం పరుశురామ్‌రెడ్డి, గ్రేటర్ నేత మురుగేష్‌తో కలిసి ఆమె శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని అన్ని కాలనీల్లో తాగునీరు, రోడ్లు, మురుగు కాల్వల తదితర కనీస సౌకర్యాలన్నీ కల్పించేందుకు పాటుపడతానని చెప్పారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేయనున్నట్లు పేర్కొన్నారు. టీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి బద్దం పరుశురామ్‌రెడ్డి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు చెప్పారు. మహిళలకు త్వరలో బతుకమ్మ చీరలను పంపిణీ చేయాలని సీఎం ఆదేశాలిచ్చారన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ ఎస్ఈ స్వరూప, నాయకులు కృష్ణ మాదిగ, కృష్ణ స్వామి, ప్రసాద్‌రావు, జగన్‌రావు, నాగేష్, ప్రదీప్, ప్రమోద్‌కుమార్, శ్రీదేవి, ప్రభాకర్‌రెడ్డి, రజాక్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్‌కు రేవంత్‌రెడ్డి క్షమాపణ చెప్పాలి


సమావేశంలో టీఆర్ఎస్ నాయకులు

యాప్రాల్: టీడీపీ ఎమ్మెల్యే రేవంత్‌రెడ్డికి సీఎం కేసీఆర్‌ను విమర్శించే అర్హత లేదని టీఆర్ఎస్ మచ్చబొల్లారం డివిజన్ ఉపాధ్యక్షుడు వెంకటేష్ మండిపడ్డారు. మంగళవారం స్థానిక రాజీవ్ గృహకల్పలో ఆయన విలేకరులతో మాట్లాడారు. రాష్ట్ర అభివృద్ధికి పాటుపడుతున్న కేసీఆర్‌ను డేరాబాబాతో పోల్చడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. ఓటుకు నోటు కేసులో రెడ్‌హ్యాండెడ్‌గా దొరికిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం, సీఎంను విమర్శించడం 'దెయ్యాలు వేదాలు' వల్లించినట్టుగా ఉందని ఆయన ఎద్దేవా చేశారు. తెలంగాణ కోసం ఏనాడూ పోరాటం చేయని రేవంత్‌రెడ్డి ఆంధ్రపాలకుల కాళ్ల వద్ద బతుకుతున్నాడని ధ్వజమెత్తారు. రేవంత్ రెడ్డి సీఎంకు క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. వెంకటేష్‌యాదవ్, నందుగౌడ్, సతీష్‌కుమార్, సబిత, సాయి, బెంజిమెన్ తదితరులు పాల్గొన్నారు.

ఖాతాదారుల కోసం కొత్త స్కీమ్



సమావేశంలో మాట్లాడుతున్న బ్యాంక్ మేనేజింగ్ డైరెక్టర్ కేవీ సుబ్బయ్య

గౌతంనగర్: ది సిటీజన్ కో–ఆపరేటివ్ సొసైటీ బ్యాంక్ ఖాతాదారుల సమావేశం మంగళవారం హనుమాన్‌పేట్ బ్రాంచ్‌లో నిర్వహించింది. కార్యక్రమానికి బ్యాంక్ మేనేజింగ్ డైరెక్టర్ కేవి. సుబ్బయ్య ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. 20 ఏళ్లు పూర్తయిన ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించేందుకు ద్విదశాబ్ది వెయ్యి రోజుల డిపాజిట్ పథకాలను ప్రారంభిస్తున్నామన్నారు. ఈ స్కింల కింద కనీసం డిపాజిట్ రూ.10 వేలు అన్నారు. ఏడాదికి ఈ స్కీంలో చేరిన సాధారణ సభ్యులకు 9.25, సీనియర్ సిటీజన్‌లకు 9.75, సూపర్ సీనియర్ సిటిన్లకు 10.25 వడ్డీ చెల్లించడం జరుగుతుందని ఆయన వివరించారు. వచ్చే నెల 30వ తేదీ వరకు స్కీమ్‌లో చేరేందుకు అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో బ్యాంక్ డైరెక్టర్ వైఎస్సార్ మూర్తి, ఎం.శ్రీనివాసులు, సోమలింగంగౌడ్, మేనేజర్ అశోక్ కుమార్, సిబ్బంది శివకుమార్, శివరాజన్, ప్రియాంకతో పాటు ఖాతాదారులు ఏవి.స్వామి, నూర్ తదితరులు పాల్గొన్నారు.

జైబోలో గణేష్ మహరాజ్‌కి జై..



ఇందిరానెహ్రూనగర్‌లో వినాయక మండపం వద్ద పూజల్లో కార్పొరేటర్ శిరీషారెడ్డి దంపతులు



మల్లికార్జుననగర్ మల్లన్న దేవాలయంలో అన్నదానం




సాయినగర్‌లో పూజలు చేస్తున్న టీఆర్ఎస్ నాయకుడు మురుగేష్



గౌతంనగర్‌లో పూజలందుకుంటున్న వినాయకుడు



బుజ్జి గణపతిని నిమజ్జనానికి తరలిస్తున్న పద్మావతి ట్రేడర్స్ నిర్వాహకులు



బుజ్జి గణపతిని నిమజ్జనానికి తరలిస్తున్న పద్మావతి ట్రేడర్స్ నిర్వాహకులు



కాకతీయనగర్‌లో పూజలు చేస్తున్న కార్పొరేటర్ బద్దం పుష్పలతారెడ్డి తదితరులు



అమర్‌నాథ్, మల్కాజిగిరి



హర్షిణి, మల్కాజిగిరి



గోపి, మల్కాజిగిరి



శ్రీనివాస్, అల్వాల్





అఖిల్, కృష్ణ, మౌలాళి



వీరేష్, సూరారం



ప్రభ, మౌలాళి

సన్మానం



అల్వాల్: విజయ్‌కుమార్ ప్రపంచ రికార్డు సాధించడం అల్వాల్‌లోని కౌకూర్ కీర్తి ప్రపంచ వ్యాప్తమైందని ఎంపి మల్లారెడ్డి అన్నారు. జంపింగ్ జాక్‌లో నిమిషానికి 124 జంపింగ్ జాక్‌లు, 30 సెకన్లకు 70 జంపింగ్ జాక్‌లు చేసి ప్రపంచ రికార్డు సాధించిన కౌకూర్ చెందిన పిట్‌నెస్ నిపుణుడు జి.విజయ్‌కుమార్‌ను మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులు చామకూర మల్లారెడ్డి, ఎమ్మెల్యే కనకారెడ్డి, ఆఫ్టర్ బర్న్ వ్యాయామశాల నిర్వాహకులు, పలు స్వచ్ఛంద సంస్థలు ఓల్డ్ అల్వాల్‌లో సన్మానించారు. అనంతరం తెలంగాణ బుక్ ఆఫ్ రికార్డు, ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్, వండర్ బుక్ ఆఫ్ రికార్డులు అందజేశారు. జ్యోతి గౌడ్, ఆఫ్టర్ బర్న్ నిర్వాహకులు రాహులు, వెంకటాచారి, పలువురు నాయకులు పాల్గొన్నారు.

పెండింగ్ పనులు పూర్తి చేయండి

మౌలాలి: మౌలాలి డివిజన్‌లో పెండింగ్‌లో ఉన్న పనులను త్వరలో పూర్తిచేయాలని స్థానిక కార్పొరేటర్ ముంతాజ్ ఫాతిమా అధికారులకు సూచించారు. మంగళవారం మౌలాలిలోని వారి నివాసంలో సర్కిల్ వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. డివిజన్‌లో నెలకొన్న సమస్యలపై దృష్టి సారించి సమన్వయంతో పెండింగ్ పనులను వరకు పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. టీఆర్‌ఎస్ నాయకులు అమీనుద్దీన్, డీఈ సువర్ణ, ఏఈ సృజన వాటర్ మేనేజర్ శ్రీనివాస్, శానిటేషన్ ఇన్‌చార్జి నాగరాజు, వార్డు కమిటీ సభ్యులు మెహన్‌గౌడ్, గాయిత్రి, వినోద్ యాదవ్, శంకర్, రాణిగౌడ్, రిజ్వాన్, మసూద్, విద్యరాణి పాల్గొన్నారు.

నిమజ్జనంలో ఇబ్బందులు ఎదురైతే వేటు తప్పదు

- సజావుగా జరిగేలా చూడాల్సిన బాధ్యత అధికారులదే..
- కలెక్టర్ ఎం.వి.రెడ్డి
- మల్కాజిగిరిలో సుడిగాలి పర్యటన



నర్సింహారెడ్డినగర్ కాలనీలో పర్యటిస్తున్న కలెక్టర్ ఎం.వి.రెడ్డి



సఫిల్‌గూడ నిమజ్జన ఘాట్ వద్ద వివరాలు తెలుసుకుంటూ...

మల్కాజిగిరి: నిమజ్జనం సజావుగా జరిగేలా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని, అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ ఎం.వి. రెడ్డి హెచ్చరించారు. మంగళవారం సఫిల్‌గూడ మినీట్యాంక్ బండ్ నిమజ్జన ఘాట్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా క్రేన్ ఆపరేటర్‌ను ఎన్నిగంటలు పనిచేస్తున్నావ్, ఒక్కరే ఉన్నారా..? రిపేర్ వస్తే ఎలా చేస్తావని ప్రశ్నించారు. అతని చెప్పిన సమాధానంతో ఇరిగేషన్ అధికారులను ప్రశ్నించారు. కాంట్రాక్టర్ల నెంబర్లు ఉన్నాయని చెప్పడంతో ఒకింత అసహనం వ్యక్తం చేస్తూ పూర్తి సమాచారం ఉండాలని మందలించారు. ఏదైనా జరిగితే అందుకు బాధ్యత అధికారులే వహించాలన్నారు. నిమజ్జనం ఘాట్ వద్ద బారికేడ్ల ఏర్పాటు, పోలీస్ కంట్రోలింగ్ రూమ్‌ను పరిశీలించి అభినందించారు. ఉత్సవ సమితి సభ్యులు తాగునీటి వసతి, మెబైల్ టాయిలెట్స్ గురించి అడిగితే అందుకు సంబందించిన అధికారులను ప్రశ్నించారు. ఏర్పాటు సాధ్యం కాకపోతే దాతల సహకారంతో చేయండి అంటూ చురకలంటిచారు. చెరువులను సంరక్షించుకోవడం సామాజిక బాధ్యతగా ప్రతి ఒక్కరూ భావించాని భవిష్యత్‌లో ప్రతి ఒక్కచెరువును సంరక్షించుకోవడానికి జిల్లాలో చర్యలు తీసుకుంటామన్నారు. నిమజ్జనం ఘాట్ వద్ద జరుగుతున్న అభివృద్ధి పనులను స్థానిక కార్పొరేటర్ జగదీష్‌గౌడ్ వివరించారు. కో ఆప్షన్ సభ్యురాలు జ్యోతిగౌడ్, డీసీ వేణుగోపాల్, ఇన్‌స్పెక్టర్ జగదీష్‌చందర్, జలమండలి డీజీఎం జాన్‌షరీఫ్, ఏడీఈ శ్యామ్‌కుమార్, ఏఎమ్‌హెచ్‌ఓ మనోహర్ పాల్గొన్నారు.

ఓటరు సర్వేను విజయవంతం చేస్తాం

మేడ్చల్–మల్కాజిగిరి జిల్లాలో ఇంటింటికీ ఓటరు సర్వేను విజయవంతం చేస్తామని కలెక్టర్ ఎం.వి.రెడ్డి తెలిపారు. వర్షం కురుస్తున్నా కలెక్టర్ మంగళవారం మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని నర్సింహారెడ్డినగర్‌లో ఇంటింటికీ ఓటరు సర్వేను ఉపకమిషనర్ వేణుగోపాల్, స్థానిక కార్పొరేటర్ జగదీష్‌గౌడ్‌తో కలిసి స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 25 శాతం అర్హులైనా ఓటరు నమోదు చేసుకోలేదన్నారు. నమోదైన 75 శాతంలో సగం కూడా ఓటింగ్‌లో పాల్గొనడం లేదన్నారు. ప్రస్తుతం జరుగుతున్న సర్వేలో ఇంటి వద్దకే బీఎల్‌ఓ, డేటా ఎంట్రీ ఆపరేటర్ వస్తాడన్నారు. తొలగింపులు, చేర్పులు, మార్పులు చేస్తారన్నారు. కార్యక్రమాన్ని వందశాతం విజయవంతం చేయాలని ఆయన కోరారు.

బతుకమ్మ కానుకకు ఏర్పాట్లు చేస్తున్నాం

రాష్ట్ర ప్రభుత్వం తొలిసారిగా చేపట్టిన బతుకమ్మ పండుగ కానుక (చీరెల పంపిణీ) కార్యక్రమం విజయవంతం అయ్యేందుకు పూర్తి స్థాయి ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. మంగళవారం మల్కాజిగిరి, అల్వాల్ మండలాలకు సంబందించి జిల్లా పరిషత్ బాలుర పాఠశాల ఆవరణంలో అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి సమీక్ష జరిపారు. జిల్లా మొత్తం సుమారు ఆరు లక్షల యాభైవేల చీరల పంపిణీ చేయాల్సి ఉందన్నారు. వచ్చే నెల 15వ తేదీకి చీరెలు సిద్ధం అవుతాయన్నారు. ఎంపిక చేసిన పాఠశాలలు, కమ్యూనిటీ హాల్స్ వద్ద 18, 19, 20 తేదీల్లో చీరెలను పంపిణీ చేస్తామన్నారు. కార్యక్రమంలో మల్కాజిగిరి సర్కిల్ డీసీ వేణుగోపాల్, ఆర్‌డీఓ మధుసూదన్, తహసీల్దార్ అశ్వక్ అహ్మద్, ఉప్పల్ సివిల్ సప్లై విభాగం అధికారి ప్రేమ్‌కుమార్, కార్పొరేటర్లు జగదీష్‌గౌడ్, ఆకుల నర్సింగరావు, కో ఆప్షన్ సభ్యురాలు జ్యోతిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఇద్దరి జీవితాల్లో వెలుగులు



కార్నియా అందజేస్తున్న ఆయన కుమారుడు

మల్కాజిగిరి: ఇద్దరి జీవితాలకు వెలుగునిచ్చి పలువురికి ఆదర్శంగా నిలిచాడు. మల్కాజిగిరి నర్సింహారెడ్డినగర్‌కు చెందిన సంగమేశ్వరావు అనారోగ్యంతో మృతి చెందారు. కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు డాక్టర్ ఆర్.శ్రీనివాస్ సంగమేశ్వరావు నేత్రాలు దానం చేయడానికి అతని కుమారుడు అభయ్ ఒప్పుకోవడంతో అగర్వాల్ ఐ బ్యాంక్ వైద్య బృందం సంగమేశ్వరరావు నేత్రాలకు సంబందించిన కార్నియా సేకరించారు.

బీసీల అభ్యున్నతికి మోదీ ప్రభుత్వం కృషి



మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న బీజేపీ నాయకులు

అల్వాల్: బీసీల అభ్యున్నతికి ప్రధాని నరేంద్రమోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం పాటుపడుతోందని బీజేపీ మేడ్చల్, మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడు మాధవరం కాంతారావు అన్నారు. మంగళవారం ఓల్డ్ అల్వాల్‌లోని ఇందిరాగాంధీ సర్కిల్ వద్ద ఓబీసీ, బీసీ మోర్చ మేడ్చల్ జిల్లా కన్వీనర్లు నటరాజ్‌గౌడ్, దండుగుల వెంకటేశ్‌ల ఆధ్వర్యంలో ప్రధాని మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేసి హర్షం వ్యక్తం చేశారు. అనంతరం కాంతరావు మాట్లాడుతూ వెనుకబడిన తరగతుల సంక్షేమానికి కేంద్రం కృషి చేస్తుందనడానికి బీసీ కమిషన్‌కు మోదీ చట్టబద్ధత కల్పించడమే నిదర్శనమన్నారు. బీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు దుండుగుల వెంకటేష్ మాట్లాడుతూ బీసీల అభ్యున్నతికి మోదీ సర్కారు పెద్దపీత వేస్తోందన్నారు. మల్కాజిగిరి నియోజకవర్గం కన్వీనర్ శ్రీనివాస్ ముదిరాజ్, రాములు ముదిరాజ్, నర్సింగ్‌రావు, పర్వతాలు, శ్రీనివాస్, మల్లికార్జున్ యాదవ్, బాబుగౌడ్, గణేష్, అనిల్‌రాజ్, రాజసింహారెడ్డి, శ్రీశైలం, సత్యనారాయణబాబు, సుధాకర్ పాల్గొన్నారు.

నిమజ్జనం కోసం స్వాగత వేదిక



సమావేశంలో పిట్ల మోహన్‌రాజ్ తదితరులు

గౌతంనగర్: వినాయక నిమజ్జనం ఊరేగింపునకు స్వాగత వేదికను ఏర్పాటు చేయాలని భాగ్యనగర గణేష్ ఉత్సవ సమితి మల్కాజిగిరి నియోజకవర్గం కన్వీనర్ పిట్ల మోహన్‌రాజ్ ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం మల్కాజిగిరిలోని సమితి కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో దాదాపు 200 వరకు వినాయక మండపాలు ఏర్పాటు చేశారన్నారు. నిమజ్జనం రోజున మండపాల కమిటీలకు స్వాగతం పలికేందుకు సఫిల్‌గూడ చౌరస్తాలో వేదిక ఏర్పాటు చేయాలన్నారు. ప్రభుత్వం చొరవ చూపకపోతే ఉత్సవ సమితి ఆధ్వర్యంలో వేదికను ఏర్పాటు చేస్తామన్నారు. నిమజ్జన ఊరేగింపునకు ఉత్సవ సమితి తరపున అధికారులకు పూర్తి సహకారం అందిస్తామన్నారు. ఉత్సవాల్లో పార్టీలకు అతీతంగా నాయకులు భాగస్వామం కావాలని కోరారు. వినాయక మండపాల నిర్వాహకులకు కూడా సహకరిస్తామన్నారు. ప్రశాంత వాతావరణంలో ఆనందోత్సవాల మధ్య ఉత్సవాలు జరుపుకోవాలని కోరారు. అనంతరం మండపాలు స్వచ్ఛత కమిటీల కో– కన్వీనర్లు, కో ఆర్డినేటర్లు, డివిజన్ స్థాయి కన్వీనర్లు నాగరాజ్, సదానంద్‌గౌడ్, రాజ్యలక్ష్మి, సురేఖ, వాసంశెట్టి శ్రీనివాస్, బీకే శ్రీనివాస్, మల్లికార్జున్, యశ్వంత్, సంతోష్, సాయినరేష్, మనోజ్‌చారి, నాగరాజు, గణేష్ యాదవ్‌ను నియమించినట్లు ఆయన ప్రకటించారు. సెంట్రల్ కమిటి మల్కాజిగిరి అసెంబ్లీ కో–ఆర్డినేటర్‌గా సూర్యకాంత్ నియమించారు. కార్యక్రమంలో శ్రీనివాస్ ముదిరాజ్, నవీన్‌రెడ్డి, ధన్‌రాజ్, మనోజ్, నవిన్‌రెడ్డి, శివనాథ్‌గుప్త పాల్గొన్నారు.

సాక్షి మేడ్చల్

హైదరాబాద్

బుధవారం | ఆగస్టు | 30 | 2017



గిరిజనసభను విజయవంతం చేయండి

మేడ్చల్ : ఈనెల 31న మేడ్చల్‌లో నిర్వహిస్తున్న గిరిజన సభలో గిరిజ నులు అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని లంబాడ సంక్షేమ సమితి రాష్ట్ర అధ్యక్షుడు ధన్‌రాజ్‌నాయక్ కోరారు. పట్టణంలోని శ్రీనివాస కళ్యాణ మండపం లో నిర్వహించే సభకు ప్రధాన నాయకు లందరూ హాజరవు తున్నారని ఆయన తెలిపారు.

సాక్షి మీ సేవలో...

మీ ప్రాంతంలో సమస్యలున్నాయా? అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించడం లేదా? స్థానికంగా జరిగే చిన్న, చిన్న అంశాలు, వివిధ కార్యక్రమాలు ప్రచురణకు నోచుకోవడం లేదా? అయితే మా దృష్టికి తీసుకురండి.

sakshireader1@gmail.com

మేడ్చల్: 98491 37477; మేడ్చల్ రూరల్: 99125 61272
కీసర: 98480 45565; ఘట్‌కేసర్: 92462 08881
ఘట్‌కేసర్ టౌన్: 93900 05133; శామీర్‌పేట్: 98486 20417
జవహర్‌నగర్: 97053 47206

నేడు మంత్రి మహేందర్‌రెడ్డి రాక

సాక్షి,మేడ్చల్ జిల్లా : రైతు సమన్వయ కమిటీల ఏర్పాటు ,బతుకమ్మ చీరల పంపిణీ తదితర విషయాలు చర్చించేందుకు మేడ్చల్ కలెక్టరేట్‌లో బుధవారం నిర్వహించ తలపెట్టిన సమావేశంలో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరుకానున్నారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఉదయం 10 గంటలకు ప్రారంభమయ్యే ఈ సమావేశంలో జిల్లాకు చెందిన ఎంపీ, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, స్థానిక సంస్థల ప్రతినిధులు కలెక్టర్ ఎంవీరెడి, సంబంధిత జిల్లా అధికారులు హాజరవుతారు. జిల్లాలో 20 వేల మంది రైతులు ఉండగా, ప్రభుత్వ ఆదేశాల మేరకు సెప్టెంబర్ 9 లోగా జిల్లా రైతు సమన్వయ కమిటితోపాటు,మండల, గ్రామ రైతు సమన్వయ కమిటీల ఏర్పాటు తదితర అంశాలపై తీసుకోవాల్సిన చర్యలు, విధి విధానాలను చర్చించి తగిన నిర్ణయం తీసుకోనున్నారు. అదేవిధంగా జిల్లాలో రానున్న సద్దుల బతుకమ్మ పండుగను పురస్కరించుకొని సెప్టెంబర్ 18,19,20 తేదీల్లో తెల్ల రేషన్ కార్డులున్న మహిళలకు పంపిణీ చేయనున్న బతుకమ్మ చీరల పంపిణీపై చర్చిస్తారు. జిల్లాలో ఆరు లక్షల బతుకమ్మ చీరలు పంపిణీ చేయాలని భావిస్తుండగా, ఇందులో గ్రామీణ ప్రాంతంలో 1.50 లక్షలు, అర్బన్ ప్రాంతాల్లో 4.50 లక్షల చీరలు పంపిణీ చేసేందుకు జిల్లా అధికార యంత్రాంగం తీసుకుంటున్న చర్యలపై ప్రజాప్రతినిధులు చర్చించనున్నారు.

జిల్లా సాధన సమితి నాయకుల అరెస్ట్



పోలీస్‌స్టేషన్‌లో జిల్లా సాధన సమితి నాయకులు

మేడ్చల్ : జిల్లా కార్యాలయాలను మేడ్చల్‌లోనే ఏర్పాటు చేయాలని ఈనెల 31న చేపట్టే పాదయాత్రకు మద్దతుగా మంగళవారం మేడ్చల్‌లో తలపెట్టిన మానవహారాన్ని పోలీసులు భగ్నం చేశారు. విద్యార్థులు బస్సుల కోసం నిర్వహించిన ధర్నాకు జిల్లా సాధన సమితి నాయకులు వెళ్లగా వారిని అరెస్ట్ చేశారు. దీంతో పలువురు నాయకులు ర్యాలీ నిర్వహించారు. జిల్లా కార్యాలయాల ఏర్పాటుకు చేస్తున్న ఉద్యమాన్ని అణగదొక్కడానికి టీఆర్ఎస్ నాయకులు కుట్రపన్ని తమను అరెస్ట్ లు చేయించారని జిల్లా సాధన సమితి అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి ఆరోపించారు. ఈనెల 31న సీఎం కార్యాలయం వరకు పాదయాత్ర నిర్వహించితీరుతామని ఆయన స్పష్టం చేశారు. జిల్లా సాధన సమితి నాయకులు సుధాకర్‌రెడ్డి, భా స్కర్, శ్రీహరిచారి, తదితరులను అరెస్ట్ చేయగా బీసీ విద్యార్థి సంఘం నాయకుడు అరుణ్‌యాదవ్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు.

నిమజ్జన ఏర్పాట్ల పరిశీలన



మేడ్చల్ పెద్ద చెరువు వద్ద నిమజ్జన ఏర్పాట్లను పరిశీలిస్తున్న అధికారులు

మేడ్చల్ : గణేష్ నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంతంగా నిర్వహించడానికి చెరువుల వద్ద అన్ని ఏర్పాట్లు చేసినట్లు తహసిల్దార్ విష్ణువర్ధన్‌రెడ్డి తెలి పారు. మేడ్చల్ పట్టణంలో నిమజ్జనం కోసం ఎంపిక చేసిన పెద్ద చెరువు, సుతారిగూడ చెరువుల వద్ద ఆయన మంగళవారం నగరపంచాయతీ కమి షనర్ రాంరెడ్డి, సీఐ వెంకట్‌రెడ్డిలతో కలిసి ఏర్పాట్లు పర్యవేక్షించారు. చెరు వుల వద్ద నిమజ్జనం కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు.

అధికారుల వెంట జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భాస్కర్‌యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ సత్యనారయణ తదితరులు ఉన్నారు.

వైభవంగా సాయిబాబా దేవాలయ వార్షికోత్సవం



పూజల్లో పాల్గొన్న భక్తులు

కీసర : దమ్మాయిగూడలోని సాయినగర్ కాలనీలోగల సాయిబాబా దేవాలయ వార్షికోత్సవ పూజలను వేదపండితులు మంగళవారం వైభవంగా నిర్వహించారు. సర్పంచ్ పాండాల అనురాధాయాదగిరిగౌడ్ సాయినాథుడి సేవలో తరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలు భక్తి భావంతో భగవంతుడి సేవలో పాల్గొనాలన్నారు. కార్యక్రమంలో కాలనీవాసులు, తదితరలు పాల్గొన్నారు.

మరిన్ని జోన్ వార్తలు 13,14 పేజీల్లో

వైభవంగా వినాయక ఉత్సవాలు



ఘట్‌కేసర్‌టౌన్‌లో పూజల్లో పాల్గొన్న భక్తులు

కీసర : నియోజకవర్గ పరిధిలోని వివిధ గ్రామాల్లో వినాయచవితి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి.ఆయా ప్రాంతాల్లో నెలకొల్పిన వినాయక మండపాల వద్ద ఐదో రోజు గణనాథులకు భక్తులు పూజలు నిర్వహించారు. మంగళవారం మండలపాల వద్ద నిర్వహించిన పూజా కార్యక్రమాలు, అన్నదాన కార్యక్రమాల్లో సర్పంచ్‌లు చంద్రారెడ్డి, అనురాధ, జ్యోతిసురేష్, అనిల్, తదితరలు పాల్గొన్నారు.



దమ్మాయిగూడలో గణనాథునికి పూజలు



ఘట్‌కేసర్‌లో జేసీబీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అన్నదానం



జగద్గిరిగుట్టలో పూజలు చేస్తున్న భక్తులు



బ్యాంక్ కాలనీ గణేష్ మండపం వద్ద పూజలు



కేఎంజీ కాలనీ తులసి రెసిడెన్సీలో పూజలు



పూడూర్ ఫ్రెండ్స్ యూత్ లడ్డూ కైవసం చేసుకున్న సత్తిరెడ్డి



తెలంగాణ లారీ డ్రైవర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..



బాచుపల్లి ఎస్సీకాలనీలో సర్పంచ్ పాండుకు సన్మానం



పూజల్లో పాల్గొన్న శ్రీనివాస్‌గౌడ్‌కు సన్మానం..



నాగారం ఎస్సీనగర్ కాలనీలో గణనాధుడికి పూజలు



షిర్డీ హిల్స్‌లో పూజలు చేస్తున్న శ్రావణ్, బస్వంత్‌రెడ్డి, రాజు, సాయి



మూసాపేటలో పూజలు చేస్తున్న చిన్నారి శ్రీవర్ష







కూకట్‌పల్లి వీఎన్ఆర్ ఎన్‌క్లేవ్‌లో..



రంగారెడ్డినగర్‌లో పూజల్లో పాల్గొన్న భక్తులు

హైదరాబాద్ | బుధవారం | ఆగస్టు | 30 | 2017 సాక్షి

శుద్ధజలంతోనే ఆరోగ్యం

లింగాపూర్‌లో వాటర్ ప్లాంట్ ప్రారంభం

మేడ్చల్‌రూరల్ : శుద్ధజలంతోనే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని, స్వచ్ఛంద సంస్థలు సేవా కార్యక్రమాలు చేపట్టడం ఎంతో అవసరమని బేయర్ సంస్థ దక్షిణాసియా ప్రతినిధి రిచర్డ్ ఎవాల్డ్ వాండర్ మార్వే అన్నారు. మండలంలోని డబిల్‌పూర్ పంచాయతీ అనుబంధ లింగాపూర్‌లో బేయర్, టీబీ అలర్డ్ ఇండియా సంస్థలు రూ.7లక్షల నిధులతో గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల ఆవరణలో గార్డెన్, ఆర్వో వాటర్ ప్లాంట్‌లను సర్పంచ్ రాజమల్లారెడ్డితో కలిసి ప్రారంభించారు. గ్రామస్తులు వాటర్ ప్లాంట్‌ను సద్వినియోగం చేసుకుని మినరల్ వాటర్ తాగి ఆరోగ్యంగా ఉండాలని రిచర్డ్ ఎవాల్డ్ వాండర్ మార్వే కోరారు. బేయర్ ఆధ్వర్యంలో శ్రీరంగవరం పరిధిలోని ఏర్పాటు చేసిన ప్యాడ్ యూనిట్‌ను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. బేయర్ దత్తత తీసుకున్న గ్రామాల్లో అన్ని వసతులు కల్పించి వాటి అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. అనంతరం సర్పంచ్ రాజమల్లారెడ్డి మాట్లాడుతూ బేయర్ సంస్థ తమ గ్రామాలను దత్తత తీసుకుని అన్ని విధాలా అభివృద్ధి చేపట్టడం సంతోషంగా ఉందని కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ సత్యానారాయణ, జిల్లా గ్రంథాలయాల చైర్మన్ భాస్కర్ యాదవ్, పీఏ సీఎస్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీడీఓ దేవసహాయం, తహసీల్దార్ విష్ణువర్ధన్‌రెడ్డి, టీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి భాగ్యారెడ్డి, జిల్లా సర్పంచ్‌ల సంఘం ఉపాధ్యక్షులు నరేందర్‌రెడ్డి, అశోక్, సుశీల్‌కుమార్ కౌశిక్ , సీఎస్ఆర్ జోషి, రెనీతా, వార్డు సభ్యులు, నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.


వాటర్ ప్లాంట్ ప్రారంభిస్తున్న బేయర్ సంస్థ దక్షిణాసియా ప్రతినిధి రిచర్డ్ ఎవాల్డ్ వాండర్ మార్వే

దేవరయాంజాల్‌లో హరితహారం



శామీర్‌పేట్ : ప్రతి ఒక్కరూ కనీసం 6 నుంచి 8 మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడటంతో పాటు హరితహారంలో భాగస్వాములు కావాలని దేవరయాంజాల్ సర్పంచి శ్రీనివాస్‌ముదిరాజ్ అన్నారు. శామీర్‌పేట్ మండలం దేవరయాంజాల్‌లో మంగళవారం హరితహారం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు సునీత, పద్మా గౌరి, పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

సామాజిక సేవలోనే నిజమైన తృప్తి

ఘట్‌కేసర్ : మండలంలోని అవుశాపూర్ ఉప సర్పంచ్, టీఆర్ఎస్ మండల నాయకుడు ఏనుగు సుదర్శన్‌రెడ్డి నారపల్లిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి 10 పడకలను మంగళవారం విరాళంగా అందచేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక సేవలోనే నిజమైన తృప్తి ఉందన్నారు. ప్రతి ఒక్కరూ తమ సంపాదనలో కొంతభాగం సామాజిక సేవ కార్యక్రమాలకు వినియోగించాలన్నారు. ఆసుపత్రిలో పడకలు లేకపోవడంతో రోగులు ఇబ్బందులు పడుతున్నారనే విషయం తెలియడంతో వారికి 10 పడకలను అందచేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి సతీష్‌చందర్, ఎంపీటీసీ రమేష్, ఉపసర్పంచ్ సుర్వీరవికుమార్, టీఆర్ఎస్ మైనారిటీ సెల్ మండలాధ్యక్షుడు షబ్బీర్‌ఖాన్, మండల నాయకుడు కుమార్,మాజీ ఉపసర్పంచ్ పాండు, అయోధ్య, అబ్బాస్, నరేందర్‌రెడ్డి, జ్ఞానేశ్వర్,ఇస్మాయిల్, అబ్బాస్, ఎండీ గబ్బార్, అబ్బాస్ అలీ తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహలపై అందరికీ అవగాహన

మేడ్చల్‌రూరల్ : మండలంలోని డబిల్‌పూర్‌లో మంగళవారం 1098 చైల్డ్ లైన్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బాల్య వివాహాల వల్ల అనర్థాలు, బాలకార్మికుల నిర్మూలన, చిన్నారుల సంరక్షణపై అంగన్‌వాడీ టీచర్లకు అవగాహన కల్పించారు. 1098 చైల్డ్‌లైన్ చిన్నారుల కోసం చేపడుతున్న కార్యక్రమాలను వివరించి, చైల్డ్‌లైన్ సహాయం పొందాలని కోరారు. చైల్డ్‌లైన్ అధికారి సంతోష్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ లక్ష్మిబాయి, అంగన్‌వాడీలో పాల్గొన్నారు.

గంజాయి విక్రయదారుల రిమాండ్

ఘట్‌కేసర్ టౌన్ : గంజాయిని విక్రయిస్తున్న ఇద్దరిని రిమాండ్ చేసిన సంఘటన ఘట్‌కేసర్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం చోటుచేసుకుంది. ఘట్‌కేసర్ ఎక్సైజ్ సీఐ మల్లయ్య వివరాల ప్రకారం.. ఘట్‌కేసర్ ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఆహ్మద్‌గూడలో గంజాయి విక్రయాలు జరుగుతున్నాయన్న సమాచారంతో దాడి చేసి సావంకర్ అనీల్‌కుమార్‌ను అరెస్టు చేసిన అతని దగ్గరి నుంచి 140 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నామన్నారు. అనంతరం అతనిచ్చిన సమాచారం మేరకు దూళిపేట్ మంగల్‌హాట్‌లో దాడి చేసి రహన్‌సింగ్‌ను అరెస్టు చేసిన అతని దగ్గరి నుంచి 2.205 కిలోల గంజాయిని, హోండా యాక్టీవాను స్వాధీనం చేసుకొని ఇద్దిరిని రిమాండ్‌కు తరలించామన్నారు. ఘట్‌కేసర్ ఎక్సైజ్ సీఐ మల్లయ్య , ఎస్సై వేణుకుమార్ ఇతర సిబ్బంది ఉన్నారు.

నిమజ్జన నిమిత్తం క్రేన్ ఏర్పాటు

ఘట్‌కేసర్ : ఏదులాబాద్‌లోని లక్ష్మీనారాయణ చెరువు వద్ద వినాయకుల నిమజ్జనం కోసం క్రేన్‌ను ఏర్పాటు చేసినట్లు తహసీల్దారు రాజేశ్వర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం చెరువు వద్ద నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించారు. గతంలో 9 రోజుల్లో వచ్చే క్రేన్ ఈసారి ఐదు రోజుల నుంచే ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నిమజ్జనానికి ఎలాంటి ఆటంకం కలగకుండా చూడాలని కోరారు. తొందరగా క్రేన్‌ను ఏర్పాటు చేయడంలో సహకరించినందుకు తహసీల్దార్‌కు ఏదులాబాద్ సర్పంచ్ మూసీ శంకరన్న కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సీఐ ప్రకాష్, గ్రామస్తులు పాల్గొన్నారు.

అక్రమ వెంచర్‌లపై కొరడా

శామీర్‌పేట్ : గ్రామ పంచాయతీ అనుమతి లేకుండా అక్రమ వెంచర్‌లు, లేఅవుట్‌లో చేస్తే కఠిన చర్యలు తప్పవని తూంకుంట సర్పంచ్ ఎద్దు నాగేశ్ యాదవ్, కార్యదర్శి విజయ్‌కుమార్‌లు హెచ్చరికలు జారీ చేశారు. మంగళవారం తూంకుంటలో సర్వే నంబర్ 353లో అక్రమలేఅవుట్‌ను గుర్తించిన గ్రామ పంచాయతీ సిబ్బంది సంఘటన స్థలానికి వెళ్లి అక్రమలేఅవుట్ పనులను అడ్డుకున్నారు. ఈసందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ తూంకుంట గ్రామ పరిధిలో 353లో సుమారు 3 ఎకరాల్లో వెంచర్ చేస్తున్న అక్రమ లేఔట్లు సర్పంచ్, కార్యదర్శి ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ సిబ్బంది డిమాలేషన్ నిర్వహించామన్నారు. అంతాయిపల్లి గ్రామ పరిధిలోగల ఎస్ ఎన్ఆర్ లేఅవుట్‌ను గతంలో డిమాలేషన్ చేసిన విషయం విదితమే. కాగా అందులో మళ్లీ పనులు జరుగుతున్నాయని సమాచారం ఉందన్నారు. పూర్తి స్థాయిలో సమాచారం తీసుకుని రానున్న రెండు మూడురోజుల్లో డిమాలేషన్ చేస్తామన్నారు. తూంకుంట గ్రామ పంచాయతీ పరిధిలో ఎలాంటి అక్రమ నిర్మాణాలు చేపట్టిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వార్డు సభ్యులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


తూంకుంటలో అక్రమ వేంచర్ పనులను అడ్డుకుంటున్న గ్రామ పంచాయతీ సిబ్బంది

బాలిక అదృశ్యం : కేసు నమోదు

మేడ్చల్ : వివాహానికి వచ్చిన బాలిక అదృశ్యమైంది. ఎల్లంపేట్ గ్రామానికి చెందిన నాగలక్ష్మి(14) తమ బంధువుల పెళ్లి కోసం తన తల్లితో కలిసి వెళ్లింది. సోమవారం సాయంత్రం నూతన బట్టలు తీసుకుని ఎవరికి చెప్పకుండా ఇంటినుంచి వెళ్లి పోయింది. దీంతో ఆమె కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో మేడ్చల్ పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు.


నాగలక్ష్మి(ఫైల్)

తూప్రాన్‌కు బస్సు నడపాలని విద్యార్థుల ధర్నా

మేడ్చల్ : మేడ్చల్ నుంచి మెదక్ జిల్లా తూప్రాన్‌కు ప్రతి సాయంత్రం 5 గంటలకు బస్సు నడపాలని డిమాండ్ చేశారు. మంగళవారం మేడ్చల్‌లో విద్యార్థులు జాతీయ రహదారిపై ర్యాలీ నిర్వహించి రాస్తారోకో చేశారు. ఈసందర్భంగా ఎస్ఎఫ్ఐ నాయకులు మాట్లాడుతూ తూప్రాన్‌కు బస్సు నడపాలని మేడ్చల్ డీఎంకు పలుమార్లు విన్నవించినా ఆయన బాధ్యతారహితంగా వ్యవహరిస్తూ విద్యార్థుల సమస్యను పట్టించుకోవడంలేదని ఆరోపించారు. ఇప్పటికైనా డీఎం స్పందించకపోతే రవాణ శాఖ కమిషనర్‌ను కలిసి సమస్య వివరిస్తామన్నారు. విద్యార్థులు ఉదయన్నే జాతీయ రహదారిపై ఉన్న ఐటిఐ నుంచి ర్యాలీగా వచ్చి డిపో వద్ద జాతీయ రహదారిపై బైఠాయించి రాస్తారోకో నిర్వహించి తమ నిరసనను తెలియజేశారు. కార్యక్రమంలో విద్యార్థులతో పాటు ఎస్ఎఫ్ఐ నాయకులు నర్సింహమ, సద్దాం, సాయిచరణ్, జంపయ్య,సీఐటీయు నాయకుడు భాస్కర్, డివైఎఫ్ఐ నాయకులు ప్రశాంత్, సాయినాథ్ పాల్గొన్నారు.


డిపో వద్ద రాస్తారోకో చేస్తున్న విద్యార్థులు

శాంతియుతంగా నిర్వహిద్దాం

ఘట్‌కేసర్ : పండుగలు శాంతియుత వాతావరణంలో నిర్వహించుకోవాలని సీఐ జగన్నాథ్‌రెడ్డి అన్నారు. నారపల్లి గ్రామ పంచాయతీ వద్ద మంగళవారం శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. పండుగలను ఉత్సవంగా జరుపుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎస్సై కిషన్‌నాయక్, సర్పంచ్‌శేషరావుజాదవ్, ఉపసర్పంచ్ సుర్వీరవికుమార్, ఎంపీటీసీ పల్లె మాధవి, వార్డుసభ్యులు మహమ్మద్ అక్రం, శ్రీనివాస్, అంజనేయులు,శ్రీరాములు,రామారావు పాల్గొన్నారు.

విద్యార్థులు క్రీడలకు ప్రాధాన్యమివ్వాలి

మేడ్చల్‌రూరల్ : విద్యార్థులు చదువుతోపాటు క్రీడలకు ప్రాధాన్యమివ్వాలని మండలంలోని మైసమ్మ గూడ మల్లారెడ్డి ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ సుధాకర్‌రెడ్డి అన్నారు. హాకీ దిగ్గజం ద్యాన్‌చంద్ జయంతి సందర్భంగా మంగళవారం కళాశాలలో జాతీయ క్రీడా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కళాశాలలో విద్యార్థులు కబడ్డీ, వాలీబాల్, బాస్కెట్‌బాల్, త్రోబాల్, క్రీడలను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి చదువుతోపాటు తమకు ఇష్టమైన క్రీడలో ప్రావిణ్యం సంపాదించాలని కోరారు. క్రీడల వల్ల దేహదారుఢ్యం పెరిగి ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. ద్యాన్‌చంద్‌ను స్ఫూర్తిగా తీసుకుని యువత క్రీడల్లో రాణించాలని కోరారు.విజేతలకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో వ్యాయామ అధ్యాపకుడు ఆదిత్యవర్మ, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

భార్యను హింసించిన భర్త రిమాండ్

ఘట్‌కేసర్ : భార్యను హింసించిన భర్తను పోలీసులు మంగళవారం రిమాండ్ చేశారు. పోలీసుల వివరాల ప్రకారం.. మండలంలోని అన్నోజిగూడలో నివాసం ఉండే రవి అతని భార్యప్రియాంకను మానసికంగా, శారీరకంగా హింస్తున్నాడు. ఈమె తలపై గాయం చేశాడు. అంతేగాకుండా ఆమె సున్నిత భాగాలపై కత్తితో గాట్లు చేశాడు. అనుమానంతో భార్యను వైద్యపరీక్షలు చేయించాడు. దీంతో ఆమె పోలీసులను ఆశ్రయించింది. పోలీసులు కేసు నమోదు చేసుకొని భర్త రవిని రిమాండ్‌కు తరలించారు.

సాక్షి కుత్బుల్లాపూర్

హైదరాబాద్

బుధవారం | ఆగస్టు | 30 | 2017



సాక్షి మీ సేవలో...

మీ ప్రాంతంలో సమస్యలున్నాయా? అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించడం లేదా? స్థానికంగా జరిగే చిన్న, చిన్న అంశాలు, వివిధ కార్యక్రమాలు ప్రచురణకు నోచుకోవడం లేదా? అయితే మా దృష్టికి తీసుకురండి.

sakshireader1@gmail.com

చింతల్ సాక్షి కార్యాలయం: 23081086, కుత్బుల్లాపూర్: 97053 47192, జగద్గిరిగుట్ట: 95530 22224, సుభాష్‌నగర్: 7989383158 దుండిగల్: 93908 40390, సూరారం: 98493 50144, గాజులరామారం: 99516 16081, చింతల్: 98666 59286, జీడిమెట్ల: 99085 05819, రంగారెడ్డినగర్: 9346431550, నిజాంపేట్: 97053 48167

న్యూస్ బాక్స్

నేడు రక్తదాన శిబిరం

కుత్బుల్లాపూర్: మాజీ మంత్రి పరిటాల రవీంద్ర 60వ జయంతిని పురస్కరించుకుని సాయిబాబా నగర్‌లో పలు సేవా కార్యక్రమాలు, రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు పరిటాల రవీంద్ర మెమోరియల్ ట్రస్ట్ కుత్బుల్లాపూర్ అధ్యక్షుడు అట్లూరి రాజేష్ అన్నారు. మంగళవారం పద్మానగర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సేవా కార్యక్రమాల వివరాలను వెల్లడించారు. బుధవారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు నిర్వహించే రక్తదాన శిబిరంలో పెద్ద ఎత్తున పాల్గొని మరొకరికి ప్రాణదాతలు కావాలని పిలుపు నిచ్చారు.

చెరువుల అభివృద్ధికి చర్యలు

ఇరిగేషన్ శాఖ అధికారులు



మేడికుంట చెరువును పరిశీలిస్తున్న ఇరిగేషన్ అధికారులు, సర్పంచ్ పాండు

జగద్గిరిగుట్ట: బాచుపల్లి గ్రామంలోని చెరువు, కుంటలను మంగళవారం ఇరిగేషన్ శాఖ అధికారులు సర్పంచ్ ఆగం పాండుతో కలిసి పరిశీలించారు. గ్రామంలోని బైరుని చెరువు, మేడికుంట, పత్తికుంట చెరువులను పరిశీలించారు. చెరువుల అభివృద్ధి కోసం చర్యలు తీసుకోనున్నట్లు అధికారులు తెలిపారు. మేడికుంటలో ఉన్న గుర్రపు డెక్కను తొలగించాలని సర్పంచ్ ఆగం పాండు సూచించారు. అన్ని చెరువుల అలుగులకు మరమ్మతులు చేయాలని తెలిపారు. సర్పంచ్ ఆగం పాండు మాట్లాడుతూ అన్ని చెరువులకు మరమ్మతులు చేయించి గుర్రపు డెక్కను తొలగిస్తామన్నారు. ఇరిగేషన్ ఈఈ భీమ్‌ప్రసాద్, ఏఈ సహదేవ్, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారి సుధాకర్, ఏఈ లక్ష్మి నారాయణలు ఉన్నారు.

వరదనీరు సాఫీగా వెళ్లేలా చర్యలు



నాలా ఫెన్సింగ్ పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వివేకానంద్

సూరారం: నాలాల ఆక్రమణలు, పూడిత తీత వల్లే ఇటీవల కురిసిన వర్షాలకు నాలాలు పొంగి లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయని ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. మంగళవారం కుత్బుల్లాపూర్ డివిజన్‌లోని వెంకటేశ్వరనగర్, పాపయ్యయాదవ్ నగర్, గణేశ్‌నగర్‌లలో నాలా వెంబడి ఫెన్సింగ్ పనులకు ఎమ్మెల్యే వివేకానంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మోరీల్లో, నాలాల్లో పూడికతీత చేపట్టి డ్రైనేజీ నీరు సాఫీగా వెళ్లేలా చూడాలన్నారు. నాలాలపై ఆక్రమణలను తొలగించి వరదనీరు సక్రమంగా వెళ్లేలా త్వరలో ప్రణాళికలు రూపొందిస్తున్నారు. ఆయన వెంట సర్కిల్ ఈఈ రాజ్‌కుమార్, డీఈ లాల్‌సింగ్, ఏఈ మల్లారెడ్డి, మాజీ కార్పొరేటర్లు గౌరీష్, బొడ్డు వెంకటేశ్వరరావు, వార్డు మెంబర్లు సత్తిరెడ్డి, యాదగిరి, నర్సింహా ఉన్నారు.

కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ..

కైసర్‌నగర్, మహదేవపురం, పీపీనగర్, చంద్రగిరినగర్, శ్రీరాంనగర్, అంబేద్కర్‌నగర్, సుభాష్‌చంద్రబోస్‌నగర్, రోడామేస్త్రీనగర్, ఇందిరనగర్‌లలో కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ చెక్కులను ఎమ్మెల్యే, స్థానిక కార్పొరేటర్ రావుల శేషగిరి తో కలిసి లబ్ధిదారులకు అందజేశారు. ఆయన వెంట అంజన్‌గౌడ్, లాల్ మహ్మద్, మల్లేశ్ ఉన్నారు.

మరిన్ని జోన్ వార్తలు 13,14 పేజీల్లో

గణనాథుడికి ఘన పూజలు


జగద్గిరిగుట్టలో పూజలు చేస్తున్న భక్తులు

వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం వివిధ వినాయక మండపాల వద్ద ప్రత్యేక పూజలు చేశారు. పలు డివిజన్లలో ప్రతిష్టించిన భారీ గణపతి విగ్రహాలను దర్శించుకునేందుకు భక్తులు పెద్దసంఖ్యలో బారులు తీరుతున్నారు. పలు మండపాల వినాయకులను మేళతాళాల మధ్య ర్యాలీగా నిమజ్జనానికి తరలించారు. పలు మండపాల వద్ద అన్నదానం చేయగా పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. పలువురు కార్పొరేటర్లు వినాయక మండపాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

- కుత్బుల్లాపూర్


బ్యాంక్ కాలనీ గణేష్ మండపం వద్ద పూజల్లో పాల్గొన్న పేట్‌బషీరాబాద్ పోలీసులు, స్థానిక మహిళా మండలి నేతలు


కేపీహెచ్‌బీ కాలనీ తులసి రెసిడెన్సీలో పూజలు


తెలంగాణ లారీ డ్రైవర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..


బాచుపల్లి ఎస్సీకాలనీలో వినాయక మండపం వద్ద సర్పంచ్ పాండును సన్మానిస్తున్న యువకులు


పూజల్లో పాల్గొన్న శ్రీనివాస్‌గౌడ్‌కు సన్మానం..


షిర్డీ హిల్స్‌లో పూజలు చేస్తున్న శ్రావణ్, బస్వంత్‌రెడ్డి, రాజు, సాయి


మూసాపేటలో పూజలు చేస్తున్న చిన్నారి శ్రీవర్ష


వివేకానందనగర్ కాలనీలో..


నర్సింహబస్తీలో కార్తీక్‌రెడ్డి ఆధ్వర్యంలో..


అయోధ్యనగర్‌లో వినాయక నిమజ్జన ఊరేగింపులో నృత్యాలు చేస్తున్న చిన్నారులు


రంగారెడ్డినగర్‌లో పూజల్లో పాల్గొన్న భక్తులు


కూకట్‌పల్లి వీఎన్ఆర్ ఎన్‌క్లేవ్‌లో..



అన్విత, దూలపల్లి



శివ, హెచ్ఏఎల్ కాలనీ, గాజులరామారం





సునీత, జీడిమెట్ల



వాణి- విష్ణు, హెచ్ఎంటీ, చింతల్

అంగన్‌వాడీ కేంద్రానికి చేయూత



అంగన్‌వాడీ సెంటర్‌కు వంట పాత్రలు అందజేస్తున్న ఆగం రాజు

జగద్గిరిగుట్ట: బాచుపల్లిలోని అంగన్‌వాడీ కేంద్రానికి మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు ఆగం రాజు ఆధ్వర్యంలో మంగళవారం వంట పాత్రలను అందజేశారు. ఇటీవల అంగన్‌వాడీ సెంటర్‌లో దొంగలు పడి వంటసామాగ్రి, గ్యాస్ స్టౌవ్, ఆహార పదార్ధాలను ఎత్తుకెళ్లారు. దీంతో అంగన్‌వాడీ కార్యకర్త మణిమాల అంగన్‌వాడీ సెంటర్‌లో జరిగిన దొంగతనాన్ని ఆగం రాజు కు వివరించారు. వంట పాత్రలు లేకపోవడంతో విద్యార్థులకు ఆహారం అందించేందుకు ఇబ్బందులు కలుగుతున్నాయని పేర్కొన్నారు. దీంతో ఆగం రాజు స్పందించి వంట పాత్రలు, గ్యాస్ సిలిండర్, ప్లేట్లు, స్టౌవ్ తన సొంత ఖర్చులతో అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ ఆగం పాండు, స్థానికులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి



మొక్కలు నాటుతున్న నిజాంపేట సర్పంచ్ ప్రమీల తదితరులు

నిజాంపేట : హరితహారం కార్యక్రమాన్ని పురస్కరించుకొని ప్రతి ఒక్కరు ఒక మొక్కనైనా నాటాలని నిజాంపేట సర్పంచ్ శనిగల ప్రమీల యాదవ్ అన్నారు. మంగళవారం సిరి ఎన్‌క్లేవ్ పార్కులో, మెయిన్ రోడ్డు నందు హరితహారం కార్యక్రమంలో పాల్గొని ఆమె మొక్కలు నాటారు. కార్యక్రమంలో అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నిమజ్జనం సాఫీగా జరిగేలా చూడాలి



వెన్నెలగడ్డ చెరువు వద్ద ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే వివేకానంద్

సుభాష్‌నగర్: వినాయక నిమజ్జనాలు సాఫీగా జరిగేలా చూడాలని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే వివేకానంద్ అన్నారు. మంగళవారం జీడిమెట్లలోని వెన్నెలగడ్డ చెరువు వద్ద జరుగుతున్న విగ్రహాల నిమజ్జనాన్ని డీసీలు సుధాంశ్, విజయ్‌కుమార్‌లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిమజ్జనానికి వచ్చే భక్తులకు సదుపాయాలు కల్పించాలన్నారు. బాలానగర్ డీసీపీ జనకి షర్మిల, ఏసీపీ అందె శ్రీనివాస్ లు ఉన్నారు.

బండారీ లేఅవుట్‌లోని నీటిని అంబీర్ చెరువలోకి మళ్లించాలి



అధికారులతో మాట్లాడుతున్న జేసీ ధర్మారెడ్డి

నిజాంపేట : నిజాంపేట గ్రామంలో బండారీ లే అవుట్ కాలనీలో చెరువు నుండి వచ్చే నీటిని కాలువ నుంచి పంపించేందుకు పైప్‌లైన్ ఏర్పాటు చేయాలని జాయింట్ కలెక్టర్ ధర్మారెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ఈ కాలువ బండారి లే అవుట్ నుండి రెడ్డి ఎవెన్యూ కాలనీ ద్వారా ప్రగతినగర్‌లోని అంబీర్ చెరువులోకి మళ్లే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. కార్యక్రమంలో ఎంఆర్‌ఓ పద్మప్రియ, ఆర్ఐ శ్రీదేవి, సర్పంచ్ శనిగల ప్రమీలా తదితరులు పాల్గొన్నారు.



గాయపడ్డ వరప్రసాద్



ప్రమాదానికి కారణమైన మ్యాన్‌హోల్ గుంత..

డేంజర్ హోల్

సుభాష్‌నగర్: జీడిమెట్ల డివిజన్ స్ప్రింగ్‌ఫీల్డ్ కాలనీలో మ్యాన్‌హోల్ గుంతలో పడి పలువురు గాయాలపడుతున్నారు. ఇటీవల కాలనీలో రోడ్డు వేసిన అధికారులు మ్యాన్‌హోళ్లను రోడ్డుకు సమాంతరంగా పెంచకపోవడంతో వీటిని గమనించని వాహనదారులు అందులో పడి ఆస్పత్రుల పాలవుతున్నారు. మంగళవారం రాత్రి కాలనీ కార్యదర్శి వరప్రసాద్ ద్విచక్ర వాహనం పై వెళ్తున్న సమయంలో మ్యాన్‌హోళ్ గుంతలో పడి తీవ్రంగా గాయపడ్డాడు. అతని కంటి కి గాయం కావడంతో స్థానికులు 108లో ఆస్పత్రికి తరలించారు. జీహెచ్‌ఎంసీ అధికారులకు పలుమార్లు మ్యాన్‌హోళ్ల విషయమై ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలి



కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ సత్యనారాయణ

సూరారం: అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ అన్నారు. మంగళవారం షాపూర్‌నగర్‌లోని సాయిబాబా ఆలయం వద్ద రూ. 7 లక్షలతో ఏర్పాటు చేస్తున్న కమ్యూనిటీ హాలు నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ.. త్వరలోనే అన్ని ప్రాంతాల్లో కమ్యూనిటీ హాళ్లను సమకూర్చేందుకు కృషి చేస్తామన్నారు. అదే విధంగా షాపూర్‌నగర్ మార్కెట్‌లో ఇటీవల కురిసిన వర్షాలకు రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ దెబ్బ తినడంతో సర్కిల్ అధికారులతో కలిసి పరిశీలించారు. తక్షణ మరమ్మతులు నిర్వహించాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో డీఈ రాజు, ఏఈ శిరీష, స్థానిక నాయకులు నాగిళ్ల శ్రీనివాస్, పుప్పాల భాస్కర్, రాంరెడ్డి, శంకర్‌రెడ్డి, అనీల్ ఉన్నారు.

రోడ్లపై పారుతున్న రసాయనాలు



మూతపడిన పరిశ్రమ నుండి పారుతున్న రసాయన వ్యర్థ జలాలు

జీడిమెట్ల: జీడిమెట్ల పారిశ్రామిక ప్రాంతంలో రసాయనాలు రోడ్లపై పారుతున్నాయి. ఇటీవల వర్షాలు కురుస్తుండడంతో ఇదే అదనుగా భావించిన పలు రసాయన పరిశ్రమల నిర్వాహకులు యథేచ్ఛగా వర్షం నీటిలోకి వదులుతున్నారు. మంగళవారం జీడిమెట్ల పారిశ్రామికవాడ ఫేజ్–3 లోని ఓ మూత పడ్డ పరిశ్రమ ముందు రసాయనాలు ఉబికి వచ్చాయి. దీంతో అటుగా రాకపోకలు సాగించే వారు ఉక్కిరిబిక్కిరయ్యారు. ఇతర పరిశ్రమల వారు రసాయనాలు వదులుతున్నారా లేక ఏదైనా మాఫియా ఇక్కడ పారబోసి వెళ్లిందా అన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికైనా సంబంధిత పీసీబీ అధికారులు నిఘా పెంచి రసాయనాలు వదులుతున్న పరిశ్రమలపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

‘ఖాతాదారుల విశ్వాసమే మా బలం’



మాట్లాడుతున్న సొసైటీ వ్యవస్థాపక డైరెక్టర్ వై.ఎస్.ఆర్.మూర్తి

భాగ్యనగర్‌కాలనీ: ఖాతాదారుల విశ్వాసం తమ బలమని, వారి సహకారంతోనే 20 వసంతాలు విజయవంతంగా పూర్తిచేసుకున్నామని, మరిన్ని కొత్త పథకాలతో ఖాతాదారుల మన్ననలను చూరగొంటామని సిటిజన్ కో ఆపరేటివ్ సొసైటీ వ్యవస్థాపక డైరెక్టర్ వై.ఎస్.ఆర్.మూర్తి, మేనేజింగ్ డైరెక్టర్ కె.వి.సుబ్బయ్యలు తెలిపారు. సొసైటీ 20 వసంతాలు పూర్తిచేసుకున్న సందర్భంగా కూకట్‌పల్లి, జగద్గిరిగుట్ట, మియాపూర్ బ్రాంచీల ఖాతాదారుల సమావేశం భాగ్యనగర్‌కాలనీలో మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా సొసైటీ స్థితిగతులను, సేవలను వివరించడంతో పాటు నూతనంగా మరో పథకాన్ని ప్రారంభిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ ప్రత్యేక డిపాజిట్ పథకంలో 1000 రోజుల కాల పరిమితికి గాను సాధారణ సభ్యులకు, సీనియర్ సిటిజన్ సభ్యులకు 9.75 శాతం వడ్డీని చెల్లిస్తామన్నారు. ప్రత్యేక డిపాజిట్ పథకం గడువు తేదీ సెప్టెంబర్ 30 వరకు ఉందని, ఈ అవకాశాన్ని ఖాతాదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో చీఫ్ మేనేజర్ మురళీకృష్ణ, సీనియర్ మేనేజర్ శ్రీనివాస రావు, మేనేజర్లు పాల్గొన్నారు.

సన్మానం



యాదగిరిని సన్మానిస్తున్న దృశ్యం

సుభాష్‌నగర్: మేడ్చల్ జిల్లా గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాలల అధ్యక్షుడు శివరాత్రి యాదగిరి, ప్రధాన కార్యదర్శి కె.కృష్ణారెడ్డి, కోశాధికారి నాగరాజులను మంగళవారం బాచుపల్లి, కుత్బుల్లాపూర్, గండిమైసమ్మ–దుండిగల్ మండలాల ప్రైవేట్ పాఠశాలల కరస్పాండెంట్లు, ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. గాజులరామారం ఉషోదయ కాలనీలో గల కార్యాలయంలో ఏర్పాటు చేసిన అభినందన సభలో పూలదండలు, శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా శివరాత్రి యాదగిరి మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో సయ్యద్, భీమయ్య, వనజ, ఈశ్వర్‌రెడ్డి, సుదర్శన్, నారాయణ, సుధాకర్ లు ఉన్నారు.

విద్యార్థి అదృశ్యం



షేక్‌బాబు వలీ

దుండిగల్: ఇంటి నుంచి బయటకు వెళ్లిన 10వ తరగతి విద్యార్థి అదృశ్యమైన సంఘటన దుండిగల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. బౌరంపేట ఇందిరమ్మ కాలనీకి చెందిన హుస్సేన్ కుమారుడు షేక్‌బాబూ వలీ(17) గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్నాడు. కాగా ఆగస్టు 5వ తేదిన ఇంటి నుంచి వెళ్లిన వలీ తిరిగి రాలేదు. బంధువుల ఇళ్ల వద్ద వెతికినా ఆచూకీ లభించకపోవడంతో మంగళవారం తల్లి షేక్ ఫాతీ మాబీ దుండిగల్ పోలీసులకు ఫిర్యా దు చేసింది. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

గుర్తు తెలియని మహిళ మృతదేహం లభ్యం

జగద్గిరిగుట్ట: గుర్తు తెలియని మహిళ మృతదేహం లభించిన సంఘటన బాచుపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. సీఐ బాలకృష్ణారెడ్డి కథనం ప్రకారం.. బాచుపల్లి రాజీవ్‌గాంధీనగర్ లోని పత్తికుంటలో గుర్తు తెలియని మహిళ (30) మృతదేహం లభించింది. గత రెండు మూడు రోజుల క్రితం చనిపోయి ఉంటుందని పోలీసులు అనుమానిస్తున్నారు. మహిళ శరీరంపై చుడీదార్ ఉంది. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



సాక్షి మీ సేవలో...

మీ ప్రాంతంలో సమస్యలున్నాయా? అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించడం లేదా? స్థానికంగా జరిగే చిన్న, చిన్న అంశాలు, వివిధ కార్యక్రమాలు ప్రచురణకు నోచుకోవడం లేదా? అయితే మా దృష్టికి తీసుకురండి.

sakshireader1@gmail.com

ఉప్పల్: 97053 48172, ఏఎస్‌రావునగర్: 99511 36595
మేడిపల్లి: 90100 15963, బోడుప్పల్: 97053 47203
రామంతాపూర్: 90102 00203, నాచారం: 97054 44097
కుషాయిగూడ: 98482 67088, మల్లాపూర్: 90100 15503
హబ్సిగూడ: 9849460939,

న్యూస్ బాక్స్

ఆరోగ్యమాత ఉత్సవాలు ప్రారంభం



జెండా ఎగురవేస్తున్న మేయర్ రామ్మోహన్

ఏఎస్‌రావునగర్: వలూవర్‌నగర్‌లోని వేలాన్‌గానీ (ఆరోగ్యమాత) ఉత్సవాలు బుధవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. వేలాది మంది క్రైస్తవులు హాజరై ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అమ్ముగూడ ఫారిస్ ఫీస్ట్ సెయింట్ బార్నార్డ్ చర్చి పాదర్ ప్రత్యేక ప్రార్థనలు జరిపించారు. ఈ సందర్భంగా నగర మేయర్ బొంతు రామ్మోహన్ జెండా ఆవిష్కరించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివ మణి, మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, టీఆర్ఎస్ నాయకులు మహిపాల్‌రెడ్డి, ఎంకె. బద్రోద్దీన్, గిల్‌బర్ట్, పులిచరాల్, కరిపె ప్రవీణ్ వంజరి, కొండల్‌గౌడ్, పవన్ పాల్గొన్నారు.

వినతి



వినతి పత్రం అందజేస్తున్న కార్పొరేటర్

మల్లాపూర్: మల్లాపూర్‌లో నిరుపేదలకు నిర్మించిన జేఎన్ఎన్‌యూఆర్ఎం నివాస గృహాలను కొంత మంది లబ్ధిదారులు రూ. 3లక్షల నుంచి 5 లక్షలకు బయటి వ్యక్తులకు అమ్ముకుంటున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ మంగళవారం జిల్లా మేజిస్ట్రేట్ సురేందర్‌కు కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆర్‌డీవో హన్మంత్‌రెడ్డి, ఉప్పల్ తహసీల్దార్ రమేష్ కుమార్‌లకు వినతి పత్రం అందజేశారు. వార్డు కమిటీ సభ్యులు తీగుళ్ల శ్రీనివాస్‌గౌడ్, ఎండీ. అల్తాఫ్ పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి



నాచారం: డివిజన్ సమస్యలను పరిష్కరించాలని కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ మంగళవారం జీహెచ్‌ఎంసీ కమిషనర్ జనార్దన్‌రెడ్డి ని కలసి వినతి పత్రం అందజేశారు. నాచారం హెచ్‌ఎంటీ నగర్ పెద్ద చెరువు, పటేల్ కుంట చెరువుల్లో పేరుకు పోయిన గుర్రపు డెక్కను తొలగించాలని, నాచారం పారిశ్రామికవ వాడలో ఉన్న తెలంగాణ ఫుడ్స్ గుడిసెల స్థలంలో డబుల్ బెడ్ రూం ఇళ్లు నిర్మించాలని కోరారు.

మరిన్ని జోన్ వార్తలు 13,14,18వ పేజీల్లో

పింఛన్‌తో పరేషాన్ !

పింఛన్ వస్తేనే పూట గడిచే నిరుపేదలకు సకాలంలో అందకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నడవడానికి సత్తువ లేకున్నా కుటుంబ సభ్యుల సహాయంతో బ్యాంకుల చుట్టూ ప్రదర్శనలు చేస్తున్నారు. ఏ ఆసరా లేని వితంతువులు పింఛన్ రాకపోవడంతో నరక యాతన పడుతున్నారు. జులైలో వచ్చే పింఛన్ సెప్టెంబర్ సమీపిస్తున్నా రాకపోవడంతో పింఛన్ లబ్ధిదారులు ఆందోళన చెందుతున్నారు. ఇది ఉప్పల్ సర్కిల్‌లోని రామంతాపూర్, హబ్సిగూడ, ఉప్పల్, చిలుకానగర్ తదితర ప్రాంతాల్లోని పింఛన్ లబ్ధిదారులు దుస్థితి.

- రామంతాపూర్



పింఛన్‌ల కోసం ఎదురుచూస్తున్న వృద్ధులు (ఫైల్)

ఇంకా అందని పింఛన్లు

జులై నెల పింఛన్, సెప్టెంబర్ నెల సమీపిస్తున్నా బ్యాంకు అకౌంట్‌లో వేయకపోవడంతో అనేకమంది లబ్ధిదారులు ఆందోళనకు గురవుతున్నారు. నడిచేందుకు కాళ్లలో సత్తువ లేక వృద్ధులు అంగవైకల్యంతో అడుగు వేయని స్థితిలో వికలాంగులు, ఏ ఆసరా లేని వితంతువులు గత రెండు నెలలుగా ఆసరా పింఛన్లు రాక బ్యాంకుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. నెలాఖరు కావస్తుండటంతో దాదాపు వందలాది మంది వృద్ధులు, వికలాంగులు, వితంతువులు పింఛన్ల కోసం బ్యాంకుల చుట్టూ తిరిగి నిరాశకు గురవుతున్నారు.

కుటుంబ సభ్యుల సహాయంతో..

మరొకరి సాయం లేనిదే అడుగు వేయలేని వృద్ధులు, వికలాంగులు వారి కుటుంబ సభ్యులు సహాయంతో పింఛన్ కోసం సర్కిల్ కార్యాలయంతో పాటు బ్యాంకులు, ఏటీఎంల చుట్టూ తిరిగుతూ పింఛన్ రాకపోవడంతో నిరాశగా వెనుతిరుగుతున్నారు. జులై నెల పింఛన్ ఇంకా రాకపోవడంతో లబ్ధిదారులంతా ఆందోళనకు గురవుతున్నారు.

అధికారుల అశ్రద్ధతో..

ప్రభుత్వం ఆసరా పింఛన్‌దారులకు ప్రతి నెల సరైన సమయంలో నిధులు మంజూరు చేస్తున్నా అధికారులు అశ్రద్ధతో పింఛన్లు సకాలంలో ఇవ్వడంలేదని, ఈ నెల పింఛన్ మరో నెల దాటిన తర్వాత కూడా ఇవ్వడం లేదని ఇదేమి న్యాయమని పింఛన్‌దారులు వాపోతున్నారు. పింఛన్లపైనే బతుకు లాగిస్తున్న పండుటాకుటు, దివ్యాంగులు, వితంతువులు సకాలంలో పింఛన్లు రాక మానసిక ఆందోళన చెందుతూ అనారోగ్యం పాలవుతున్నారు. వెంటనే ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు పట్టించుకొని నెలనెల సరైన సమయానికి పింఛన్లు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని పింఛన్‌దారులు కోరుతున్నారు.

ఎట్లా బతకాలి



ఏ పని చేయలేని నాకు ప్రభుత్వం ప్రతి నెల ఇచ్చే రూ.1500 పింఛనే ఆధారం. ఈ పింఛన్ సకాలంలో రాకపోవడంతో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కాలు, చేయి పనిచేయని నాలాంటి వారు ఎందరో బ్యాంకుల చుట్టూ తిరగలేకపోతున్నారు. ఏ ఆధారం లేని నాలాంటి పింఛన్‌దారుడు సకాలంలో పింఛన్ రాకపోతే ఎలా బతకాలి. ప్రభుత్వం సకాలంలో అందచేస్తున్న పింఛన్లను లబ్ధిదారుల బ్యాంక్ అకౌంట్‌లలో ఆలస్యం లేకుండా ఉప్పల్ సర్కిల్ అధికారులు వెంటనే వేయాలి.

–శ్రీనివాస్, వికలాంగుల పింఛన్ లబ్ధిదారులు, పాత రామంతాపూర్

యోగాతో వ్యక్తిగత పరివర్తన సాధ్యం



అవగాహన కల్పిస్తున్న మాన్సీ గులాటీ

కుషాయిగూడ: యోగా సాధనతో వ్యక్తిగత పరివర్తన సాధ్యమవుతుందని ప్రముఖ యోగా గురువు మాన్సీ గులాటీ స్పష్టం చేశారు. మంగళవారం చర్లపల్లి కేంద్ర కారాగారంలో ఆయన ఖైదీలకు యోగా శిక్షణ తరగతులను నిర్వహించి అవగాహన కల్పించారు. యోగాతో మానసిక, శారీరక రుగ్మతలు తొలగి సంపూర్ణ ఆరోగ్యం సొంతమవుతుందన్నారు. కార్యక్రమలో జైల్ పర్యవేక్షణాధికారి భాస్కర్‌రావు, ఉప పర్యవేక్షణాధికారి దశరతం, సిబ్బంది రత్నం, దేవలానాయక్, జనార్దన్‌రెడ్డి, కుటుంబరాజు, మహిపాల్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, సంజీవరెడ్డి పాల్గొన్నారు.

డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలి

ఉప్పల్: ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టుల భర్తీపై సుప్రీం కోర్టు ఆదేశాలను అమలుచేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరిని మానుకోవాలని మేడ్చల్ జిల్లా వైఎస్ఆర్ సీపీ స్టూడెంట్ యూనియన్ ప్రధాన కార్యదర్శి వీ.నవీన్ డిమాండ్ చేశారు. వెంటనే ప్రభుత్వం డీఎస్సీ నోటిఫికేషన్‌ను విడుదల చేయాలని కోరారు.

విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలి



ఉప్పల్: విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలని కార్పొరేటర్ అనలా రెడ్డి సూచించారు. మంగళవారం ఉప్పల్ జిల్లా పరిషత్ పాఠశాలలో ఖోఖో, వాలీబాల్ క్రీడా పోటీలను డీసీ డాక్టర్ యాదగిరిరావుతో కలిసి ప్రారంభించారు. కాస్తంత చేయూతనందిస్తే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసించే విద్యార్థులు ఉన్నత స్థాయిలకు ఎదిగే అవకాశం ఉంటుందన్నారు. మేకల హన్మంత్‌రెడ్డి, కార్యక్రమ నిర్వాహకులు, ఎస్సై వెంకటేశ్వర్లు, మస్కా సుధాకర్, సత్యపాల్‌రెడ్డి, జహంగీర్‌గౌడ్ పాల్గొన్నారు.



Complete Community



లంబోదరా నమోస్తుతే..!

పార్వతీ తనయుడి సేవలో నగరవాసులు తరిస్తున్నారు. ఉదయం, సాయంత్రం వేళల్లో ప్రత్యేక పూజలు చేస్తున్నారు. తీర్థప్రసాదాలు స్వీకరించి భక్తిభావంతో గడుపుతున్నారు. ఎటు చూసినా ఆధ్యాత్మిక వాతావరణమే.. ఏ గల్లీలో వెతికినా ఆనంద సందోహమే! ఆ చిత్రాల్నే పలువురు 'సాక్షి' డివిజన్ వాట్సప్ గ్రూప్‌లలో పోస్ట్ చేశారు.



కల్యాణ్‌పురిలో... (ఉప్పల్ వాట్సప్ గ్రూప్)



బృందావన్ కాలనీ అసోసియేషన్ ఆధ్వర్యంలో..
(బోడుప్పల్ వాట్సప్ గ్రూప్)



సూరజ్‌నగర్‌లో.. (బోడుప్పల్ వాట్సప్ గ్రూప్)



చెంగిచర్ల చెరువులో నిమజ్జనానికి తరలిస్తూ..
(బోడుప్పల్ వాట్సప్ గ్రూప్)



ఆశోక్‌నగర్ శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవస్థానంలో..
(మల్లాపూర్ వాట్సప్ గ్రూప్)



శివ పార్వతి అసోసియేషన్ ఆధ్వర్యంలో..
(మల్లాపూర్ వాట్సప్ గ్రూప్)



ఓల్డ్ మల్లాపూర్ యువశక్తి యూత్ క్లబ్ ఆధ్వర్యంలో..
(మల్లాపూర్ వాట్సప్ గ్రూప్)



మల్లాపూర్ శివాలయం నంది యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..
(మల్లాపూర్ వాట్సప్ గ్రూప్)



గణేష్‌నగర్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో..
(రామంతాపూర్ వాట్సప్ గ్రూప్)



అరవింద్‌నగర్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో..
(రామంతాపూర్ వాట్సప్ గ్రూప్)



ఏమిటీ 'చెత్త'పని..!



మల్లాపూర్: ఓల్డ్‌మల్లాపూర్ ప్రభుత్వ పాఠశాల సమీపంలోని డంపర్‌లో చెత్తను ఎప్పటికప్పుడు తొలగించడం లేదు. దుర్వాసన వెదజల్లుతోంది. ఈ సమస్యతో స్థానికులు రెండురోజులుగా ఇబ్బందులు పడుతున్నారు. ఇదే కొనసాగితే రోగాలబారిన పడే అవకాశం ఉంది. అధికారులు స్పందించాలి. చెత్తను ఎప్పటికప్పుడు తొలగించాలి.



– పీఆర్ సత్యం, ఓల్డ్ మల్లాపూర్
(మల్లాపూర్ డివిజన్ వాట్సప్ గ్రూప్‌లో పోస్ట్ చేశారు)

పైపులైన్ వేయరూ..!



మల్లాపూర్: ఓల్డ్ మల్లాపూర్ పఠాన్ బస్తీలో రెండు ఇంచుల పైప్‌లైన్ వేస్తే ట్యాంక్‌లోకి నీరు వస్తుంది. ఏఈకి ఫిర్యాదు చేసి రెండు నెలలు గడిచినా స్పందన లేదు. ఈ కారణంగా ట్యాంక్ నిరుపయోగంగా మారింది. అధికారులు స్పందించాలి.



– అన్వర్ పఠాన్, ఓల్డ్ మల్లాపూర్
(మల్లాపూర్ డివిజన్ వాట్సప్ గ్రూప్‌లో పోస్ట్ చేశారు)

తవ్వారు.. వదిలేశారు...



ఉప్పల్: ఉప్పల్ రామస్వామి ఫంక్షన్‌హాల్ ఎదురుగా 'మిషన్ భగీరథ' కోసం రోడ్డును తవ్వి పైపులైన్ వేశారు. పనులు పూర్తయినా రోడ్డును అలాగే వదిలేశారు. రాకపోకలు సాగించేందుకు ఇబ్బందిగా ఉంది. వెంటనే రోడ్డు పనులు పూర్తి చేయాలి.



– అశోక్‌కుమార్ గౌడ్, ఉప్పల్
(ఉప్పల్ డివిజన్ వాట్సప్ గ్రూప్‌లో పోస్ట్ చేశారు)

డివిజన్ గ్రూప్‌లో చేరండి...

మీ సమస్యలు, ప్రజోపయోగకర సూచనలు ఇతర అంశాలను
మా డివిజన్ గ్రూప్‌లో షేర్‌చేసుకోండి.
వివరాలకు **97053 48172** నంబర్‌లో సంప్రదించండి.

గణనాథునికి ఘనమైన పూజలు

గణేష్ నవరాత్రి పూజల సందర్భంగా ఉప్పల్ జోన్ పరిధిలో ఐదో రోజు మండపాల వద్ద గణనాథునికి ఘనంగా పూజలు నిర్వహించారు. సంస్కృతిక కార్యక్రమాలు భజనలు చేపట్టారు. గణపతిబప్పా మోరియా అంటూ యువత భక్తి పారవస్యంలో మునిగిపోయారు. శ్రీ లక్ష్మీనర్సింహా ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 108 మొక్కలలో 108 మట్టి వినాయక విగ్రహాలు మండపంలో ఏర్పాటు చేశారు.

–ఉప్పల్ జోన్ బృందం


బీరప్పగడ్డలో 108 మొక్కలలో 108 మట్టి వినాయక విగ్రహాలు


చిలుకానగర్ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో..


రామంతాపూర్ గణేష్‌నగర్‌లోని అరోరా పీజీ కళాశాలలో ..


చక్రిపురంలో ఎంబీసీ చైర్మన్ తాడూరి శ్రీనివాస్


నాచారం రాఘవేంద్రనగర్ శ్రీవిఘ్నేశ్వర యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..


విరాట్‌నగర్ కాలనీలో మిత్ర యూత్ ఆధ్వర్యంలో..


హనుమాన్‌నగర్ కాలనీలో..

యోగా కేంద్రానికి రూ.10 లక్షల నిధులు

ఉప్పల్: సూర్యానగర్ సంక్షేమ భవనంలో మంగళవారం ఉప్పల్ సీనియర్ సిటిజన్స్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే ప్రభాకర్ పాల్గొన్నారు. సీనియర్ సిటిజన్ల విజ్ఞప్తి మేరకు సంక్షేమ భవన్‌లో యోగా కేంద్రం ఏర్పాటుకు రూ.10 లక్షల నిధులను అందజేయనున్నట్లు ఆయన తెలిపారు. సుధాకర్, వెంకట్‌రెడ్డి, నర్సింహారెడ్డి, ధర్మారెడ్డి, బాల్‌రెడ్డి, జ్ఞానేశ్వర్, మోహన్, అంజిరెడ్డి పాల్గొన్నారు.


పాల్గొన్న ఎమ్మెల్యే ప్రభాకర్

అవగాహన

ఉప్పల్: ప్రజ్వల స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం ఉప్పల్ జిల్లా పరిషత్ పాఠశాలలో కౌమార దశ సమాజం పట్ల అవగాహన అంశంపై ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. సమాజంలో ఏ విధంగా వ్యవహరించాలో ఎదుటివారి వ్యక్తిత్వాన్ని ఎలా గుర్తించాలి తదితర అంశాలకు విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రజ్వల సంస్థ ఆధ్వర్యంలో 21ఏళ్లుగా పద్మశ్రీ సునీత కృష్ణన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయంగా మానవ అక్రమ రవాణ మీద పోరాటాలు చేస్తున్నారని స్వచ్ఛంద సంస్థ కో–ఆర్డినేటర్ సంతోష్ తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది విద్యార్థులు, నిర్వాహకులు రాంరెడ్డి, జంగయ్య, నజ్మా పాల్గొన్నారు.

ఘనంగా గణేష్ ఉత్సవాలు

ఏఎస్‌రావునగర్: కాప్రా డివిజన్ పరిధిలోని ఈశ్వరిపురి కాలనీలో హ్యాపీ సిరామిక్ టైల్స్ ఆధ్వర్యంలో గణేష్ ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా మంగళవారం జరిగిన అన్నదాన కార్యక్రమానికి ఎమ్మెల్యే ప్రభాకర్, కార్పొరేటర్లు స్వర్ణరాజ్ శివమణి, గొల్లూరి అంజయ్య, ఎంబీసీ చైర్మన్ తాడూరి శ్రీనివాస్, నగర మేయర్ రామ్మోహన్ సతీమణి శ్రీదేవి, మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, నాయకులు కాసం మహిపాల్‌రెడ్డి, హ్యాపీ సిరామిక్ టైల్స్ ప్రొఫైటర్స్ రమేష్ యాదవ్, కృష్ణాయాదవ్ పాల్గొన్నారు.


గణేషుడి పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రభాకర్

లోతట్టు ప్రాంతాలను సందర్శించిన ఎమ్మెల్యే



ఏఎస్‌రావునగర్: కాప్రా డివిజన్ పరిధిలోని లోతట్టు ప్రాంతాలను మంగళవారం ఎమ్మెల్యే ప్రభాకర్ సందర్శించారు. సాధన విహార్‌కాలనీలోని నాలా పరిసర ప్రాంతాను సందర్శించి స్థానికులను పరామర్శించారు. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ..వర్షల కారణంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. మహిళా మోర్చా మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇందిరాగౌడ్, నాయకురాళ్లు హైమావతి, నాగలక్ష్మి, నిర్మల అమర్‌నాథ్, బాలకృష్ణారెడ్డి, రహామ్ పాల్గొన్నారు.

నిమజ్జనానికి అన్ని ఏర్పాట్లు చేయండి

ఉప్పల్: భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ఉప్పల్ నియోజకవర్గ కన్వీనర్ రేవెల్లి రాజు ఆధ్వర్యంలో మంగళవారం ఉప్పల్ ఆర్టీఏ అధికారి వెంకటేశ్వర్లుతో కలిసి మేడ్చల్ జిల్లా జాయింట్ కలెక్టర్ ధర్మారెడ్డిని కలిశారు. నిమజ్జనానికి అవసరమయ్యే వాహనాలను, నిమజ్జనం సాఫీగా జరిగేందుకు అన్ని ఏర్పాట్లు చేసే విధంగా అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో తీగ విఠల్‌రావు, పాండుగౌడ్, శ్రీనివాస్, శ్రావణ్, ఎర్ర నర్సింగ్ పాల్గొన్నారు.

యువకుడి రిమాండ్

బోడుప్పల్: ఆలయం ఆర్చీ, కల్యాణ మండపం కూల్చివేసిన ఓ యువకుడిని మంగళవారం మేడిపల్లి పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఎస్సై మహేందర్ తెలిపిన వివరాల ప్రకారం మేడిపల్లి చౌరస్తా వద్ద సర్వేనంబరు 12, 13, 14, 15లో రామాలయం ఉంది. ఆ రామాలయం స్థలం కబ్జా చేయడానికి చిక్కడపల్లికి చెందిన రాంగౌడ్ అలియాస్ సురేష్‌గౌడ్ (37) కల్యాణ మండపాన్ని, ఆర్చీని తొలగించారు. దీంతో స్థానికుల సమాచారం మేరకు మేడిపల్లి పోలీసులు కేసు నమోదు చేసుకుని మంగళవారం సురేష్‌గౌడ్‌ను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

బోడుప్పల్ మాజీ ఉపసర్పంచ్‌కి పితృ వియోగం

బోడుప్పల్: బోడుప్పల్ మాజీ ఉపసర్పంచ్ బొమ్మక్ గోపీనాథ్ తండ్రి పోచయ్య మృతి చెందాడు. ఆయన పార్థివ దేహానికి కేంద్ర మాజీ మంత్రి సర్వే సత్యనారాయణ, బోడుప్పల్ మాజీ సర్పంచ్ పోగుల నర్సింహారెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు నివాళులర్పించారు. స్థానిక శ్మశాన వాటికలో దహన సంస్కారాలు నిర్వహించారు.

హైదరాబాద్ | బుధవారం | ఆగస్టు | 30 | 2017 సాక్షి

ఇంగ్లిష్

ద డార్క్ టవర్:
సినీమ్యాక్స్ (ఇనార్బిట్‌మాల్) సా.4.20; ప్రసాద్స్ లార్జ్‌స్క్రీన్ మ.2.45; పి.వి.ఆర్. ఫోరమ్‌మాల్ (కూకట్‌పల్లి) మ.2.30, రా.8.10; పి.వి.ఆర్. సెంట్రల్ మ.2.35;

ఆనబెల్:
బిగ్ సినిమాస్ (అమీర్‌పేట్) సా.5.30, రా.8.20; సినీమ్యాక్స్ (ఇనార్బిట్‌మాల్) ఉ.11.00, మ.2.15, రా.8.30; సినీమ్యాక్స్ (బంజారాహిల్స్) సా.4.15; ఐనాక్స్ (బంజారాహిల్స్) ఉ.10.20, మ.3.40, రా.11.00; ఐనాక్స్ ఎంపీ మాల్ (కాచిగూడ) ఉ.10.15, సా.5.25, రా.10.20; మిరాజ్ శాలిని శివాని (దిల్‌సుఖ్‌నగర్) ఉ.11.30, రా.10.45; ప్రసాద్స్ లార్జ్‌స్క్రీన్ మ.12.30, సా.5.15, రా.11.00; పి.వి.ఆర్. సెంట్రల్ ఉ.11.30, సా.4.55, రా.8.20; పి.వి.ఆర్. ఫోరమ్‌మాల్ (కూకట్‌పల్లి) ఉ.10.15, మ.1.45, సా.5.05, రా.10.40; టివోలీ సినిమా (జింఖానాగ్రౌండ్స్) సా.4.55;

హిందీ

ఏ జెంటిల్‌మ్యాన్:
ఆసియన్ సినీస్క్వేర్ (ఉప్పల్) మ.1.50, రా.7.40; ఆసియన్ ఎమ్ క్యూబ్ (అత్తాపూర్) ఉ.10.30, రా.7.45; బీవీకే మల్టీప్లెక్స్ (ఎల్బీనగర్) సా.4.30; బిగ్ సినిమాస్ (అమీర్‌పేట్) మ.2.00, రా.7.30, 10.20; సినీప్లానెట్ మల్టీప్లెక్స్ (కొంపల్లి) మ.1.40, రా.10.30; సినీమ్యాక్స్ (ఇనార్బిట్‌మాల్) ఉ.10.40, మ.1.35, రా.7.15, 10.10; సినీమ్యాక్స్ (బంజారాహిల్స్) ఉ.10.25, సా.4.25, రా.11.05; ఐనాక్స్ (బంజారాహిల్స్) ఉ.10.00, మ.12.50, రా.7.35, 10.35; ఐనాక్స్ ఎంపీ మాల్ (కాచిగూడ) ఉ.10.00, మ.3.20, రా.7.45, 10.30; లక్ష్మీకళ సినీప్రైడ్ (మూసాపేట్) సా.5.45; మిరాజ్ శాలిని శివాని (దిల్‌సుఖ్‌నగర్) సా.4.55, రా.7.45, 10.15; పి.వి.ఆర్. సెంట్రల్ ఉ.10.10, మ.1.05, రా.7.25, 10.50; రామకృష్ణ (అబిడ్స్) సా.6.00, రా.9.15; ప్రసాద్స్ మల్టీప్లెక్స్ (ఎన్.టి.ఆర్.గార్డెన్స్) ఉ.10.00, మ.3.15, సా.5.45, రా.11.00; పి.వి.ఆర్. ఫోరమ్‌మాల్ (కూకట్‌పల్లి) ఉ.10.45, మ.12.50, సా.5.00, రా.7.55, 10.50; ఆసియన్ రాధిక మల్టీప్లెక్స్ (కాప్రా) రా.10.45; సెన్సేషన్ ఇన్‌సోమ్నియా (ఖైరతాబాద్) మ.12.00, రా.7.00, 10.00; టాకీటౌన్ (ఈసీఐఎల్ క్రాస్‌రోడ్స్) ఉ.11.15, రా.9.30; టివోలీ సినిమా (జింఖానాగ్రౌండ్స్) ఉ.11.00, రా.7.40, 10.30; వెంకటరమణ మెగాప్లెక్స్ (కాచిగూడ) 11.30, 2.30, 6.00, 9.15;

ఖైదీ బ్యాండ్:
బిగ్ సినిమాస్ (అమీర్‌పేట్) సా.5.00; సినీమ్యాక్స్ (ఇనార్బిట్‌మాల్) మ.1.55, రా.10.55; సినీమ్యాక్స్ (బంజారాహిల్స్) మ.1.45; మిరాజ్ శాలిని శివాని (దిల్‌సుఖ్‌నగర్) మ.1.30; ముక్తా ఎ2 రామకృష్ణ (అబిడ్స్) ఉ.11.30, మ.2.30; ఐనాక్స్ (బంజారాహిల్స్) మ.2.05; ఐనాక్స్ ఎంపీ మాల్ (కాచిగూడ) సా.5.00; ప్రసాద్స్ మల్టీప్లెక్స్ (ఎన్.టి.ఆర్.గార్డెన్స్) రా.8.15; పి.వి.ఆర్. సెంట్రల్ సా.5.05; పి.వి.ఆర్. ఫోరమ్‌మాల్ (కూకట్‌పల్లి) ఉ.11.40, రా.8.00; టివోలీ సినిమా (జింఖానాగ్రౌండ్స్) మ.12.50, రా.7.30;

బరేలీ కీ బర్ఫీ:
సినీమ్యాక్స్ (ఇనార్బిట్‌మాల్) సా.4.30; ఐనాక్స్ (బంజారాహిల్స్) ఉ.11.10; ఐనాక్స్ ఎంపీ మాల్ (కాచిగూడ) మ.12.20; ప్రసాద్స్ మల్టీప్లెక్స్ (ఎన్.టి.ఆర్.గార్డెన్స్) సా.5.45; పి.వి.ఆర్. ఫోరమ్‌మాల్ (కూకట్‌పల్లి) సా.5.30; టివోలీ సినిమా (జింఖానాగ్రౌండ్స్) రా.10.00;

బాబు మొషాయ్ బందూక్ బాజ్:
ఆసియన్ సినీస్క్వేర్ (ఉప్పల్) సా.4.40;బిగ్ సినిమాస్ (అమీర్‌పేట్) మ.1.40; సినీమ్యాక్స్ (ఇనార్బిట్‌మాల్) సా.4.30; ఐనాక్స్ (బంజారాహిల్స్) సా.4.35; ఐనాక్స్ ఎంపీ మాల్ (కాచిగూడ) రా.7.35; మిరాజ్ శాలిని శివాని (దిల్‌సుఖ్‌నగర్) మ.2.00; పద్మావతి సినీప్లెక్స్ (కాచిగూడ) 11.30, 2.30, 6.00, 9.15; పి.వి.ఆర్. సెంట్రల్ మ.2.00; ప్రసాద్స్ మల్టీప్లెక్స్ (ఎన్.టి.ఆర్.గార్డెన్స్) రా.10.45; పి.వి.ఆర్. ఫోరమ్‌మాల్ (కూకట్‌పల్లి) సా.5.15; టివోలీ సినిమా (జింఖానాగ్రౌండ్స్) సా.5.00;

టాయ్‌లెట్–ఏక్ ప్రేమ్ కథ:
ఐనాక్స్ (బంజారాహిల్స్) రా.10.20; ఐనాక్స్ ఎంపీ మాల్ (కాచిగూడ) రా.10.10; పి.వి.ఆర్. ఫోరమ్‌మాల్ (కూకట్‌పల్లి) మ.1.40;

స్నిఫ్:
ఆసియన్ ఎమ్ క్యూబ్ (అత్తాపూర్) సా.4.55; బిగ్ సినిమాస్ (అమీర్‌పేట్) మ.12.00; సినీమ్యాక్స్ (ఇనార్బిట్‌మాల్) సా.4.35; ఐనాక్స్ (బంజారాహిల్స్) మ.1.55; ఐనాక్స్ ఎంపీ మాల్ (కాచిగూడ) మ.3.00; ప్రసాద్స్ మల్టీప్లెక్స్ (ఎన్.టి.ఆర్.గార్డెన్స్) మ.3.45; పి.వి.ఆర్. ఫోరమ్‌మాల్ (కూకట్‌పల్లి) రా.8.15; టివోలీ సినిమా (జింఖానాగ్రౌండ్స్) మ.3.00;

నిమజ్జన కొలను ఎప్పటికి పూర్తయ్యేనో?

ఉప్పల్: ఉప్పల్ నల్ల చెరువులో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న నీటి కొలను నిర్మాణం ఎప్పటికి పూర్తవుతుందోనన్న సందిగ్ధత ఏర్పడింది. నిమజ్జనానికి ఐదు రోజుల గడువు ఉన్నా పనులు మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అక్కడి చందంగానే ఉంది. ఇన్నాళ్లు స్తబ్దుగా కూర్చున్న అధికారులు ఆగమేఘాలమీద పనిచేయాలని నిర్ణయించుకున్నప్పటికీ ఫలితం లేకపోతుంది. ఓ పక్క ముహూర్తం ముంచుకొస్తున్నా అధికారులు, కాంట్రాక్టర్లు నిర్లక్ష్య వైఖరి ప్రదర్శించడంపై మండప నిర్వాహకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దాదాపు రూ.87 లక్షల వ్యయంతో నిర్మించనున్న కొలను 27లోపే పూర్తి కావాల్సి ఉంది. ప్రభుత్వ శాఖ సమన్వయలోపం కాంట్రాక్టర్లకు అందివచ్చిన అవకాశంగా మారింది. దీంతో ప్రభుత్వ లక్ష్యం నీరుగారుతుంది.

ఇరిగేషన్ డీఈ ప్రసీద వివరణ

నిమజ్జన సమయానికి నీటి కొలనును అందించడానికి కృషి చేస్తున్నాం. సాధ్యమైనంత త్వరలో కొలనును అందుబాటులోకి తేవడానికి ప్రయత్నిస్తున్నాం. నిమజ్జనానికి అందించలేకపోయినా బతుకమ్మ వరకు పూర్తి స్థాయిలో కొలనును అందుబాటులోకి తెస్తాం.


ఉప్పల్ నల్ల చెరువు వద్ద అసంపూర్తిగా ఉన్న నీటి కొలను

సయ్యద్ యూసూబీపై చర్యలు తీసుకోవాలి

కుషాయిగూడ: అకారణంగా 'మాపై నిరాధరణ ఆరోపణలు చేస్తూ కేసుల పేరుతో భయబ్రాంతులకు గురిచేస్తున్న ప్రగతి మహిళ సంఘం అధ్యక్షురాలు సయ్యద్‌యూసూబీపై' చర్యలు తీసుకోవాలని కై లాసగిరి బంజరా అసోసియేషన్ అధ్యక్షుడు రాందాస్‌నాయక్, ప్రతినిధులు డిమాండ్ చేశారు. మంగళవారం కై లాసగిరి అసోసియేషన్ ప్రతినిధులు కాలనీవాసులంతా కలిసి కాలనీలో చోటుచేసుకుంటున్న అంశాలను వివరించారు. జాఫర్‌బీ, జమ్లీబాయ్ అనే వారికి కేటాయించిన స్థలాలను అమ్ముకొని తిరిగి కాలనీ అసోసియేషన్‌కు చెందిన స్థలాన్ని కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నారని తెలిపారు. అసోసియేషన్‌కు చెందిన ఆ స్థలంలో చాలా కాలం క్రితమే కాలనీవాసులమంతా చందాలు వేసుకొని బోరు వేయించినట్లు పేర్కొన్నారు. పైగా మమ్మల్ని చంపేస్తామంటూ బెదిరింపులకు పాల్పడటంతో పాటుగా కులం పేరుతో దూషిస్తూ దాడికి పాల్పడినట్లు తెలిపారు. ఈ విషయంపై మల్కాజిగిరి డీసీపీ, కుషాయిగూడ ఏసీపీ, ఇన్‌స్పెక్టర్లకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో కైలాసగిరి బంజార అసోసియేషన్ ప్రతినిధులు, కాలనీవాసులు రాంచందర్‌నాయక్, లక్ష్మణ్‌నాయక్, శర్మనాయక్, రవినాయక్, పాండు, ఆజ్మీరా పాండు, బిచ్చానాయక్, భూలక్ష్మమ్మ, చంద్రకళ, లక్ష్మి, శాంతి, బుజ్జి, శారాద, తులసీ పాల్గొన్నారు.


వివరాలు వెల్లడిస్తున్న బంజార అసోసియేషన్ ప్రతినిధులు, కాలనీవాసులు..

పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత



హబ్సిగూడ: పర్యావరణాన్ని పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఓమెగా విద్యాసంస్థల చైర్మన్ నాగం మోహన్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన హబ్సిగూడలోని ఓమెగా బిజినెస్ స్కూల్‌లో జరిగిన గణేష్ నవరాత్రుల పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..పర్యావరణ సంరక్షణను దృష్టిలో ఉంచుకొని మట్టి గణపతిని పూజించడం మంచి సాంప్రదాయమన్నారు. ఓమెగా విద్యాసంస్థల వైస్ చైర్మన్ కసిరెడ్డి మాలతిరెడ్డి, బీబీఏ విద్యార్థులు దుర్గా, రేవంత్, మహేష్, గాయత్రి, కరుణ పాల్గొన్నారు.

ఒకే టీకా రెండు వ్యాధులను అరికడుతుంది



మల్లాపూర్: తట్టు, రూబెల్లా ఒకే టీకాతో రెండు వ్యాధులను అరికడుతుందని మల్లాపూర్ పట్టణ ఆరోగ్య కేంద్రం డాక్టర్ వెంకటేష్ అన్నారు. మంగళవారం మల్లాపూర్ గోకుల్‌నగర్‌లోని శ్రీచైతన్య హై టెక్నో స్కూల్‌లో తట్టు, రూబెల్లా వ్యాధి నివారణ టీకాలను అందజేశారు. దాదాపు 750 మంది విద్యార్థులకు వ్యాక్సిన్‌లను వేశారు. శ్రీచైతన్య హై టెక్నో స్కూల్ డైరెక్టర్ అజిత్‌రెడ్డి, కరెస్పాండెంట్ అనీషారెడ్డి, ప్రిన్సిపల్ తులసి పాల్గొన్నారు.

ఘనంగా గిడుగు రామ మూర్తి జయంతి

ఉప్పల్: గిడుగు రామ మూర్తి జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని మంగళవారం నగరంలో అస్తిత్వ సంస్థ తెలుగు భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా ప్రముఖ రచయిత కందికొండ, దర్శకులు రాజా సింహాలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ శామ్యూల్‌బాబు, అస్తిత్వ సంస్థ డైరెక్టర్ మంజులగౌడ్, కార్యదర్శి నసీమా బేగం, పేరిసెర్ల భవానీ, కడారి శ్రీనివాస్, సత్యనారాయణ, కుంబం మనోజ్ పాల్గొన్నారు.

కాప్రా చెరువులో వ్యర్థాల తొలగింపు

ఏఎస్‌రావునగర్: కాప్రా చెరువులో గణేష్ నిమజ్జన వ్యర్థాల తొలగింపు కార్యక్రమం ముమ్మరంగా కొనసాగుతుంది. మూడో రోజు చెరువులో నిమజ్జనం జరిగిన విగ్రహాలను మంగళవారం వెలికితీశారు. కాప్రా డిప్యూటీ కమిషనర్ పంకజ వ్యర్థాల వెలికితీత కార్యక్రమాన్ని పరిశీలించారు. సిబ్బందికి సలహాలు, సూచనలు చేశారు.

విజేతగా నిలిచిన కుషాయిగూడ జట్టు




కుషాయిగూడ: ప్రముఖ హాకీ క్రీడాకారుడు మేజర్ ద్యాన్‌చంద్ జయంతి సందర్భంగా మంగళవారం జింఖానాగ్రౌండ్‌లో జరిగిన వేడుకల్లో భాగంగా నిర్వహించిన క్రీడాపోటీల్లో వాలీబాల్ పోటీల్లో కుషాయిగూడ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు విజేతలుగా నిలిచారు. ఈ సందర్భంగా పాఠశాల సిబ్బంది, పీఈటీ రమేశ్‌రెడ్డి విజేతలను అభినందించారు.



జయప్రకాశ్, కుషాయిగూడ



శ్రీనివాస్, కుషాయిగూడ



హనీ, తార్నాక



వెంకట్‌రెడ్డి, ఉప్పల్



లక్ష్మి, నాచారం



నిర్మల, ఉప్పల్



మణిఆదిత్య, గాయత్రినగర్




శ్రీకాంత్, రామంతాపూర్



ప్రవీణ్, కుషాయిగూడ



రాజశేఖర్, బోడుప్పల్



రవిశర్మ, బోడుప్పల్